# అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక

## ద్వితీయభాగము



సంకలనం
డా॥ మేడసాని మోహన్

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

# అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక

## ద్వితీయ భాగము

పర్యవేక్షణ
డా॥ మేడసాని మోహన్
డైరెక్టర్, అన్నమాచార్య ప్రాజెక్ట్
తి.తి.దేవస్థానములు, తిరుపతి

సంకలనం
డా॥ కె.వాణి
పరిశోధకులు
అన్నమాచార్య ప్రాజెక్ట్,తి.తి.దే.,తిరుపతి.

ప్రచురణ
అన్నమాచార్య ప్రాజెక్ట్
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

# ANNAMAYYA SANKEERTHANA SWARAMALIKA (PART-II)

*Compiled by:*

**Dr. K.Vani,** M.A., Ph.D.,

T.T.D. Religious Publications Series No : 784

© All Rights Reserved

T.T.D. First Edition : June, 2008.

Copies : 1,000

*Published by :*
**Sri K.V. RAMANACHARY,** I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati — 517 507.

*Printed at :*
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati — 517 507








# మనవి

సిరుల మించినయట్టి శ్రీవేంకటేశ్వరుని
మరిగి కొల్చిన మాకు మరి చింతలేలా ॥ అని అచంచలమైన ఆత్మవిశ్వాసంతో శ్రీ వేంకటేశ్వరుని కీర్తించి తరించినవాడు తాళ్లపాక అన్నమాచార్యులు. పల్లవి, చరణాలతో కూడిన పదకవితకు తెలుగువాఙ్మయ చరిత్రలో సుస్థిర స్థానం కల్పించి 'పదకవితాపితామహుడు' అని కీర్తిపొందినాడు. క్రీ.శ. 15 శతాబ్దంలో రచింపబడిన అన్నమాచార్యుల సంకీర్తనలు రాగిరేకులపై చెక్కబడి తిరుమల ఆలయంలో తాళ్లపాక అరలో భద్రపరచబడినాయి. తిరుమల తిరుపతి దేవస్థానానికి పెన్నిధిగా లభించిన ఈ కీర్తనలను లోకవ్యాప్తం చేయడానికి గడచిన కొన్ని దశాబ్దాలుగా ఎన్నోదశల్లో కృషి చేయబడినది. తి.తి.దే. చే 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించి అన్నమాచార్య సంకీర్తనల ప్రచార యజ్ఞానికి శాశ్వతరూపకల్పన గావించబడినది. అన్నమాచార్య సంకీర్తనలను ప్రచారం, ప్రచురణ, క్యాసెట్స్ రికార్డింగ్స్‌ద్వారా జనబాహుళ్యంలోనికి తీసుకొని వచ్చింది. భక్తిభావవిలసితాలైన తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనలను ప్రఖ్యాత సంగీత కళాకారులచేత, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచేత గానం చేయించి క్యాసెట్స్‌గా తి.తి.దే. రూపొందించింది. ఈ క్యాసెట్స్ బహుళ ప్రజాదరణ పొందబడి అన్నమాచార్య సంకీర్తనలు విశ్వవ్యాప్తి చెందుటకు ఇతోధికంగా తోడ్పడినవి అనుట అతిశయోక్తికాదు. ఈ నేపథ్యంలో తి.తి.దే.చే క్యాసెట్స్‌గా రూపొందించబడిన తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనల సాహిత్యాన్ని పుస్తకరూపంగా భక్తాదులకు, సంగీత ప్రియులకు అందిస్తే బహుళ ప్రయోజనకరంగా వుంటుందని భావించాం. తి.తి.దే. అవ్పుతోత్సవాల సందర్భంగా "అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక" ద్వితీయభాగం అనే పేరుతో వెలువడుతున్న ఈ గ్రంథం అందరికి ఉపయుక్తం కాగలదని ఆశిస్తున్నాం.

**కె.వి. రమణాచారి, ఐ.ఏ.ఎస్.,**
**కార్యనిర్వహణాధికారి**
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

తిరుపతి,
జూన్,2008.

# తొలిపలుకు

శ్రీవేంకటేశ్వరస్వామివారికి అపరభక్తుడైన శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలు మంత్రరాజములు. చిత్తశాంతిని, శరణాగతిని ప్రసాదించే దివ్యసంకీర్తనలు. క్రీ.శ. 15 శతాబ్దములో వైష్ణవమత పునరుజ్జీవనం కోసం శ్రీ వేంకటేశ్వరాంకితంగా 32,000 సంకీర్తనలు రచించిన తొలితెలుగు వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యులు. కీర్తన భక్తిమార్గంద్వారా అన్నమయ్య శ్రీవేంకటేశ్వరస్వామికి చేసిన సేవ ఎనలేనిది. వైష్ణవమత వ్యాప్తికోసం దేశ సంచారం చేసిన వాగ్గేయకారుడు. క్రీ.శ. 15 శతాబ్దంలో విశేష ప్రాచుర్యం పొందిన అన్నమాచార్య సంకీర్తనలను లోకవిదితం చేయాలనే సంకల్పంతో తి.తి.దే. ఎన్నో దశాబ్దాలుగా కృషి చేస్తున్నది. 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించబడినప్పటి నుండి సంగీత సభలు, సాహితీసదస్సులు, క్యాసెట్స్ రూపొందించడం ద్వారా దేశవిదేశాల్లో అన్నమాచార్యుల సంకీర్తనలు బహుళ ప్రజాదరణ పొందినవి. అన్నమాచార్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న సంగీత సభల వల్ల ఈనాడు అన్నమాచార్య సంకీర్తనలు తెలుగువారి లోగిళ్లలో ప్రత్యేకస్థానం సంపాదించుకొన్నాయి. సంగీతసభలు నిర్వహించడమే కాకుండా జగత్ప్రసిద్ధులైన సంగీత కళాకారులచేత, అన్నమాచార్య ప్రాజెక్ట్ గాత్ర కళాకారులచేత పాడించి క్యాసెట్స్, సి.డి.లుగా వెలువరించింది. ఈ క్యాసెట్స్ దేశవిదేశాల్లో బహుళ ప్రజాదరణ పొందాయి. ఈ నేపథ్యంలో క్యాసెట్స్, సి.డి.లుగా రూపొందించబడిన అన్నమాచార్య సంకీర్తనల సాహిత్యాన్ని పుస్తక రూపంగా ప్రకటించ సంకల్పించాం. భక్తుల, సంగీత ప్రియుల ఉపయోగార్థమై ప్రకటింపబడుతున్న 'అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక' ద్వితీయభాగం అనే ఈ పుస్తకం తి.తి.దే. అమృతోత్సవాల సందర్భంగా వెలువరించడం మహద్భాగ్యంగా భావిస్తున్నాం.

**వింతగా శ్రీవేంకట విభుని సంకీర్తన**
**వంతులకు మోక్షము వదనము లోనిది ॥**

**డి.కె. ఆదికేశవులు**

**అధ్యక్షులు**

***తి.తి.దే.,పాలకమండలి, తిరుపతి.***

తిరుపతి,
జూన్,2008.

# నివేదన

తిరుమల తిరుపతి దేవస్థానములు- అన్నమాచార్యప్రాజెక్ట్ తరపున అన్నమాచార్య సంకీర్తనల ప్రచారము యావద్భారతదేశస్థాయిలో నిర్వహింపబడుచుండుట జగద్విదితమే. సంగీత కార్యక్రమాలు, జాతీయ సాహితీ సదస్సులు, ప్రచురణలు ఇత్యాదిగా విస్తృతస్థాయిలో అన్నమాచార్య సంకీర్తనలు బహుళప్రచారం పొందినాయి. ప్రత్యేకించి అన్నమాచార్య సంకీర్తనలు క్యాసెట్స్‌గా రూపొందించబడడంచే తెలుగువారికి అన్నమాచార్య సంకీర్తనలు ఎంతో ప్రీతిపాత్రమైనాయి. సుప్రసిద్ధులైన సంగీత కళాకారులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ గాత్రకళాకారులచే వివిధ దశల్లో ఇప్పటివరకు 100పైగా అన్నమాచార్య సంకీర్తనల క్యాసెట్స్ వెలువడినవి. దాదాపు 1000 పైగా సంకీర్తనలు రికార్డు చేయబడినవి.

అన్నమాచార్య సంకీర్తనలు గాయక ఉపయోగార్థమై స్వరసహితంగా తి.తి.దే. కొన్ని గ్రంథాలను ప్రకటించింది. స్వరసహితంగా ఉత్సవగాయక ఉపయోగార్థము అనే సంపుటం 1958 సం॥ ప్రాంతాల్లో తి.తి.దే. ప్రకటించిన తొలిగ్రంథం. అన్నమాచార్య సంకీర్తనల్లో భక్తిని, తత్త్వాన్ని విస్తృత ప్రచారం చేయడంకోసం 1978 సం॥లో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించబడినది. తదాదిగా నిరంతరం అన్నమాచార్య సంకీర్తనలను విస్తృతస్థాయిలో ప్రచారం చేయడం జరుగుచున్నది. కేవలం విని ఆనందించడమే కాకుండా అభ్యసించడానికి వీలుగా విశేష ప్రాచుర్యం పొందిన సంకీర్తనలకు స్వరకల్పనతో కొన్ని పుస్తకాలను అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రకటించింది. అన్నమాచార్య సంకీర్తన రత్నావళి, సంకీర్తన ప్రాథమిక, నృసింహ సంకీర్తనం, సంకీర్తన మహతి, స్వరాంజలి, స్వరవాహిని, సప్తగిరి సంకీర్తనలు, తాళ్లపాక పాటలు అనే ఈ పుస్తకాలు స్వరకల్పనతో సంకీర్తన సాహిత్యంతో ప్రకటింపబడిన గ్రంథాలు. అన్నమాచార్య సంకీర్తన స్వరావళి అనే పుస్తకం తమిళంలో ప్రకటింపబడింది. జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రస్తుతం అన్నమాచార్య సంకీర్తనలు బహుళ ప్రజాదరణ పొందాయి. ఈ కీర్తనలను అభ్యసించాలనే ఉత్సుకత కూడా గాయకుల్లో పెరిగింది. తదనుగుణంగా తి.తి.దే. అన్నమాచార్య ప్రాజెక్ట్ మరియు శ్రీ వేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్ సమన్వయంతో ఇంతవరకు క్యాసెట్స్‌గా, సి.డి.లుగా రికార్డు చేయబడిన కీర్తనలకు సాహిత్యం అందచేస్తే గాయకులకు మరింత ఉపయోగంగా వుండగలదని తి.తి.దే. భావించింది. "**అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక**"గా క్యాసెట్స్‌లో

రికార్డు చేయబడిన 1000 సంకీర్తనల సాహిత్యాన్ని పుస్తకరూపంగా వెలువరించుటకు కృషి జరుగుచున్నది. ఈ పుస్తకంలో తాళ్లపాక పద సంపుటాల్లోని సాహిత్యం యథాతథంగా స్వీకరించబడినది. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 600వ జయంతి సందర్భంగా ఈ సంవత్సరం "అన్నమాచార్య సంకీర్తనల స్వరమాలిక" మొదటి సంపుటం భక్తలోకానికి అందించాం. ఈ పుస్తకం ప్రచురణ ఆవశ్యకతను గుర్తించి మాకు నిర్మాణాత్మకమైన సూచనలిచ్చి ప్రోత్సహించినవారు శ్రీ ఎస్.బలరామయ్య గారు, ఐ.ఏ.ఎస్., మాజీ సంయుక్త కార్యనిర్వహణాధికారి, తి.తి.దే., భక్తులకు, సంగీత ప్రియులకు ఉపయుక్తమయ్యే అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక, ద్వితీయభాగం తి.తి.దే. అమృతోత్సవాల సందర్భంగా ప్రచురించుటకు అభినందనలు తెలిపినవారు శ్రీ భూమన కరుణాకర రెడ్డిగారు, తి.తి.దే., పాలకమండలి అధ్యక్షులు;అన్నమాచార్య ప్రాజెక్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నింటికి ఆధికారికమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నవారు శ్రీ కె.వి. రమణాచారిగారు, కార్యనిర్వహణాధికారి, తి.తి.దే., ఈ పుస్తక ప్రచురణలో సాంకేతికమైన తోడ్పాటు నందించినవారు శ్రీ ఆర్. అనంత పద్మనాభరావుగారు, శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్, తి.తి.దే., శ్రీ కామిశెట్టి శ్రీనివాసులుగారు శ్రీ వేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్, తి.తి.దే., క్యాసెట్స్‌లో రికార్డు చేయబడిన సంకీర్తనలకు రాగాలను తెలియచేసినవారు జి. బాలకృష్ణప్రసాద్, విశ్రాంత గాయకులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ తి.తి.దే., సాహిత్యపరంగా సహకారమందించినవారు శ్రీ ముదివర్తి కొండమాచార్యులుగారు, సప్తగిరి కార్యాలయం, తి.తి.దే., వీరికందరికి నా హార్ధమైన కృతజ్ఞతాంజలులు. ఈ పుస్తకరూపకల్పనకు సహకారమందించిన డా॥ కె. వాణి, పి.లతకు (అన్నమాచార్య ప్రాజెక్ట్ పరిశోధనవిభాగం) నా అభినందనలు. సకాలంలో ఈ గ్రంథం ఆవిష్కరింపబడుటకు సహకరించిన తి.తి.దే., ముద్రణాలయం మేనేజర్ శ్రీ పి. సాంబశివరావు గారికి, వారి సిబ్బందికి నా ధన్యవాదములు.

**డా॥ మేడసాని మోహన్**
డైరెక్టర్, అన్నమాచార్య ప్రాజెక్ట్
తి.తి.దేవస్థానములు, తిరుపతి

తిరుపతి,
జూన్,2008.

# విషయ సూచిక



| వ. సంఖ్య | | పుట |
|---|---|---|
| 1. | క్యాసెట్ సూచిక | XVI |
| 2. | అకారాదిగ సంకీర్తనపుట సంఖ్యాసూచి | XVII – XXII |
| 3. | సంకీర్తనములు | 1 నుండి 297 |

ఎట్టు నేరిచితివయ్య 33
ఎదుటనున్నాడు వీడె 254
ఎన్నఁడు దీరవు 101
ఎన్ని మహిమలవాఁడె 164
ఎవ్వరివాఁడాఁగాను 44
ఏడే జేనలు 147
ఏమని చెప్పేవోకాక 28
ఏమని పొగడుదుమే 268
ఏమని విన్నవింతు 115
ఏమి చిత్రంబేమి 83
ఏమి నెఱుఁగను 133
ఏమి సేయుదునమ్మ 61
ఏమి సేయుదు నింతయు 218
ఏరీతి నెవ్వరు నిన్ను 153
ఏల రాఁడమ్మ యింతిరో 36
ఏలవయ్య లోకమెల్ల 72
ఒఱపో మెఱుపో 197
ఓయమ్మ ఇంతయేల 46
కంటిరా వింటిరా 205
కంటి శుక్రవారము 263
కట్టెదుర వైకుంఠము 168
కడుపెంత తాఁగుడుచు 109
కనుఁగొనవయ్యా కలికిని 194
కరుణించవే నిజగతి 50
కరేణ కిం మాం 17
కలఁడా యింతటి దాత 54
కలలోనె యిరువురము 45
కాదనకు నామాట 128
కానరు నాలుగు 173
కిన్నజానేఽహం 20
కొనమొదలేదో 30
కొమ్మ కడకు విచ్చేసి 143
కొమ్మలు చూడరే 172
కాలిచితే రక్షించే 73
కోటిమన్మథాకార 70
కోరికె దీరుట యెన్నఁడు 32
కోవిలపలుకదు 195
క్షీరాబ్ధికన్యకకు 277
గరుడగమన గరుడధ్వజ 15
గరుడాద్రి వేదాద్రి 282
గోవింద నందనందన గోపాలకృష్ణ 84
గోవిందాది నామోచ్చారణ 82
ఘనుఁడవు నీ మహిమ 24
ఘోరవిధారణ నారసింహ 284
జ్ఞానంబొకటే జగమున 151
చక్కని తల్లికి చాఁగుబళా 266
చలిగాలి వేఁడేల 122
చలువకు వేఁడికి సరికి సరి 201
చలువలు వేండ్లు జరపఁగ 43
చాటెద నిదియే సత్యము 55
చాలుఁజాలును భోగ 127
చూచి మోహించకుందురా 152
చూడరమ్మ యిదె నేఁడు 75
చూడరమ్మ సతులాల సోబాన 267
చూడుఁడిందరికి సులభుఁడు 279
జడమతిరహం కర్మజంతరేకో 76
జయజయరామా సమర విజయ 256
జయలక్ష్మి వరలక్ష్మి 275
జలజనాభ హరి 125
జానామ్య హంతే సరసలీలాం 19
తగుదువమ్మ నీవందవు 63
తగునయ్య హరి నీకు 9

తగుముమలు ఋషులు 167
తత్త్వా తిగుడి దింధి 292
తనకేడ చదువులు తనకేడ శాస్త్రాలు 235
తప్పదు తప్పదు దైవము 162
తప్పులెంచకిఁక 203
తమ్ములాల అన్నలాల 220
తలఁచిన తలఁపులు 117
తలమేల కులమేల 246
తానే తానే యిందరి 288
తెప్పగామత్తేకుమీఁదఁ 244
తెలియఁజీఁకటికి 108
తెలియరాదు మాయదేహమా 137
త్రికరణశుద్ధిగఁ జేసిన 296
త్రిజగముల నెరుఁగు 192
త్వమేవ శరణం త్వమేవ శరణం 239
దిమ్మరిగాకేల మాను 154
దురితదేహాలే తొల్లియును 111
దేవదుందుభులతోడ 6
దేవదేవుఁడెక్కెనదె 183
దేవదేవోత్తమ తే నమో 245
దేహినిత్యుఁడు దేహములనిత్యాలు 67
దొరకునా యితనికృప 171
దైవమానీచేతిదే 25
ధ్రువవరదా సంస్తుతవరదా 74
నందగోప నందనుండే 175
నగధర నందగోప నరసింహా 188
నమితదేవం భజే 283
నమోనమో లక్ష్మీనరసింహా 156
నమో నారాయణాయ నమః 293
నరసింహ రామకృష్ణ 281
నవనీతచోర నమో నమో 238
నాకుఁ జెప్పరె వలపు 40
నానాఁటి బదుకు నాఁటకము 260
నానారూపధరుఁడు 23
నారాయణ నినునమ్మిన 236
నారాయణ నీనామమె గతి 290
నిండుమనసే నీపూజ 91
నిత్యానంద ధరణీధర 58
నీడల చూపులు నీకేలే 126
నీవనగ నొకచోట 3
నీవేమిసేతువయ్యా నీవు 232
నేఁడె సుక్కురారము నెలఁతలాల 179
నేనవగుణినైన నీకుఁ 142
నేనొక్కఁడ లేకుండితే 107
నేరుతువయ్యా నేరుపులు 104,150
నేలమిన్ను నొక్కటైన 223
పట్టలేని మనుభ్రమగాక 31
పట్టినపంతమె బలువనవే 37
పరతత్త్వంబగు బాలుఁడు 227
పరమసుజ్ఞానులకు ప్రపన్నులకు 79
పరమాత్ముఁడైన హరి 273
పరమాత్ముఁ డొక్కఁడే పరమ 71
పరిపూర్ణగరుడాద్రి 241
పరిపూర్ణుఁడవు నీకుఁ 228
పలికేటి వేదమె ప్రమాణము 212
పలుకుఁ దేనెల తల్లి 276
పాడరే సోబనాలు పడఁతులాల 286
పాపము చేరువ ప్రాణునికి 95
పాలుదాగె వెన్నదినె 81

పురుషోత్తముఁడ నీవు
పురుషాధముఁడ నేను 102
పెట్టని కోటిందరికిఁ 196
పొలయలుక నిద్దరలు 177
బంగారుమేడలలోన 89
బడలెను పానుపు 186
బోధకు లెవ్వరు 148
బ్రహ్మగడిగిన పాదము 226
బ్రువంతి బౌద్ధా బుద్ధఇతి 21
భారకుఁ డత ఁడే 191
భాలనేత్రానలప్రబల 59
భావించి చూడరే పడఁతులాల 62,208
భావించువారల పాలి భాగ్యమితఁ 190
మందరధర మధుసూదన 248
మచ్ఛకూర్మ వరాహ 163
మనవి చెప్పితిని 41
మనసు తనపాలింటి 136
మఱచితిమంటే 12
మామనువేతు 16
మాయదారిచేఁత 85
మాయా మోహము 209
మాయింటికి రావోయి 87
ముద్దులు మోమున 64
మూఁడే మాటలు 158
మేడలెక్కి నిన్నుఁజూచి 129
మొక్కేటి గోపాంగనల 118
మోవుల చిగురుల 217
మోహము సేయించుకొని 135
యోగి భోగి నటనం 18
రచ్చలు సేయక రావయ్యా 100
రమణుఁడు పిలిచీని 294
రాజీవనేత్రాయ రాఘవాయ 49
రామచంద్రుఁడితఁడు రఘువీరుఁడు 258
రామ రామ రామకృష్ణ 253
వచ్చెను అలమేలుమంగ 271
వరుసతో సాసముఖా 184
వలపారగించవమ్మ 86
వలపులు వలపులు 297
వలెఁగా వేసాలు 39
వాఁడివో కంటిరటరే 8
వింటిమి నీకతలు 204
విచ్చేయవయ్యా వెంకటా 174
విజయపుటమ్ము వేసె 185
విడువ విడువ నింక 199
విడువవో మాయా 207
విభుని వినయములు 272
విరహంబు వేఁడాయ 221
విశ్వప్రకాశునకు 249
విష్ణుఁడొక్కఁడే విశ్వాత్మకుఁడు 94
వీఁడుగదే శేషుఁడు 237
వెగ్గలమింతా వృథా 99
వెదకినఁదెలియదు 139
వెదకిన నిదియే 159
వెనకేదో ముందరేదో 257
వేదంబులు పౌరాణిక 35
వేదము దీర్చదు వేరే శాస్త్రములు 210
వేదములే నీనివాసమట 285
వేవేలచందాలవాఁడు 121
వేవేలు బంధములు 26
శరణంబితఁడే సకలము 215

శరణు శరణు నీకు 69

శరణు శరణు విభీషణ 166

శరణు శరణు సురేంద్ర 261

శ్రీపతి పురనాయకా 157

శ్రీశోఽయం 14

శ్రీహరి నిత్యశేషగిరీశ 169

సకలముఁజదివిన 170,202

సకల భూతదయ 53

సకలలోకనాథుఁడు 119

సకలలోకేశ్వరులు 65

సకలశాంతికరము 255

సకలసందేహమై 5

సకలాపరాధము 27

సతతం శ్రీశం 98

సర్వసులభుఁడితఁడు 140

సహజ వైష్ణవాచారవర్తనుల 229

సేయనివాఁడెవ్వఁడు చేరి 93

సేవింతురా యితని 243

సోదించిరిదియె 4

హరినామముకడు 234

హరి నిన్నుఁ బిలిచీని 274

హరియవతార మీతఁడు 88

హరియవతారమె ఆతఁడితఁడు 78

హరియే యెరుఁగును అందరి57

హరిశరణాగతి యాతుమ 2

క్యాసెట్ నెం. 1

# అన్నమయ్య పదపారిజాతం



**కల్యాణి** **రేకురాగం: నారాయణి**

హరిశరణాగతి యాతుమది
సరుస నిదియపో సతమయ్యేడిది ॥పల్లవి॥

దినదినరుచులివి దేహమువి
చెనకేటికోరిక చిత్తమిది
యెనసేటికాంతలు యింద్రియంబులవి
పనివి యాత్మకివి పనిలేదయ్యా ॥హరి॥

పదరేటికోపము పావ(ప?)మిది
అదనఁ గాలములు అనాదివి
నిదుర తమోగుణనిలయమిది
యెదుట నాత్మకివి యెరవెరవయ్యా ॥హరి॥

కాయపు జననము కర్మమిది
మాయలంపటము మమతలది
యేయెడ శ్రీవేంకటేశుఁ డితనికృప
పాయనియాత్మకుఁ బ్రమాణమయ్యా ॥హరి॥

సంపుటం - 4 - కీర్తన - 81

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

కాపి రేకురాగం: సామంతం

నీవనఁగ నొకచోట నిలిచివుండుటలేదు
నీవనుచుఁ గనుఁగొన్న నిజమెల్ల నీవే ॥ పల్లవి ॥

తనయాత్మవలెనె భూతములయాతుమలెల్ల -
ననయంబుఁ గనుఁగొన్న యతఁడే నీవు
తనుఁగన్న తల్లిఁగా తగనితరకాంతలను
అనఘుఁడై మదిఁజూచునతఁడే నీవు ॥ నీవ ॥

సతతసత్యవ్రతాచారసంపన్నుఁడై
అతిశయంబుగ మెలఁగునతఁడే నీవు
ధృతిదూలి ద్రవ్యంబు తృణముగా భావించు-
హతకాముకుఁడైనయతఁడే నీవు ॥ నీవ ॥

మోదమున సుఖదుఃఖములు నొక్కరీతిగా
నాదరింపుచునున్న యతఁడే నీవు
వేదోక్తమతియైనవేంకటాచలనాథ
ఆదియును నంత్యంబు నంతయును నీవే ॥ నీవే ॥

సంపుటం-1-కీ-232

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

**గౌళీమనోహరి** **రేకురాగం : లలిత**

సోదించిరిదియె సురలును మునులును
ఆదికి ననాది హరినామం ॥పల్లవి॥

అరిది వేదశాస్త్రార్థసంగ్రహము
అరయఁగ నొకటే హరినామం
దురితహరము భవదుఃఖనాశనము
అరిభయంకరము హరినామం ॥సోదించి॥

సకలపుణ్యఫలసారవిహారము
అకలంకము శ్రీహరినామం
ప్రకటము సులభము పరమపావనము
అకుటిలమిది (శ్రీ?) హరినామం ॥సోదించి॥

కందువ సదరము కైవల్యపదము
అందరికిదియే హరినామం
యెందును శ్రీవేంకటేశ్వరు కరుణకు-
నందుకోలైన హరినామం ॥సోదించి॥

సంపుటం - 4 - కీర్తన - 334

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

5

బిలహరి రేకురాగం: శ్రీరాగం

సకలసందేహమై జరుగుచున్నది యొకటి
ప్రకటింప జీవమో బ్రహ్మమో కాని ॥పల్లవి ॥

వసుదేవుజఠరమనువననిధికిఁ జంద్రుఁడై
అసమానగతిఁ బొడమినాఁడీతఁడు
వసుధఁ జంద్రుఁడు నీలవర్ణుఁడేటికినాయ
కసరెత్తినను గందు గలయఁగొనుఁబోలు ॥సక॥

ఇనవంశమున లోకహితకల్పభూజమై
అనఘుఁడై జనియించినాఁడీతఁడు
ననుపైనసురతరువు నల్లనేటికినాయ
పెనుఁగొమ్మలో చేఁగ పెరిగిరాఁబోలు ॥సక॥

తిరువేంకటాద్రిపైఁదెలియఁ జింతామణై
అరిదివలెఁ బొడచూపినాఁడీతఁడు
గరిమె నది యిపుడు చీఁకటివర్ణమేలాయ
హరినీలమణులప్రభ లలమికొనఁబోలు ॥సక॥

సంపుటం 1-కీ-332

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

బేహాగ్ రేకురాగం: దేసాళం

దేవదుందుభులతోడ తేటతెల్లమైనాఁడు
సేవించరో యిదే వీఁడే సింగార దేవుఁడు ॥ పల్లవి ॥

బంగారుమేడలలోనఁ బన్నీట మజ్జనమాడి
అంగముతడి యొత్తఁగా నదే దేవుఁడు
ముంగిటఁ బులుకడిగినముత్యమువలె నున్నాఁడు
కుంగనిరాజసముతో కొండవంటిదేవుఁడు ॥ దేవ ॥

కాంతులుమించినమాణికపుదోరణముకింద
అంతటఁ గప్పురముచాతు కదే దేవుఁడు
పొంతల నమృతమే పోగై నట్టున్నవాఁడు
సంతతము సంపదలసరిలేని దేవుఁడు ॥ దేవ ॥

తట్టుపుణుఁగు నించుక దండిసొమ్ములెల్లాఁ బెట్టి
అట్టెలమేల్మంగ నరుతఁ గట్టి
నెట్టన నమ్మినవారినిధానమై వున్నవాఁడు
పట్టపుశ్రీవేంకటాద్రిపతియైనదేవుఁడు ॥ దేవ ॥

సంపుటం-3-కీ-125

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

చారుకేశి　　　　　　రేకురాగం: ముఖారి

అన్నిచోట్లఁ బరమాత్మ నీవు
　ఇన్ని రూపుల భ్రమయింతువుగా　　　॥పల్లవి॥

పాలజలనిధి నుండి బదరీవనాన నుండి
　ఆలయమై గయలోఁ బ్రయాగ నుండి
　భూలోకనిధివై పురుషోత్తమాన నుండి
　వేలసంఖ్యలరూపై విచ్చేతుగా　　　॥అన్ని॥

వుత్తరమధురలో నయోధ్యలోపల నుండి
　సత్తైననందవ్రజాన నుండి
　చిత్తగించి పంచవటి సింహాద్రిలోన నుండి
　వత్తుగా లోకములు పావనము సేయఁగను　　　॥అన్ని॥

కైవల్యమున నుండి కమలజలోకాన
　మోవఁగ శ్రీరంగమున నుండి
　యీవల నావల నుండి యీ వేంకటాద్రిపై
　నీవే నీవే వచ్చి నెలకొంటిగా　　　॥అన్ని॥

సంపుటం 1-కీ-278

★★★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

సారంగ రేకురాగం : నాట

వాఁడివో కంటిరటరే వన్నెలవాఁడు
పైడి మోలముకటారుపరుజులవాఁడు ॥పల్లవి॥

పెద్ద కిరీటమువాఁడు పీతాంబరమువాఁడు
వొద్దికఁ గౌస్తుభమణివురమువాఁడు
ముద్దులమొగమువాఁడు ముత్తేలనామమువాఁడు
అద్దిగో శంఖచక్రాల హస్తాలవాఁడు ॥వాఁడి॥

అందిన కటిహస్తము నభయహస్తమువాఁడు
అందెల గజ్జలఁ బాదాలమరువాఁడు
కుందణంపు యీ(?) మకరకుండలంబులవాఁడు
కందువ బాహుపురుల కడియాలవాఁడు ॥వాఁడి॥

నగవుఁజూపులవాఁడు నాభికమలమువాఁడు
మొగపుల మొలనూళ్ల మొలవాఁడు
చిగురుమోము(వి?) వాఁడు శ్రీ వేంకటేశుఁడు(వాఁడు)
తగు నలమేలుమంగ తాళిమెడవాఁడు ॥వాఁడి॥

సంపుటం-7-కీ-116

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

వీణావాదివి రేకురాగం : మాళవి

తగునయ్య హరి నీకు దానము దెచ్చుకొనిన-
జగములో భూకాంత సౌభాగ్యలక్ష్మి ॥ పల్లవి ॥

కిమ్ములశిశుపాలుని గెలిచి చేకొంటివిగా
సమ్మతించి రుక్మిణి జయలక్ష్మి
అమ్ము మొనను జలధి నడచి లంక సాధించి
కమ్మరఁ జేకొన్న సీతే ఘనవీరలక్ష్మి ॥ తగు ॥

నరకాసురు నడచి నవ్వుతాఁ జేయివేసితివి
సరిగా సత్యభామే పో సంగ్రామలక్ష్మి
హిరణ్యకశిపుఁ గొట్టి యింద్రాదులకు నీచే
వరమిప్పించినయాకే వరలక్ష్మి ॥ తగు ॥

నిండినవురముమీఁద నిఖిలసంపదలతో
అండనుండేయాకెపో ఆదిలక్ష్మి
మెండగుశ్రీవేంకటాద్రిమీఁద నీసరుస నేఁగే-
గండుమీరెఁ గళలతోఁ గల్యాణలక్ష్మి ॥ తగు ॥

సంపుటం-20-కీ-303

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

ధర్మవతి                    రేకురాగం: సామంతం

ఆనతియ్యఁగదవే అందుకే కాచుకున్నాఁడను
పూనుక నీ వెంతనేర్పరివైనా భువి మనసు పేదను నేను ॥పల్లవి॥

కొలిచేమనేబంట్లు నీకుఁ గోటానఁగోట్లు గలరు నిన్నుఁ
దెలిసేమనేజ్ఞానులు తెందేప లున్నారు
తలఁచి వరములడిగేవారలు తలవెంట్రుకలందరు వారె
యిల సందడిలో నాకొలువు యెటువలె నెక్కీనో ॥ఆన॥

పనులకుఁ బాల్పడినవారు బ్రహ్మాది దేవతలట
వినుతులు నేయఁ దొడంగినవె వేదరాసులట
మునుకొని ధ్యానించువారు మునులెందరైనాఁ గలరట
వినయపునామనవిసనవులకు వేళ లెపుడు గలిగీనో ॥ఆన॥

వున్నతితోడుత నిన్ను మోఁచుటకు వున్నారు
గరుఁడఁడు శేషుఁడు నీకు
అన్నిటాను నీకొఁగిటిలోపల నలరీ నలమేల్మంగ
యెన్నఁగ శ్రీ వేంకటేశా నన్నును యేలితి వింతటిలోనె
పన్నిననా మొక్కులు నీ కేబాగులఁ జేరీనో ॥ఆన॥

సంపుటం-2-కీ-301

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

11

**ఖరహరప్రియ** **రేకురాగం : మంగళకౌశిక**

ఇదె నీకన్నులయెదిటికి వచ్చితి
కదియుచు నెట్టయినఁ గావకపోదు ॥ పల్లవి ॥

పరమపురుష నీభక్తి దొరకకే
యిరవగుజన్మము లెత్తితిని
హరి నీకరుణకు నరుహము లేకే
దురితవిధులసందులఁ బడితి ॥ ఇదె ॥

జగతీశ్వర నీశరణము లేకే
వొగి సంసారపువురిఁ బడితి
భగవంతుఁడ నీపదములు గనకే
తెగిపాపముల తీదీపు లైతి ॥ ఇదె ॥

గోవిందుఁడ నిన్నుఁ గొలువఁగనేరకే
ధావతి యాసలఁ దగిలితిని
శ్రీవేంకటేశ్వర చేరి నీవు నా-
దైవమవుగాఁగ ధన్యుఁడనయితి ॥ ఇదె ॥

సంపుటం-3-కీ-182

***

క్యాసెట్ పేరు : **అన్నమయ్యపదపారిజాతం**

స్వరకర్త & గాయకులు : **కల్లూరి మురళీకృష్ణ**

బహుదారి రేకురాగం : లలిత

మఱచితిమంటే మరిలేదు
తఱితోఁ దలఁచవో (ము?) మనసా ||పల్లవి||

పుట్టుచు నున్నది పోవుచు నున్నది
పట్టపు జీవుల ప్రపంచము
నట్టనడుమనే నరహరినామము
గుట్టునఁ దలఁచవో గొనకొని మనసా ||మఱ||

పొద్దు వొడుచునదె పొద్దు గుంకునదె
తిద్దిన జగముల దినదినము
అద్దపునీడల యంతర్యామిని
వొద్దనె తలఁచెనొనరవొ (తలఁచవొ వొనరవో?) మనసా ||మఱ||

లోపల వెలుపల లోఁగొనివున్నది
శ్రీపతి మహిమల సృష్టియిదే
యేపున శ్రీవేంకటేశ్వరుఁ డితఁడే
దాపని నమ్ముచుఁ దలఁచవో మనసా ||మఱ||

సంపుటం - 4 - కీర్తన - 412

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదపారిజాతం

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

క్యాసెట్ నెం. 2

అన్నమయ్య సంకీర్తన మకరందం



భూప్ రేకురాగం : ముఖారి

శ్రీశో ఉయం సుస్థిరో ఉయం
కౌశికముఖరక్షకో ఉయం ॥పల్లవి ॥

నిగమనిధినిర్మలో ఉయం
జగన్మోహనసతీపతి-
విగతభయో ఉయం విజయసఖో ఉయం
భృగుమునినా సంప్రీతో ఉయం ॥ శ్రీశో॥

సకలపతి శ్శాశ్వతో ఉయం
శుకముఖమునిజనసులభో ఉయం
ప్రకటబహుళశోభనాధికో ఉయం
వికచరుక్మిణీవీక్షణో ఉయం ॥ శ్రీశో॥

సరసో ఉయం పరిసరప్రియో ఉయం
తిరువేంకటాధిపో ఉయం
చిరంతనో ఉయం చిదాత్మకో ఉయం
శరణాగతవత్సలో ఉయం ॥ శ్రీశో॥

సంపుటం 1-కీ-264

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన మకరందం
స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

హిందోళ		రేకురాగం : బౌళి

గరుడగమన గరుడధ్వజ
నరహరి నమోనమోనమో ॥పల్లవి॥

కమలాపతి కమలనాభా
కమలజజన్మకారణిక
కమలనయన కమలాప్తకుల
నమో నమో హరి నమో నమో ॥గరు॥

జలధిబంధన జలధిశయన
జలనిధి మధ్య జంతుకల
జలధిజామాత జలధిగంభీర
హలధర నమో హరి నమో ॥గరు॥

ఘనదివ్యరూప ఘనమహిమాంక
ఘనఘనాఘనకాయవర్ణ
అనఘ శ్రీ వేంకటాధిప తేహం
అనుపమ నమో హరి నమో ॥గరు॥

సంపుటం-2-కీ-391

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన మకరందం
స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

బిహాగ్ రేకురాగం : శ్రీరాగం

మామనునేతు మాగతవానసి
కాముకవిద్యాకల చలరే ॥పల్లవి॥

భిల్లవధూకుచపీడన కుతుకో--
త్ఫుల్లకరాంబుజ భూషణ
పల్లవ గోపక పరివృత శరజన--
వల్లభ రతిపరవశ చలరే ॥మామ॥

గోపీజన కుచకుంకుమ పంక వి--
లేపన మిళిత లలితదేహ
తాపకరణ సంతత బహువినయా--
లాప రూపమేళన చలరే ॥మామ॥

పరవనితామణి పరతంత్రత్వా--
త్పరుష నఖాంకిత పతిరసికిమ్
కురవకభూరుహ కుంజగృహాంతే
తిరువేంకటనగాధిప చలరే ॥మామ॥

సంపుటం-5 కీ-252

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన మకరందం

స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

శుభాళి                    రేకురాగం : ఆహిరి

కరేణ కిం మాం గృహీతుం తే
హరే ఫణిశయ్యా సంభోగ                    ॥ పల్లవి ॥

జలే తవ సంచరణ మిహోధస్
స్థలే భవనం తవ సంతతం
బలే రూప ప్రకటన మతులా
చలే స్థానం చల చల రమణా                    ॥ కరే ॥

పదే భువన ప్రామాణ్యం తవ
హ్రదే ప్రచురవిహరణ మిదం
ముదేమునీనాం మోహనం తనుం
మదే తవ నర్మ చ మాం విసృజ                    ॥ కరే ॥

స్మరే విజయ స్తవ విమలతురగ
ఖురే రతిసంకుల రచన
పురే తవ విస్ఫురణం వేంకట
గిరేఃపతే తే ఖేలాఘటిత                    ॥ కరే ॥

సంపుటం-6-కీ-171

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన మకరందం
స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

యమన్‌కల్యాణి                    రేకురాగం : భవుళి

యోగి భోగి నటనం కురు వుల్లాసాననమోహన
సాగరోద్భవకన్యకాపతి సారస శ్రీ వెంకటగిరియోగి    ॥పల్లవి॥

లీలానక్షత్రజాలాధికరండ
మాలాత్రైవిక్రమాకారాయోగి
హాలాహలకర కోలాహలకర
శూలాయుధవంద్య పరిపూర్ణయోగి
కాళీవినుత ప్రహేళీచరితాహి
మౌళిఘనసారవిన్యస్తయోగి    ॥యోగి॥

గరుడపక్షివాహగమనవిహారి
గురునాగశైలేశ గోరక్కు రే
మురళీనాదశృంగ మోహనమురారి రే
కరుణానందసాగరశాయి రే
పరమ శ్రీ వేంకటపతియవతార
నరరూపగోపికానాథ గోరక్కు రే    ॥యోగి॥

సంపుటం- 1 1-కీ-588

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన మకరందం

స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

జోగ్ రేకురాగం : ముఖారి

జానామ్యహంతే సరసలీలాం
నానావిధ కపటనాటక సఖత్వమ్ ॥పల్లవి॥

కిం కరోమి త్వాం కితవ పరకాంతాన--
ఖాంకురప్రకటన మతీవ కురుషే
శంకాం విసృజ్య మమ సంవ్యాన కర్షణం
కింకారణమిదం తే ఖేలన మిదానీం ॥జానా॥

కిం భాషయసి మాం కృతకమానసతయా
డాంభికతయా విట విడంబయసి కిం
గాంభీర్యమావహసి కాతరత్వేన తవ
సంభోగ చాతుర్య సాదరతయా కిం ॥జానా॥

కిమితి మామనునయసి కృపణ వేంకటశైల--
రమణ భవదభిమతసురతమనుభవ
ప్రమదేన మత్ప్రియం ప్రచురయసి మానహర
మమతయా మదననిర్మాతా నకిం త్వం ॥జానా॥

సంపుటం-5 కీ-135

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన మకరందం

స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

పీలూ ఆధారం　　　　రేకురాగం : ముఖారి

కిన్నజానే ఽ హం కేశవాత్పర మహో
సన్నుతాకర మమాచరణాయ తస్మై　　॥పల్లవి॥

వేదాంతవేద్యాయ విశ్వరూపాయ నమో
ఆదిమధ్యాంతరహితాధికాయ
భేదాయ పునరప్యభేదాయ నమో నమో
నాదప్రియాయ మమ నాథాయ తస్మై　　॥కిన్న॥

పరమపురుషాయ భవబంధహరణాయ నమో
నిరుపమానందాయ నిత్యాయ
దురితదూరాయ కలిదోషవిధ్వస్తాయ
హరియచ్యుతాయ మమ ఆత్మాయ తస్మై　　॥కిన్న॥

కాలాత్మకాయ నిజకరుణాకరాయ నమో
శ్రీలలామాకుచాశ్రితగుణాయ
హేలాంక శ్రీ వేంకటేశాయ నమోనమో
పాలితాఖిల మమాభరణాయ తస్మై　　॥కిన్న॥

సంపుటం-2-కీ-83

★★★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య సంకీర్తన మకరందం

స్వరకర్త & గాయకులు : సుమిత్రాగుహ

21

**సింధుభైరవి** రేకురాగం : హేమంతం

బ్రువంతి బౌద్ధా బుద్ధఇతి
స్తువంతి భక్తా సులభ ఇతి ॥పల్లవి ॥

గదంతికిల సాంఖ్యాస్త్వాం పురుషం
పదవాక్యజ్ఞాః పదమితిచ
విదంతి త్వా వేదాంతిన-
స్సదా బ్రహ్మ లసత్పదమితిచ ॥బ్రువం ॥

జపంతి మీమాంసకా స్త్వాంచ
విపులకర్మణో విభవ ఇతి
లపంతి నయసకలా స్సతతం
కృపాళుకర్తా కేవలమితిచ ॥బ్రువం ॥

భణంతి వేంకటపతే మునయో-
హ్యణిమాదిప్రద మతులమితి
గుణవంతం నిర్గుణం పునరితి
గృణంతి సర్వే కేవలమితిచ ॥బ్రువం ॥

సంపుటం 1-కీ-164

★★★

క్యాసెట్ పేరు : **అన్నమయ్య సంకీర్తన మకరందం**

స్వరకర్త & గాయకులు : **సుమిత్రాగుహా**

## క్యాసెట్ నెం. 3

## అన్నమయ్య హరినాదప్రభ



23

సింధుభైరవి రేకురాగం : ధన్నాసి

నానారూపధరుఁడు నారాయణుఁడు వీఁడె
పూనినవుపమలెల్లాఁ బొసఁగె నితనికి ॥ పల్లవి ॥

గరిమ నేరులు వానకాలమునఁ బెనగొని
సొరిది సముద్రము చొచ్చినయట్లు
పురుషసూక్తమున విప్రులు సేసే మజ్జనము
అరుదుగఁ బన్నీరెల్లా నమరే నీహరికి ॥ నానా ॥

అట్టే వెల్లమొయిళ్లు ఆకసాన నిండినట్లు
గట్టిగా మేన నిండెను కప్పురకాపు
వొట్టి తన విష్ణుమాయ వొడలిపై వాలినట్టు
తట్టుపుణుఁ గమరెను దైవాలరాయనికి ॥ నానా ॥

నిలువున సంపదలు నిలిచి రూపైనట్టు
తెలివి సొమ్ములపెట్టె దెరచినట్టు
అలమేలుమంగ వురమున నెలకొనె నిదే
చెలరేఁగి శృంగారాల శ్రీవేంకటేశునకు ॥ నానా ॥

సంపుటం-17-కీ-503

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

మోహన రేకురాగం : శంకరాభరణం

ఘనుఁడవు నీమహిమ గన్నవారెవ్వరు
మినుకుల కొంతకొంత మెచ్చుటింతేకాని ॥పల్లవి॥

జలధినీరు సొచ్చి సారెసారెనీఁదవచ్చు
ములుగుచుఁ గొండైన మోవవచ్చును
యిలయెల్లనెత్తవచ్చు నేరూపైనఁ గావచ్చు
బలిమి నీచిత్తమే పట్టరాదుగాని ॥ఘను॥

ఆకసమింతంతని యంటికొలవఁగవచ్చు
చేకొని ఘోరతపము సేయవచ్చును
రాకాసులఁ జంపవచ్చు రామలఁగలయవచ్చు
ఆకడ నీగుట్టు తెలియఁగరాదు గాని ॥ఘను॥

పట్టరానివ్రతములు పట్టించి సేయించవచ్చు
గట్టి రాయైనఁ గడుఁ గరఁచవచ్చు
ఇట్టె శ్రీ వేంకటేశ యిటు నన్ను గూడితివి
దిట్ట నీనాలోన భేదించరాదుగాని ॥ఘను॥

సంపుటం-7-కీ-310

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

శంకరాభరణం    రేకురాగం: వరాళి

దైవమా నీచేతిదే మాధర్మపుణ్యము
పూవువంటికడులేఁతబుద్ధివారము ॥ పల్లవి ॥

యేమిటివారము నేము యిదివో మాకర్మ మెంత
భూమి నీవు పుట్టించఁగఁ బుట్టితిమి
నేమముతో నడచేటినేరుపేది మావల్ల
దీముతో మోచిన తోలుదేహులము ॥ దైవ ॥

యెక్కడ మాకిఁక గతి యెరిఁగే దెన్నఁడు నేము
చిక్కినట్టినీచేతిలో జీవులము
తక్కక నీమాయలెల్లఁ దాఁటఁగలమా మేము
మొక్కలపుటజ్ఞానపుముగ్ధలము ॥ దైవ ॥

యేది తుద మొదలు మాకిఁక నిందులో నీవే
ఆదిమూర్తి నీకు శరణాగతులము
యీాదెస శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
నీదయ గలుగఁగాను నీవారము ॥ దైవ ॥

సంపుటం-3-కీ-249

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

శ్రీరాగం　　　　　రేకురాగం : శంకరాభరణం

వేవేలు బంధములు విడువ ముడువఁబట్టె
దైవమా నిన్నెట్టు తగిలేమయ్యా　　　　　॥ పల్లవి ॥

పారీ ముందటిభవపాశములు
తీరీఁ దొల్లిటితిత్తిలో పుణ్యము
వూరీఁ గోరిక లొకటొకటే
యేరీతి సుజ్ఞాన మెరిఁగేనయ్యా　　　　　॥ వేవే ॥

పట్టీ నాకొంగు పంచేంద్రియములు
తొట్టీఁ బాపము తోడుతనే
పెట్టీ భ్రమలఁ బెరిగి నీమాయలు
అట్టే మోక్ష మెన్నఁ డందేమయ్యా　　　　　॥ వేవే ॥

విందై యిహము వెనకకుఁ దీసీ
అందీ వైరాగ్య మరచేతికి
కందువ శ్రీవేంకటపతి యీరెండు
బొందించితి వేది భోగింతునయ్యా　　　　　॥ వేవే ॥

సంపుటం-3-కీ-46

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరినాదప్రభ
స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

**చక్రవాకం** **రేకురాగం : భైరవి**

సకలాపరాధము శమియించుకోవయ్య
అకలంకమైన నీ యానతిలో దానను ॥పల్లవి॥

చేరి నీ పాదములకు సేవ సేసే నంటినా
నేరుపులు నీ వెరంగనివి లేవు
యేరీతి నైనాను చే యెత్తి మొక్కే నంటినా
కారణాలు నీ విన్నిఁ గాననివి గావు ॥సకలా॥

మన సిచ్చి నీతోను మాట లాడే నంటినా
వెనక ముందర నీకు వింత గాదు
చనవు మెరసి నీసరుస నుండే నంటినా
వినికిగా నీవు తొల్లి విననిది గాదు ॥సకలా॥

గక్కనఁ గాఁగిట నిన్నుఁ గరఁగించే నంటినా
యిక్కువల నీకు నిది యెరవు గాదు
చిక్కి నన్నుఁ గూడితివి శ్రీవెంకటేశ్వర నేఁడు
పెక్కుసుద్దు లెల్ల నీకు భేదము గాదూ ॥సకలా॥

సంపుటం - 1 1 - కీ - 85

★★★

క్యాసెట్ పేరు : **అన్నమయ్య హరినాదప్రభ**

స్వరకర్త & గాయకులు : **వేదవతీ ప్రభాకరరావు**

రంజని                    రేకురాగం: పూర్వగౌళ

ఏమని చెప్పేనోకాక యిలఁగలశాస్త్రాలు
కామించి వాదించేవారికడమేదో          ॥ పల్లవి ॥

అంచెల జగములకు హరియే అధారము
యెంచఁగ నాధారము యితనికేదో
పొంచిన వేదార్థములపురుషార్థ మీతఁడు
నించినయర్థము యీతనికి నేదో          ॥ ఏమ ॥

పొందినప్రాణులకెల్లా పుట్టుగైనాఁడితఁడు
యెందును తనకుఁ బుట్టుగిఁక నేదో
చందపుఁగర్మములకు సాధన మీదేవుఁడు
మందలించ సాధనము మరి తనకేదో          ॥ ఏమ ॥

కలయన్ని మాయలకుఁ గారణ మీమూరితి
తలపఁగ కారణము తనకేదో
యెలమి శ్రీవేంకటేశుఁ డితఁడే సర్వసాక్షి
మలసి యీతనికిఁక మరి సాక్షి యేదో          ॥ ఏమ ॥

సంపుటం-3-కీ- 294

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

29

## యమన్ రేకురాగం : పాళంగవాట

ఇన్నియు ముగిసెను ఇటు నీలోననె
పన్ని పరులఁ జెప్పఁగఁ జోటేది. ॥ పల్లవి ॥

కుందనినీరోమకూపంబులలో
గొందుల బ్రహ్మాండకోట్లట
యెందరు బ్రహ్మలో యెంత ప్రపంచమో
యిందుఁ బరులమని యెంచఁగనేది. ॥ ఇన్ని ॥

నీకొనచూపున నెఱిఁ గోటిసూర్యు-
లేకమగుచు నుదయింతురటా
నీకాయమెంతో నీవునికేదో
నీకంటెఁ బరులని నిక్కఁగనేది ॥ ఇన్ని ॥

జీవకోటి నీచిన్నిమాయలో
ప్రోవులగుచు నటు పొడమెనటా
శ్రీవేంకటేశ్వర చెప్పఁగ నీ వెంతో
ఆవలఁ బరులకు నాధిక్యమేది ॥ ఇన్ని ॥
సంపుటం-3-కీ-87

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ
స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

చారుకేశి                    రేకురాగం : మలహరి

కొన మొదలేదో గుఱిగాన రొరులు
మునుకొను సంసారమోహాంధమందు ॥పల్లవి॥

తలఁచును బ్రహ్మాండతతులకు నవ్వల
తలఁచేటి జీవుఁడు తా నణువు
అలరినయాసల ననలునుఁ గొనలును
వెలసీ సంసారవృక్షములోన ॥కొన॥

పుట్టునుఁ బొదలును భువి బహురూపుల
పుట్టేటియాతఁడు పొరి నొకఁడే
వొట్టుక యీఁదును వుభయకర్మముల
చట్టెడుసంసార సాగరములను ॥కొన॥

తగులు నన్నిటా తనుభోగంబుల
తగిలేటిపురుషుఁడు తా ఘనుఁడు
నిగిడి శ్రీ వేంకటనిలయుఁడు గతైతే
అగపడ సంసారానందమందు ॥కొన॥

సంపుటం- 2 -కీ- 118

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

శుద్ధధన్యాసి　　　　రేకురాగం : శంకరాభరణం

పట్టలేనిమనభ్రమ గాక
నెట్టనఁ దాఁ గరుణించనివాఁడా　　　　॥పల్లవి॥

హితప్రవర్తకుఁ డీశ్వరుఁడు
తతి నంతరాత్మ తాఁగాన
రతి నాతని దూరఁగనేలా
గతియని తలఁచిన కావనివాఁడా　　　　॥పట్ట॥

తెగనిబంధువుఁడు దేవుఁడు
బగివాయఁ డిహముఁ బరమునను
అగపడి సందేహములేలా
తగ నమ్మిన దయదలఁచనివాఁడా　　　　॥పట్ట॥

హృదయము శ్రీ వేంకటేశ్వరుఁడు
మొదలనే ఆనందమూర్తిగన
కదిసి వెలిని వెదకఁగనేలా
యెదురఁగనిన వరమియ్యనివాఁడా　　　　॥పట్ట॥

సంపుటం-2-కీ-472

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

మాళవిగౌళ　　　　　రేకురాగం: శ్రీరాగం

కోరికె దీరుట యెన్నఁడు గుణమును నవగుణమునుఁ జెడి
వూరక యీమది నీపై నుండుట యెన్నఁడొకో　　॥ పల్లవి ॥

చిత్తం బాఁకలి దీరదు, చింత దలంపునఁ బాయదు
యెత్తినపరితాపమునకు నేదీ మితిమేర
హత్తినపుణ్యము బాపము నప్పటిసుఖములకొరకే
వత్తికి నూనెకుఁ గొలఁదై వడిఁ జనె దివసములు　　॥ కోరి ॥

జీవుఁడె పరతంత్రుఁడుగన చింతింపఁడు నిన్నెప్పుడు
చావునఁ బుట్టుగు సహజము శరీరధారులకు
శ్రీవనితాహృదయేశ్వర శ్రీవేంకటగిరివల్లభ
పావనమతినై ప్రాణులు బ్రదుకుట యెన్నఁడొకో　　॥ కోరి ॥

సంపుటం-1-కీ-176

★★★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య హరినాదప్రభ
స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

33

తిలంగ్ రేకురాగం : మాళవి

ఎట్టు నేరిచితివయ్య యిన్నివాహనములెక్క
గట్టిగా నిందుకే హరి కడుమెచ్చేమయ్యా ॥ పల్లవి ॥

గరుడునిమీఁద నెక్కి గమనించితివి నాఁడు
అరుదైన పారిజాతహరణానకు
గరిమతో రథమెక్కి కదలితి వల్లనాఁడు
సొరిది బ్రాహ్మణపడుచుల నుద్ధరించను ॥ ఎట్టు ॥

చక్కఁగాఁ గుబేరుని పుష్పక మెక్కి కదలితి
మక్కువ సీతాదేవి మరలించను
తక్కక వాయుజ నెక్కి దాడివెట్టితివి నాఁడు
చొక్కపువానరులపొఁజులు చూడను ॥ ఎట్టు ॥

కొట్టఁగొన నీవు రాతిగుఱ్ఱము నెక్కి తోలితి-
పట్టియెడ నధర్మము నడచఁగను
మెట్టుక శ్రీవేంకటాద్రిమీఁదఁ బల్లకి యెక్కితి-
విట్టె యిందిరఁ గూడి యేఁగుఁబెండ్లి యేఁగను ॥ ఎట్టు ॥

సంపుటం-20-కీ-105

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరినాదప్రభ

స్వరకర్త & గాయకులు : వేదవతీ ప్రభాకరరావు

క్యాసెట్ నెం. 4

# అన్నమయ్య పదసౌందర్యం



వేదంబులు పౌరాణిక।
వాదంబులు వరకవిత్వవాణీవీణా।
నాదంబులు కృతసుజనా
హ్లాదంబులు తాళ్ళపాకయన్నయపదముల్

సంకీర్తనలక్షణం-పద్యసంఖ్య-6

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదసౌందర్యం

భైరవి　　　　రేకురాగం : కాంభోది

ఏల రాఁడమ్మ యింతిరో వాఁ--
డేల రాఁడమ్మ నన్నేలినవాఁడు　　॥పల్లవి॥

పచ్చని పులుగుల బండిమీఁద నుండు--
పచ్చవింటి పిన్నబాలుని తండ్రి
పచ్చనిచాయలఁ బాయని బంగారు--
పచ్చడము గట్టి (న) బాగైనవాఁడు　　॥ఏల॥

తెల్లని పులుగుపైఁ దిరుగ మరిగినట్టి--
తెల్లని సతిపాలి దేవరతండ్రి
తెల్లని పరపుపైఁ దేలిపొరలు వెట్టు--
తెల్లని కన్నుల తెలివైనవాఁడు　　॥ఏల॥

కొండవింటివాని గుత్తగొనిన యట్టి--
కొండుక పాయపుఁ గూఁతురుతండ్రి
కొండలరాయఁడు కోనేటి తిమ్మయ్య
కొండ తలనెత్తి గుఱుతైనవాఁడు　　॥ఏల॥

సంపుటం-5 కీ-235

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య పదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

37

బేగడ　　　　　　రేకురాగం : శంకరాభరణం

పట్టినపంతమె బలువనవే
చుట్టపువరుసలు చూచితినవే　　　॥ పల్లవి ॥

తానూఁ జూచెను తనువూ నాఁటెను
కానీకానీ కద్దనవే
నానితిఁ జెమటల నవ్వుల మునిఁగితి
పూని యిద్దరికిఁ బోదనవే　　　॥ పట్టి ॥

మారు మాఁటాడెను మనసున నిలిచెను
ఆరీఁ దేరీ నవునవే
తీరవు పులకలు తెగదిది తమకము
భారము దనపైఁ బడెనవే　　　॥ పట్టి ॥

కాఁగిటఁ గూడెను కళలను గరఁగితి
దాఁగనేల యిఁకఁ దగునవే
వీఁగనైతి శ్రీవేంకటపతి రతి
చేఁగదేరె నిఁకఁ జెల్లుబడనవే　　　॥ పట్టి ॥

సంపుటం-20-కీ-195

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్యపదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

తోడి　　　　　　　రేకురాగం : వసంతవరాళి

ఇదివో నా భాగ్యము యేమి చెప్పేనే
ముదముతోఁ దన కిట్టె మొక్కితి నే ననవే　　　॥పల్లవి॥

చుట్టమైన యట్టివాఁడు సులభుఁడైనట్టివాఁడు
దట్టమై నా కిన్నిటాను తానే కదే
పొట్టఁబొరుగున నుండి పొరచి వెట్టంపి నేఁడు
గట్టిగా నింతకరుణ గలదుగా నాకు　　　॥ఇదివో॥

అంతరంగమైనవాఁడు అయ మెరిఁగినవాఁడు
చెంతలఁ దానే అని చెప్పేఁగదే
వంతులు వాసు లెంచక వాకిటికి వచ్చె నేఁడు
యింత మన్నించఁ దాఁగాక యిఁకనెవ్వరే　　　॥ఇదివో॥

వహించుకొనేవాఁడు వద్ద నిట్టె వుండేవాఁడు
విహరించ నా కిన్నిటా వెలసె తానె
వహి కెక్క శ్రీవేంకటవల్లభుఁడితఁడే నన్ను
తహతహ దీరఁగూడె తగవరి అవుఁగదే　　　॥ఇదివో॥

సంపుటం- 1 1-కీ- 149

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్యపదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

**తిలంగ్ కామోద్** రేకురాగం: మాళవిగౌళ

వలెఁగా వేసాలు వద్దన్న మానఁడు
యెలయింపులమాటల నెంత సేసీనె ॥పల్లవి॥

కన్నుల నే మొక్కితేను కాఁక లేల రేఁగీనె
యిన్నిటాఁ జేతులు మోపి యేల చూపీనె
వెన్నెల బయట నుంటె వెత లేల రేఁగీనె
నిన్న నేటనె కతలు నేరిచెఁ దాఁ గదవే ॥వలెఁగా॥

పొలసి నే నగితేను పులక లేల పుట్టీనె
యెలమిఁ జూడు మ నెన లేల పెట్టీనె
చిలుకలు వలికితే చింత లేల పొడమీనె
మలక లెల్లఁ బెనచేమాయకాఁడు గదవే ॥వలెఁగా॥

గక్కనఁ గాఁగిలించితె కడుఁ జెమరించ నేలె
మిక్కిలి గోర నూరిచి మీఁదఁ జిమ్మీనె
యెక్కువ శ్రీ వెంకటేశుఁ డెనసె నన్నిటా నన్ను
చక్కనిసరసముల జాణకాఁడు గదవే ॥వలెఁగా॥

*సంపుటం– 1 1 –కీ– 35*

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసౌందర్యం

స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

**వాగధీశ్వరి** **రేకురాగం : శంకరాభరణం**

నాకుఁ జెప్పరె వలపు నలుపో తెలుపో
నీకే పోవఁగరాదు నుయ్యో కొండో ॥పల్లవి॥

పొలఁతి మరునికి వెరవ పులియో యెలుకో
వులుకుఁదుమ్మిఁదమోఁత వురమో మెరుమో
తిలకింపఁ జందనము తేలో పామో
యెలమిఁ గోవిలకూఁత యేదో పోదో (?) ॥నాకు॥

పొదలిన చలిగాలి పొగయో వగయో
వదలిన కన్నీరు వాఁగో వంకో
వుదరమునఁ బన్నీరు వుడుకో మిడుకో
యెదుటఁ దలవంచుకొనుటెగ్గో సిగ్గో ॥నాకు॥

అసమశరుపైపరవుటదనో పదనో
పసగలవానిమోవి పంచదారో తేనో
అసమగతి వానిరాక ఆదోపాదో
రసికు వేంకటేశు పొందు రాజ్యమో లక్ష్మో ॥నాకు॥

సంపుటం-5 కీ-193

***

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

41

కాంభోజి రేకురాగం : సామంతం

మనవి చెప్పితిని మఱవకుమీ
కనుగొని నామాట కడువకుమీ ॥పల్లవి॥

యిచ్చక మాడితి వీడనె వుంటివి
మచ్చిక నా మేలు మఱవకుమీ
వచ్చి వేరొకతె వలపులు చల్లిన
పచ్చి దేరి మరి పదరకుమీ ॥మనవి॥

సరస మాడితివి చనవు లిచ్చితివి
మరిగిననాపొందు మానకుమీ
సరిగా మరొకతె సందులు దూరిన
తొరలి యపుడు మరి తొలగకుమీ ॥మనవి॥

కలసితి విప్పుడు కాగిలించితివి
పొలసి యిట్లనె భోగించుమీ
యెలమిని శ్రీ వేంకటేశ్వర మరొకతె
పిలిచితేను మరి పెనగకుమీ ॥మనవి॥

సంపుటం-11-కీ-53

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

ఆరభి                    రేకురాగం: దేసాక్షి

అనరాదు వినరాదు ఆతనిమాయలు నేఁడు
దినదిన క్రొత్తలాయ ద్రిష్ట మిదే మాకు ॥పల్లవి॥

ఆడెడిబాలుల హరి అంగిలిచూపుమని
తోడనే వాండ్లనోర దుమ్ములు చల్లి
యీడ మాతోఁ జెప్పఁగాను యిందరముఁ గూడి పోయి
చూడఁబోతే పంచదారై చోద్యమాయనమ్మా ॥అన॥

తీఁటతీగెలు సొమ్మంటా దేహము నిండాఁ గట్టి
తీఁటకుఁ గాక బాలులు తెగి వాపోఁగా
పాటించి యీసుద్ది విని పారితెంచి చూచితేను
కోటికోటి సొమ్ములాయ కొత్తలోయమ్మా ॥అన॥

కాకిజున్ను జున్నులంటా గంపెఁడేసి తినిపించి
వాకొలిపి బాలులెల్ల వాపోవఁగా
ఆకడ శ్రీ వేంకటేశుఁ డాబాలుల కంటినీరు
జోకగ ముత్యాలు సేసెఁ జూడఁగానే నేము ॥అన॥

సంపుటం-2-కీ-167

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

43

చారుకేశి                    రేకురాగం: శ్రీరాగం

చలువలు వేండ్లు జరపఁగనేఁటికి
నెల వగు మేలే నించఁగ రాదా          ॥పల్లవి॥

మోహము చెలిపై ముంచినవాఁడవు
దాహపు విరహము తర వేల
సాహసి మొదలనె చలముల కోపదు
యీహల నీవే యెఱుఁగుదు విఁకను          ॥చలువలు॥

చేసన్నలనే చెనకినవాఁడవు
వాసులు సతిపై వంచుదురా
ఆసలనే కడు నలసిన దిందాఁక
ఆ సుద్దులు మ మ్మడుగకు మిఁకను          ॥చలువలు॥

కాఁగిట నంగనఁ గలసినవాఁడవు
మాఁగినసిగ్గులు మరి యాల
చేఁగ దేర్చె నిదె శ్రీవేంకటేశ్వర
వీఁగక ననుపులు విడువకు మిఁకనూఁ          ॥చలువలు॥

సంపుటం- 11 -కీ- 34

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసౌందర్యం
స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

కమాస్ రేకురాగం: వరాళి

ఎవ్వరివాఁడాఁగాను యేమందు నిందుకు
నవ్వుచు నాలోనిహరి నన్నుఁ గావవే ॥పల్లవి॥

కోపులరాజులనెల్ల కొలిచి కొన్నాళ్లు మేను
చూపుడుఁబూఁట నెట్టితి సొగిసి నేను
యేపున సంసారమున ఇదిగాక కమ్మటాను
దాపుగ తొర్లఁబూఁట తగిలించుకొంటిని ॥ఎవ్వ॥

మొదలఁ గర్మములకు మోసపోయి యీ బ్రదుకు
కుదువవెట్టితి నే గురి గానక
వెదకి కామునికి విషయములకు నే
అదివో నావయసెల్ల నాహివెట్టితిని ॥ఎవ్వ॥

ఇప్పుడే శ్రీవేంకటేశ యీడేర్చి నామనను
కప్పినగురుఁడు నీకు క్రయమిచ్చెను
వొప్పించిరిందరు బలువుఁడు చేపట్టెననుచు
అప్పులెల్లఁబాసి నీ సొమ్మైతినేనయ్యా ॥ఎవ్వ॥

సంపుటం - 4 - కీర్తన - 142

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసౌందర్యం

స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

45

ముఖారి                    రేకురాగం : ముఖారి

కలలోనె యిరువురము నలిగి వేగ
కలయనుచుఁ దెలిసి నిన్నుఁ గౌఁగిలించితిరా          ॥ పల్లవి ॥

అలుగుదురెఁ బతులనఁగా వినఁగ-
నలవాటు లేక నే నలుగుచుండుదురా
అలిగితట వురక నీవంత నాతోను మరి-
నలుగులౌనట పూవులంతలోపలనే          ॥ కల ॥

చందురుఁడె సూర్యుఁడై జరగ మిగుల
కెందమ్ములవుర నాకెంగేలుదోయి
గందమే తోఁచెనట కస్తూరియనఁగ నా-
చందమపుడొకలాగు చందమవునటరా          ॥ కల ॥

విటవరుఁడ కోనేటివిభుఁడ నీ-
వెటు దొలంగిన దేహమెట్టు నిలుపుదురా
యిటువలెనె మనలోన నెలమి మరచి
తటుకనన్నుఁ గలయనుచు తలఁకి తెలిసితిరా          ॥ కల ॥

సంపుటం-5-కీ-21

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదసౌందర్యం

స్వరకర్త & గాయకులు : శ్రీరంగం గోపాలరత్నం

**హరికాంభోజి** **రేకురాగం : సామంతం**

ఓయమ్మ ఇంతయేల వొద్దనరే
నాయముగా దిందరిలో నగుఁబాటు దనకు ॥ పల్లవి ॥

చెక్కునొక్కితిని సెలవి నవ్వితిని
మక్కువతో నేఁ(నెం?)తైనా మాటాడఁడు
మొక్కొ మొక్కితిని మోనాన నుండితిని
యెక్కుడు దిట్టితినంటా నెగ్గువట్టీ నితఁడు ॥ ఓయ ॥

ఇచ్చకముఁ జేసితి ఇచ్చితి విడెమును
కచ్చుపెట్టి యేఁ (యెం?)తైనాఁ గరఁగఁడు
ముచ్చటలాడితిని మోవిఁజూచితిఁ దన్నుఁ
బచ్చిగాఁ జేసితినంటా పగచాటీ నితఁడు ॥ ఓయ ॥

కన్నులాఁ జొక్కితిని కాఁగిటా నించితిని
మన్నించె రతి నేఁ(నెం?)తైనా మానఁడు
సన్నల మెచ్చితిని చాయల హెచ్చితిని
ఇన్నిటా శ్రీవేంకటేశుఁ డెంతజాణే ఇతఁడు ॥ ఓయ ॥

సంపుటం-20-కీ-62

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదసౌందర్యం

స్వరకర్త & గాయకులు : శ్రీరంగంగోపాలరత్నం

క్యాసెట్ నెం. 5

అన్నమయ్య శ్రీనివాసానుభూతి



బౌళి రేకురాగం : భూపాళం

ఇప్పుడిటు కలగంటి నెల్లలోకములకు-
నప్పఁడగుతిరువేంకటాద్రీశుఁ గంటి ॥పల్లవి ॥

అతిశయంబైన శేషాద్రిశిఖరము గంటి
ప్రతిలేనిగోపురప్రభలు గంటి
శతకోటిసూర్యతేజములు వెలుఁగఁగఁ గంటి
చతురాస్యుఁ బొడగంటి చయ్యన మేలుకంటి ॥ ఇప్పు॥

కనకరత్నకవాటకాంతు లిరుగడఁ గంటి
ఘనమైనదీపసంఘములు గంటి
అనుపమమణిమయమగు కిరీటము గంటి
కనకాంబరము గంటి గక్కన మేలుకంటి ॥ ఇప్పు॥

అరుదైనశంఖచక్రాదు లిరుగడఁ గంటి
సరిలేని అభయహస్తము గంటిని
తిరువేంకటాచలాధిపునిఁ జూడఁగఁ గంటి
హరిఁ గంటి గురుఁ గంటి నంతట మేలుకంటి ॥ ఇప్పు॥

సంపుటం 1-కీ-38

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య శ్రీనివాసానుభూతి

స్వరకర్త & గాయకులు : నూకల చినసత్యనారాయణ

వసంతభైరవి　　　　　　　　　　రేకురాగం : శ్రీరాగం

రాజీవనేత్రాయ రాఘవాయ నమో
సౌజన్యనిలయాయ జానకీశాయ　　　　　　॥పల్లవి॥

దశరథతనూజాయ తాటకదమనాయ
కుశికసంభవయజ్ఞగోపనాయ
పశుపతి మహాధనుర్భంజనాయ నమో
విశదభార్గవరామవిజయకరణాయ　　　　　　॥రాజీ॥

భరితధర్మాయ శూర్పణఖాంగహరణాయ
ఖరదూషణాదిరిపుఖండనాయ
తరణిసంభవసైన్యరక్షకాయ నమో
నిరుపమమహావారినిధిబంధనాయ　　　　　　॥రాజీ॥

హతరావణాయ సంయమినాథవరదాయ
అతులితాయోధ్యాపురాధిపాయ
హితకర శ్రీవేంకటేశ్వరాయ నమో
వితతవావిలిపాటివీరరామాయ　　　　　　॥రాజీ॥

సంపుటం-2-కీ-273

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య శ్రీనివాసానుభూతి

స్వరకర్త & గాయకులు : నూకల చినసత్యనారాయణ

ముల్తాన్ రేకురాగం : హిందోళం

కరుణించవే నిజగతి బోధించవే
హరి నిన్నుఁ గొలువక యలసీఁ బ్రాణి ॥పల్లవి॥

కలలో నింతులఁ గలసినట్లనే
వెలిఁ గాంతలతోడివేడుకలు
లలి నిందుకుఁగా లంపటములఁబడి
పలుమారు నూరక బడలీఁ బ్రాణి ॥కరు॥

నిన్నటి యాహారనిజరుచివలెనే
అన్నువ నిప్పటి యాహారము
యెన్న నిందుకే యిడుమలఁ బొరలుచు
కన్న గతులఁ గడుఁ గలఁగీఁ బ్రాణి ॥కరు॥

పరుసముసోఁకినబంగారమువలె
పరమభాగవతపట్టములు
అరయఁగ శ్రీవేంకటాధిప నీకృప
యిరవుగఁ గని తుదకెక్కీఁబ్రాణి ॥కరు॥

సంపుటం - 4 - కీర్తన - 381

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య శ్రీనివాసానుభూతి
స్వరకర్త & గాయకులు : నూకల చినసత్యనారాయణ

ఖరహరప్రియ                    రేకురాగం : లలిత

అన్నిటికి నిది పరమౌషధము
వెన్నునినామమే విమలౌషధము ॥పల్లవి॥

చిత్తశాంతికిని శ్రీపతినామమె
హత్తిననిజ దివ్యౌషధము
మొత్తపు బంధవిమోచనంబునకు
చిత్తజగురుఁడే సిద్ధౌషధము ॥అన్నిటి॥

పరిపరిపిధములభవరోగములకు
హరిపాదజలమె యౌషధము
దురితకర్మములఁ దొలఁగించుటకును
మురహరపూజే ముఖ్యౌషధము ॥అన్నిటి॥

యిల నిహపరముల నిందిరావిభుని
నలరి భజింపుటె యౌషధము
కలిగిన శ్రీవేంకటపతి శరణమే
నిలిచిన మాకిది నిత్యౌషధము ॥అన్నిటి॥

సంపుటం - 4 - కీర్తన - 358

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య శ్రీనివాసానుభూతి

స్వరకర్త & గాయకులు : నూకల చినసత్యనారాయణ

కళ్యాణవసంతం    రేకురాగం : లలిత

ఈతని మహిమలు యెంతని చెప్పేద
చేతులమొక్కెదఁ జెలఁగుచు నేను    ॥పల్లవి॥

శ్రీనరసింహుడు చిన్మయమూరితి
నానావిధకరనఖరుఁడు
దారుణదైత్యవిదారుఁడు విష్ణుఁడు
తానకమగు మా దైవంబితఁడు    ॥ఈతని॥

అహోబలేశుఁడు ఆదిమపురుషుఁడు
బహుదేవతాసార్వభౌముఁడు
సహజానందుఁడు సర్వరక్షకుఁడు
యిహపరములొసఁగుయేలిక యితఁడు    ॥ఈతని॥

కేవలుఁడగు సుగ్రీవనృసింహుఁడు
భావించ సుజనపాలకుఁడు
శ్రీవేంకటేశుఁడు చిత్తజజనకుఁడు
వేవేలకు నిలువేలుపు యితఁడు    ॥ఈతని॥

సంపుటం - 4 - కీర్తన - 527

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య శ్రీనివాసానుభూతి
స్వరకర్త & గాయకులు : నూకల చినసత్యనారాయణ

ఆహిరభైరవి                రేకురాగం : సామంతం

సకలభూతదయ చాలఁగఁ గలుగుట
ప్రకటించి దేహసంభవమైనఫలము ॥పల్లవి ॥

తలకొన్నఫలవాంఛఁ దగులకుండఁగఁ జిత్త-
మలవరించుట కర్మియైనఫలము
పలుకర్మములలోన బ్రహ్మార్పణపుబుద్ధి
గలుగుట హరికృపగలిగిన ఫలము ॥సక॥

యెప్పుడుఁ దిరువేంకటేశుసేవకుఁడౌట
తప్పక జీవుఁడు దానైనఫలము
కప్పినసౌఖ్యదుఃకర్మము (ఖమ్ము?)లు సమముగా
నొప్పుట విజ్ఞానమొదవినఫలము ॥సక॥

సంపుటం 1-కీ-223

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య శ్రీనివాసానుభూతి

స్వరకర్త & గాయకులు : నూకల చినసత్యనారాయణ

క్యాసెట్ నెం. 6

అన్నమయ్య హరిపదమకరందం



హంసధ్వని　　　　　　　రేకురాగం : సామంతం

హరియే యెరుఁగును అందరిబ్రతుకులు
యిరవై యీతని యెరుఁగుటే మేలు　　　॥ పల్లవి ॥

వెనకటిబ్రహ్మలు వేవేలసంఖ్యలు
యెనసి బ్రహ్మాండము లేలిరట
పెనగొని వారలపేరులు మరచిరి
మనుజకీటముల మరెవ్వఁ డెరుఁగు　　　॥ హరి ॥

ఆసఁ దొల్లి మును లనంతకోట్లు
చేసిరి తపములు సేనలుగా
యేసిరు లందిరి యెరఁగ రెవ్వరును
వేసపునరులకు విధి యేదో　　　॥ హరి ॥

కల వనేకములు కర్మమార్గములు
పలుదేవత లిటు పాటించిరి
బలిమి శ్రీవేంకటపతికి మొరఇడి
వెలసిరి తుద నిదే వెర విందరికి　　　॥ హరి ॥

సంపుటం-3-కీ- 255

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

ధన్యాసి | రేకురాగం : శ్రీరాగం

నిత్యానంద ధరణీధర ధరారమణ
కాత్యాయనీస్తోత్రకామ కమలాక్ష ॥ పల్లవి ॥

అరవిందనాభ జగదాధార భవదూర
పురుషోత్తమ నమో భువనేశ
కరుణాసమగ్ర రాక్షసలోకసంహార-
కరణ కమలాధీశ కరిరాజవరద ॥ నిత్యా ॥

భోగీంద్రశయన పరిపూర్ణ పూర్ణానంద
సాగరనిజావాస సకలాధిప
నాగారిగమన నానావర్ణనిజదేహ
భాగీరథీజనక పరమ పరమాత్మ ॥ నిత్యా ॥

పావన పరాత్పర శుభప్రద పరాతీత
కైవల్యకాంత శృంగారరమణ
శ్రీవేంకటేశ దాక్షిణ్యగుణనిధి నమో
దేవతారాధ్య సుస్థిరకృపాభరణ! ॥ నిత్యా ॥

సంపుటం-1-కీ-25

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి.బాలకృష్ణప్రసాద్

శ్రీవారం　　　　　　　　రేకురాగం: శ్రీరాగం

భాలనేత్రానలప్రబలవిద్యుల్లతా-
　　కేలీవిహార లక్ష్మీనారసింహా　　　　　　॥పల్లవి॥

ప్రళయమారుతఘోరభస్త్రికా ఫూత్కార-
　　లలితనిశ్వాసడోలారచనయా
　　కులశైలకుంభినీకుముదహితరవిగగన-
　　చలనవిధినిపుణ నిశ్చలనారసింహా　　　　　　॥భాల॥

వివరఘనవదనదుర్విధహసననిష్ఠ్యూత-
　　లవదివ్య వరుషలాలాఘటనయా
　　వివిధజంతువ్రాతభువనమగ్నీకరణ
　　నవనవప్రియ గుణార్ణవనారసింహా　　　　　　॥భాల॥

దారుణోజ్జ్వలధగద్ధగితదంష్ట్రానలవి-
　　కారస్ఫులింగసంగక్రీడయా
　　వైరిదానవఘోరవంశభస్మీకరణ-
　　కారణ ప్రకటవేంకటనారసింహా　　　　　　॥భాల॥

సంపుటం 1-కీ-281

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి.బాలకృష్ణప్రసాద్

మోహన రేకురాగం : శంకరాభరణం

అలుకలు చెల్లవు హరి పురుషోత్తమ
నలి నిందిర నీతో నవ్వివది ॥ పల్లవి ॥

ఆదిలక్ష్మి మోహనకమలంబున
వేదమాత నిను వేసినది
ఆదెస నీపై నభయహస్తమును
సాదరమునఁ గడుఁ జాఁచినది ॥ అలు ॥

సిరి దనకన్నుల చింతామణులను
సొరి నీపై దిగఁబోసినది
వరదహస్తమున వలచెయి వట్టుక
అరుదుగ నిను మాఁటాడించినది ॥ అలు ॥

జలధికన్య తనసర్వాంగంబులఁ
బిలిచి నిన్ను నిటు పెనఁగినది
అలముక శ్రీవేంకటాధిప నిను రతి-
నెలమి నీవురఁ (రం?) బెక్కినది ॥ అలు ॥

సంపుటం-20-కీ-6

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

61

బౌళి                    రేకురాగం : నాదరామక్రియ

ఏమి సేయుదునమ్మ యిన్నియును నిటుగూడె
తామసపుఁ బ్రేమ వేదనఁ బాయనీదు ||పల్లవి||

కినిసి నే సొలసి పలికెద నంటినా యతని--
నెనయుఁదడఁబాటు నోరెత్తనీదు
చెనకి యలపార జూచెద నంటినా యతని--
కనుఁగవ జలంబు సరుగనఁ జూడనీదు ||ఏమి||

కిందుపడి కదిసి మ్రొక్కెద నంటినా యతని--
యంది (నంది) పరవశము చేయాడ నీదు
డెందంబు మఱచి యుండెద నంటినా యతనిఁ
జెందిన తలఁపు మఱచియు మఱవనీదు ||ఏమి||

తిరువేంకటేశుఁ బొందితినంటినా యతని-
దొరతనము నాగరిమ దోఁచనీదు
సిరిదొలఁకు రతుల వలసితి నంటినా యతని-
సరసంబు వేడుకలఁ జాలించనీదు ||ఏమి||

సంపుటం-5 కీ-113

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

**సావేరి** **రేకురాగం : మాళవిగౌళ**

భావించి చూడరే పడఁతులాల
చేవదేరి మహిమలు చెలఁగినట్టుండెను ॥ పల్లవి ॥

పరమపురుషునికి పచ్చకప్పురముకాఁపు
తిరుమేన నమరెను తెల్లనికాంతి
ధరలోఁ బాలజలధి తచ్చేటివేళను
మురిపెమై తుంపురులు ముంచినయట్టుండెను ॥ భావిం ॥

తవిలి యీదేవునికి తట్టుపుణుఁగుకాఁపు
నవమై మేన నమరె నల్లనికాంతి
తివిరి గోవర్ధనమెత్తిననాఁడు విండుకొని
ధ్రువమై మేఘకాంతులు తొలఁకినట్టుండెను ॥ భావిం ॥

శ్రీవేంకటేశునికి సింగారించిన సొమ్ములు
భావించ మేన నమరె బంగారుకాంతి
తావుగా నలమేల్మంగ తనవుర మెక్కఁగాను
వేవేలుసంపదలెల్లా వెలసినట్టుండెను ॥ భావిం ॥

సంపుటం-23-కీ-154

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం
స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

63

బృందావని　　　　రేకురాగం : శంకరాభరణం

తగుదువమ్మ నీ వందవుమరుతండ్రికి
మొగిఁ దచ్చినమృతము మోవి నుందిగాన　　　॥ పల్లవి ॥

కోమలి నీజవ్వనము కొలఁదివెట్టఁగరాదు
ప్రేమమున మీఁదమీఁదఁ బెరిగీఁగాన
ఆమని నీసింగార మంతఇంత యనరాదు
వేమారు నీచూపు వెల్లివిరిసీఁ గాన　　　॥ తగు ॥

తొయ్యలి నీవొరపులు తులదూఁచి చెప్పరాదు
నెయ్యపునీతురు మిదె నిక్కీఁగాన
చయ్యన నీసొబగు లిచ్చుట నియమించరాదు
అయ్యెడ నీపిఱుఁదున కలవిలేదుగాన　　　॥ తగు ॥

వనిత నీభావ మిఁక వర్ణించిపలుకరాదు
కొన నీపాదములు చిగురులుగాన
తనరునీభాగ్యము తలఁచ నలవిగాదు
ఘనుఁడు శ్రీవేంకటేశుఁ గలసితిగాన　　　॥ తగు ॥

సంపుటం-20-కీ- 205

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

హిందోళ　　　　　　　　　　రేకురాగం: పాడి

ముద్దులు మోమున ముంచఁగను
నిద్దపుఁ గూరిమి నించీని　　　　　　　　॥పల్లవి॥

మొల చిరుఘంటలు మువ్వలు గజ్జలు
ఘలఘలమనఁగాఁ గదలఁగను
ఎలనవ్వులతో నీతఁడు వచ్చి
జలజపుచేతులు చాఁచీని　　　　　　　　॥ముద్దు॥

అచ్చపుఁ గుచ్చుముత్యాల హారములు
పచ్చల చంద్రాభరణములు
తచ్చిన చేతుల తానె దైవమని
అచ్చట నిచ్చట నాడీని　　　　　　　　॥ముద్దు॥

బాలుఁడు కృష్ణుఁడు పరమపురుషుఁడు
నేలకు నింగికి నెరిఁబొడవై
చాలించి (చాల?) వేంకటాచలపతి దానై
మేలిమి సేఁతల మించీని　　　　　　　　॥ముద్దు॥

సంపుటం-5 కీ-303

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

65

## రతిపతిప్రియ రేకురాగం: సామంతం

సకల లోకేశ్వరులు సరుసఁ జేకొనువాఁడు
అకలంకముగఁ బుష్పయాగంబు ॥ పల్లవి ॥

వివిధ పుష్పములతో వేదఘోషములతో
అవల దిరువాముడియు నంగనలయాటతో
కవివందినుతులతో కమ్మఁబూజలతోడ
నవధరించీఁ బుష్పయాగంబు ॥ సక ॥

కప్పురపుటారతుల ఘనచందనముతోడ
తెప్పలధూపముల తిరువందికాపుతో
వొప్పుగఁ బణ్యారములు వొగిఁ బెక్కువగలతో
అప్పఁ డందీఁ బుష్పయాగంబు ॥ సక ॥

తగుచ(ఛ?)త్రచామరాలతాంబూలములతోడ
పగటుతో నీరీతి పదిపూజ లందుకొని
జిగిమీరెఁ జూడరే శ్రీవేంకటేశ్వరుని-
అగణితంబగు పుష్పయాగంబు ॥ సక ॥

సంపుటం-24-కీ-209

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం
స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

**మలయమారుతం** **రేకురాగం : శుద్ధవసంతం**

ఇహపరసాధన మిది యొకటే
సహజపుమురారిసంకీర్తన నొకటే ॥పల్లవి॥

భవసాగరములఁ బాపెడిది తేప
భువి నజ్ఞానముపులివాకట్టిది
జవళి నాశాపాశములకుఁ గొడువలి
నవనీతచోరునామం బొకటే ॥ఇహ॥

చింతాతిమిరములఁ జెరిచేటి సూర్యుఁడు
అంతట దరిద్రహతపు నిధానము
వింతమరణభయ వినాశమంత్రము
మంతుకు హరినామంబిది యొకటే ॥ఇహ॥

మించుదుఃఖములమృతసంజీవని
అంచలఁ బంచేంద్రియముల కంకుశము
యెంచగ శ్రీవేంకటేశుదాసులకు
బంచిన పాళ్లఁ బరగినదొకటే ॥ఇహ॥

సంపుటం - 4 - కీర్తన - 16

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

తోడి　　　　　　　　　　రేకురాగం : బౌళి

దేహినిత్యుఁడు దేహము లనిత్యాలు
యీహల నామనసా యిది మరవకుమీ　　　॥పల్లవి॥

పదిఁ బాఁతచీర మాని కొత్తచీర గట్టినట్టు
ముదిమేను మాని దేహి మొగిఁగొత్తమేను మోచు
అదనఁజంపఁగలేవు ఆయుధము లీతనిఁ
గదిసి యగ్నియు నీరు గాలియుఁ జంపఁగ లేవు　　　॥దేహి॥

యీతఁడు నరకువడఁ డీతఁ డగ్నిఁ గాలఁడు
యీతఁడు నీట మునుఁగఁ డీతడు గాలిఁ బోఁడు
చేతనుఁడై సర్వగతుండౌ చెలియించఁ డేమిటను
యీతల ననాది యీతఁడిరవు గదలఁడు　　　॥దేహి॥

చేరి కానరానివాఁడు చింతించరానివాఁడు
భారపువికారాలఁ బాసినవాఁ డీయాత్మ
ఆరయ శ్రీవేంకటేశునాధీన మీతఁడని
సారము దెలియుటే సత్యం జ్ఞానము　　　॥దేహి॥

సంపుటం-2-కీ-419

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిపదమకరందం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

క్యాసెట్ నెం. 7

# అన్నమయ్య సంకీర్తనమందారం



చంద్రకాంప్ రేకురాగం: రామక్రియ

శరణు శరణు నీకు సర్వేశ్వరా నీ
శరణాగతే దిక్కు సామజవరదా ॥పల్లవి॥

వేయిశిరసులతోడి విశ్వరూపమా
బాయట నీ పరంజ్యోతి పరబ్రహ్మమా
మ్రోయుచున్న వేదముల మోహనాంగమా
చేయి చేత అనంతపు శ్రీమూరితి ॥శరణు॥

ముగురు వేలుపులకు మూలకందమా
వొగి మునుల ఋషుల వోంకారమా
పగటు దేవతలకు ప్రాణబంధుఁడా
జగమెల్లాఁ గన్నులైన సాకారమా ॥శరణు॥

వెలయు సచ్చిదానందవినోదమా
అలరు పంచవింశతి యాత్మతత్వమా
కలిగిన దాసులకు కరుణానిధీ
చెలఁగి వరములిచ్చే శ్రీ వేంకటేశుఁడా ॥శరణు॥

సంపుటం- 15 -కీ- 219

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనమందారం

స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

మిశ్రకల్యాణి రేకురాగం: సామంతం

కోటిమన్మథాకార గోవింద కృష్ణ
పాటించి నీమహిమలే పరబ్రహ్మము ॥పల్లవి॥

ఆకాశమువంటిమేన నమరెమూర్తివిగాన
ఆకాశనదియే నీకు నభిషేకము
మేకొని నీవే నిండుమేఘవర్ణుఁడవుగాన
నీకు మేఘపుష్పాలే పన్నీరుకావు ॥కోటి॥

చంద్రుఁడు నీమనసులో జనించె నటుగాన
చంద్రికలు కప్రకాపై సరి నిండెను
ఇంద్రనీలపుగనుల యిలధరుఁడవుగాన
తంద్రలేనియీపెచూపే తట్టుపునుఁగాయను ॥కోటి॥

లక్ష్మీపతివిగాన లాగుల నీవురముపై
లక్ష్మి యలమేలుమంగే లలి నీతాళి
సూక్ష్మమై శ్రీ వేంకటేశ చుక్కలపొడవు గాఁగ
పక్ష్మనక్షత్రములే యాభరణహారములు ॥కోటి॥

సంపుటం-2-కీ-280

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనమందారం
స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

ఆరభి రేకురాగం : శుద్ధవసంతం

పరమాత్ముఁ డొక్కఁడే పరమపావనుఁడుగన
పరిపూర్ణుఁడనెడి యీభావమే చాలు ॥పల్లవి॥

హేయ మిందే దుపాదేయ మిందేది
బాయిటనే హరి సర్వపరిపూర్ణుఁడు
సేయునెడ గుణభావజీవకల్పనము లివి
రోయఁజూచినఁ దనదుకాయమే రోఁత ॥పర॥

జాతి యిందే దంత్యజాతి యిందేది
జాతులిన్నిటా నాత్మ సర్వేశుఁడు
ఆతలను అంటుముట్టనెడిభావనలెల్ల
బాఁతిపడి యెఱఁగనోపని వెలితే తనది ॥పర॥

తెలివిగలదాఁకా దెగనిమఱఁగు లివి
తెలిసినంతటిమీఁదఁ దీరు సంశయము
యిలలోన శ్రీ వేంకటేశ్వరునికరుణచే
వెలసి యీజ్ఞానంబు విడువకు మనసా ॥పర॥

సంపుటం-2-కీ-136

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనమందారం

స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

వలజి　　　　　　　　　రేకురాగం : శంకరాభరణం

ఏలవయ్య లోకమెల్ల యిట్టె రాము దీవెనచే
నీలవర్ణ హనుమంత నీవు మాకు రక్ష　　　　॥పల్లవి॥

మొదల నింద్రుఁడు నీమోమునకెల్లా రక్ష
యిదె నీశిరసునకు నినుఁడు రక్ష
కదిసి నీకన్నులకు గ్రహతారకలు రక్ష
చెదరని (నీ) మేనికెల్ల శ్రీరామరక్ష　　　　॥ఏల॥

బిరుఁదు వాలమునకు బెడిదపుశక్తి రక్ష
గరుడఁడు నీకరయుగముల రక్ష
గరిమ నీకుక్షికి కరివరదుఁడు రక్ష
సిరుల నీమహిమకు శ్రీరామరక్ష　　　　॥ఏల॥

వడి నీపాదములకు వాయుదేవుఁడు రక్ష
తొడలకు వరుణుఁడు తొడగు రక్ష
విడువని మతికిని వేదరాసులే రక్ష
చెడని నీయాయువుకు శ్రీరామరక్ష　　　　॥ఏల॥

నలువ నీగళ రక్ష నాలుక కుర్వర రక్ష
అలర నీసంధులకు హరుఁడు రక్ష
పలు నీరోమములకు బహుదేవతలు రక్ష
చెలఁగు నీచేఁతలకు శ్రీరామరక్ష　　　　॥ఏల॥

అంగపు నీతేజమున కగ్నిదేవుఁడు రక్ష
శృంగారమున కెల్లా శ్రీసతి రక్ష
మంగాంబునిధి హనుమంత నీ కేకాలము
చెంగట శ్రీ వేంకటాద్రి శ్రీరామరక్ష　　　　॥ఏల॥

సంపుటం - 4 - కీర్తన - 459

★ ★ ★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య సంకీర్తనమందారం

స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

దేశి　　　　　　రేకురాగం : ఆహిరి

ొలిచితే రక్షించే గోవిందుఁ డితఁడు
ఘులకు లక్ష్మికి మగఁ డీగోవిందుఁ డితఁడు　　॥పల్లవి॥

ోవర్ధనమెత్తినట్టిగోవిందుఁ డితఁడు
ోవేలుగొల్లెతలగోవిందుఁ డితఁడు
ోవిదుఁడై ఆలఁగాచేగోవిందుఁ డితఁడు
ఆవలఁగంసుఁజంపిన ఆగోవిందుఁ డితఁడు　　॥కొలి॥

క్రూరకాళింగమర్దనగోవిందుఁ డితఁడు
ారచక్రాయుధపుగోవిందుఁ డితఁడు
ీరి సముద్రాలు దాఁటే గోవిందుఁ డితఁడు
ఆరీతి బాలురఁ దెచ్చేయాగోవిందుఁ డితఁడు　　॥కొలి॥

కుందనపుకాశతోడిగోవిందుఁ డితఁడు
ిందుల రేపల్లె గోవిందుఁ డితఁడు
పొంది శ్రీవేంకటాద్రిపై పొసఁగఁ దిరుపతిలో
అందమై పవ్వళించిన ఆ గోవిందుఁ డితఁడు　　॥కొలి॥

సంపుటం - 4 - కీర్తన - 180

★★★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య సంకీర్తనమందారం

స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

వసంత రేకురాగం : మాళవి

ధ్రువవరదా సంస్తుతవరదా
నవమైనయార్తుని నన్నుఁ గావవే ॥పల్లవి॥

కరిరాజవరదా కాకాసురవరదా
శరణాగతవిభీషణవరదా
సిరుల వేదాలు నిన్నుఁజెప్పఁగా వినీని
మరిగి మఱఁగుచొచ్చే మమ్ముఁగావవే ॥ధ్రువ॥

అక్రూరవరదా అంబరీషవరదా
శక్రాదిదివిజనిచయవరదా
విక్రమించి యిన్నిటా నీవే ఘనమని నీకు
చక్రధర శరణంటి సరిఁగావవే ॥ధ్రువ॥

ద్రౌపదీవరదా తగ నర్జునవరదా
శ్రీపతీ ప్రహ్లాదశిశువరదా
యేపున శ్రీ వేంకటాద్రి నిటు నేను నాగురుఁడు
చూపఁగాఁగొలిచే నచ్చుగ గావవే ॥ధ్రువ॥

సంపుటం-2-కీ-73

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనమందారం

స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

హిందోళ  రేకురాగం : బౌళి

చూడరమ్మ యిదె నేఁడు సుక్కురారము
వేడుక చక్కదనాలు వేవేలైనాఁడు ॥ పల్లవి ॥

చప్పుడుతోఁ బన్నీటిమజ్జనముతో నున్నవాఁడు
అప్పుడే ఆదినారాయణునివలె
కప్పురకా పామీఁదఁ గడుఁ బూసుకొన్నవాఁడు
ముప్పిరిఁ బులుకడిగేముత్యమువలె ॥ చూడ ॥

పొసఁగ నప్పటిఁ దట్టుపుణుఁ గలఁదుకొన్నాఁడు
కసుగందని కాలమేఘమువలెను
సుసరాన మేనునిండా సొమ్ముపెట్టుకొన్నవాఁడు
పసలఁ బదారువన్నె బంగారువలెను ॥ చూడ ॥

అలమేలుమంగ నురమందు నిడుకొన్నవాఁడు
యెలమి సంపదలకు నిల్లువలెను
అలరుచు శ్రీవేంకటాద్రిమీఁద నున్నవాఁడు
తలపోసి చూడఁగ దొంతరకొండవలెను ॥ చూడ ॥

సంపుటం-17-కీ- 498

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనమందారం

స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

మోహన                    రేకురాగం : శ్రీరాగం

జడమతిరహం కర్మజంతురేకోఽహం
జడధినిలయాయ నమో సారసాక్షాయ ॥ పల్లవి ॥

పరమపురుషాయ నిజభక్తజనసులభాయ
దురితదూరాయ సింధురహితాయ
నరకాంతకాయ శ్రీనారాయణాయ తే
మురహరాయ నమో నమో నమో ॥ జడ ॥

నగసముద్ధరణాయ నందగోపసుతాయ
జగదంతరాత్మాయ సగుణాయ
మృగనరాంగాయ నిర్మితభవాండాయ ప-
న్నగరాజశయనాయ నమో నమో ॥ జడ ॥

దేవదేవేశాయ దివ్యచరితాయ బహు-
భావనాతీతాయ పరమాయ
శ్రీవేంకటేశాయ జితదైత్యనికరాయ
భూవల్లభాయ నమో పూర్ణకామాయ ॥ జడ ॥

సంపుటం-1-కీ-481

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనమందారం
స్వరకర్త & గాయకులు : జి. జానకీరమణ

సౌరాష్ట్రం రేకురాగం: సౌరాష్ట్రం

హరియవతారమె ఆతఁడితఁడు
పరమ సంకీర్తనఫలములో నిలిపె ॥పల్లవి॥

వున్నాఁడు వైకుంఠమున నున్నాఁడు యాచార్యునొద్ద
వున్నతోన్నతమహిమ నన్నమయ్య
వున్నవి సంకీర్తనలు వొట్టుక లోకములందు
పన్నిన నారదాదులు పైపైఁ బాడఁగను ॥హరి॥

చరియించు నొకవేళ సనకాదిమునులలో
హరిఁ బాడుఁ దాళ్ళపాకఅన్నమయ్య
తిరమై యాళువారల తేజము దానైయుండు
గరుడానంతముఖ్య ఘనులసంగడిని ॥హరి॥

శ్రీవేంకటాద్రిమీఁద శ్రీపతికొలువునందు
ఆవహించెఁ దాళ్ళపాక అన్నమయ్య
దేవతలు మునులును దేవుఁడని జయవెట్టఁ
గోవిదుఁడై తిరిగాడీఁ గోనేటిదండను ॥హరి॥

సంపుటం - 4 - కీర్తన - 192

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

తోడి రేకురాగం: బౌళి

పరమ సుజ్ఞానులకు ప్రపన్నులకు
మరుగురుని మీఁదట మనసుండవలదా ॥పల్లవి॥

ఆఁకలిగొన్నవానికి నన్నముపై నుండినట్టు
యేఁకట వుండవలదా యీశ్వరునిపై
కాఁకల విటులచూపు కాంతలపై నుండినట్టు
తేఁకువ నుండవలదా దేవునిమీఁదటను ॥పరమ॥

పసిబిడ్డలకు నాస పాలచంటిపై నున్నట్లు
కొసరే భక్తి వలదా గోవిందునిపై
వెసఁదెరువరి తమి విడిదలపై నున్నట్టు
వసియించ వలదా శ్రీ వల్లభుమీఁదను ॥పరమ॥

నెప్పున ధనవంతుఁడు నిధి గాచియుండినట్టు
తప్పక శ్రీ వేంకటేశుఁ దగులవద్దా
అప్పసమైన భ్రమ ఆలజాలాలకున్నట్టు
యిప్పుడే వుండవలదా యీతని మీఁదనూ ॥పరమ॥

సంపుటం-15-కీ-46

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని
స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

ఆఠాణా　　　　　　　　　రేకురాగం: దేసాళం

ఈతఁడే ముక్తిదోవ యీతఁడే మాయాచార్యుఁ
డీతఁడు గలుగఁబట్టి ఇందరు బదికిరి　　　॥ పల్లవి ॥

అదివో తాళ్లపాక అన్నమాచార్యులు
యిదె వీఁడె శ్రీవేంకటేశునెదుట
వెదవెట్టి లోకములో వేదములన్నియు మంచి-
పదములుసేసి పాడి పావనముసేసెను　　　॥ ఈతఁ ॥

అలరుచుఁ దాళ్లపాక అన్నమాచార్యులు
నిలిచి శ్రీవేంకటనిధియే తానై
కలిదోషములు వాప ఘనపురాణములెల్ల
పలుకుల నించి నించి పాడినాఁడు హరిని　　　॥ ఈతఁ ॥

అంగవించెఁ దాళ్లపాక అన్నమాచార్యులు
బంగారు శ్రీవేంకటేశుపాదములందు
రంగుమీర శ్రీవేంకటరమణుని యలమేలు-
మంగను యిద్దరిఁ బాడిఁమమ్ము గరుణించెను　　　॥ఈతఁ॥

సంపుటం-3-కీ- 183

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిపదనందిని
స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

హిందోళం                రేకురాగం : హిందోళం

పాలు దాగె వెన్న దినె బానల పెరుగు జుఱ్ఱె
సోలి కాఁగులనేతులు చూరలాడె నమ్మా ॥పల్లవి॥

చిన్నవాని ఆరడి సేసినట్లు వుండుఁగాని
యెన్నెన్ని పోకిళ్లఁ బొయ్యీ యీకృష్ణుఁడు
కన్నెలు ముద్దాడఁ బోతే గంటి సేసి మోవు లెల్ల
తన్నుఁ గానట్టున్నాఁడు దయ్యపువాఁడమ్మా ॥పాలు॥

తగినపసిబిడ్డనిఁ దతిగొన్న ట్టుండుఁ గాని
యెగసక్కే లెన్ని నేర్చె యీ గోవిందుఁడు
మగువ లెత్తుకొంటేను మరి గోళ్లు వెట్టి తానె
తగవులు చెప్పేఁ గతలకారోయమ్మా ॥పాలు॥

పలుదూరులు బాలునిపైఁ జెప్పినట్టుండుఁ గాని
కలికివాఁడమ్మ శ్రీ వెంకటనాథుఁడు
చెలులు కాఁగిలించితే సిగ్గు వీడఁ గూడి కూడి
వలపించినాఁడు యెటువంటివాఁ డోయమ్మా ॥పాలు॥

సంపుటం-10-2-కీ-87

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

**ముఖారి** రేకురాగం : ముఖారి

గోవిందాదినామోచ్చారణ కొల్లలు దొరకెను మనకిపుడు
ఆవలనీవల నోరఁ గుమ్మలుగ నాడుద మీతనిఁ బాడుదుము
॥పల్లవి॥

సత్యము సత్యము సకలసురలలో
నిత్యుఁడు శ్రీహరి నిర్మలుఁడు
ప్రత్యక్షమిదే ప్రాణులలోపల
అత్యంతము శరణనరో యితని ॥ గోవిం ॥

చాటెడి చాటెడి సకలవేదములు
పాటించినహరి పరమమని
కూటస్థుఁ డితఁడు గోపవధూపతి
కోటికి యీతనిఁ గొలువరో జనులు ॥ గోవిం ॥

నిలుచున్నాఁ డిదె నేఁడును నెదుటను
కలిగిన శ్రీవేంకటవిభుఁడు
వలసినవారికి వరదుఁ డీతఁడు
కలఁడు గలఁ డితనిఁ గని మనరో ॥ గోవిం ॥

సంపుటం-3-కీ- 332

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని
స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్
గాయకులు : పి.యస్. రంగనాథ్

భాగేశ్వరి　　　　　　　రేకురాగం : భూపాళం

ఏమి చిత్రం బేమి మహిమలు యేమి నీ మాయావినోదము
వామనాచ్యుత నిన్నుఁ దెలియఁగ వసుధలో మాతరములా ॥పల్లవి॥

సకలలోకనివాసనాయక శౌరి మురహర నరహరీ
ప్రకటమాయెను నీ గుణంబులు పాలముచ్చ వటంచును
వికటముగ నినుఁగన్నతల్లి వేల నీ వదనంబు మీఁటిన
అకట హా యని నోరు దెరచిన యందు లోకము లుండెను ॥ఏమి॥

శ్రీసతీపతి దైత్యదానవశిక్ష కామర రక్షక
రాసి కెక్కెను బండిరొప్పిన రవ్వలా నీ సేఁతలు
మోసమున నర్జునుఁడు నీలో ముందు గానక మాటలాడిన
వాసవార్చిత విశ్వరూపము వసుధఁజూపితి వవుదువు ॥ఏమి॥

నమో నమో శ్రీ వేంకటేశ్వర నారదప్రియ భక్తవత్సల
విమలమగు నీ దాసు లిదె నీ విద్య లెల్లాఁ జూచిరి
సుముఖులై కరి శబరి బలియును శుకధ్రువాదులు నిన్నుఁ గొలువఁగ
సమత వున్నత పదము లొసఁగితి సర్వమిందునుఁ గంటిమి ॥ఏమి॥

సంపుటం - 15 - కీ - 216

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

మోహన　　　　　　　　రేకురాగం: ధన్నాసి

గోవింద నందనందన గోపాల కృష్ణ నీ
భావము మాకుఁ జిక్కె గోపాలకృష్ణ　　　　॥ పల్లవి ॥

కొంగువట్టే వదేమోయి గోపాలకృష్ణ మా
పంగెన కోపుదువా గోపాలకృష్ణ
గొంగతనాల నవ్వేవు గోపాలకృష్ణ
బంగారుకాశతోడి గోపాలకృష్ణ　　　　॥ గోవింద ॥

కొమ్మల చీర లంటిన గోపాలకృష్ణ
పమ్మి నిన్ను.దిట్టము గోపాలకృష్ణ
కుమ్మరించే వేల సిగ్గు గోపాలకృష్ణ
బమ్మెర పో కిందుల గోపాలకృష్ణ　　　　॥ గోవింద ॥

కొసరకు మంత నీవు గోపాలకృష్ణ నీ
పస నే నెఱుఁగనా గోపాలకృష్ణ
పొసఁగ శ్రీవేంకటాద్రిఁ బొందితి నిన్ను
పసి మెక్కె మొగము గోపాలకృష్ణ　　　　॥ గోవింద ॥

సంపుటం-17-కీ-233

***

క్యాసెట్ పేరు　: అన్నమయ్యహరిపదనందిని

స్వరకర్త　: పి. దుర్గాప్రసాద్

గాయకులు　: పి.యస్. రంగనాథ్

యమన్ కల్యాణ్ రేకురాగం: పాళంగవాఁట

మాయదారిచేఁత లింకా మానవయ్యా
ఆయము మోచినదే ఆనతియ్యవయ్యా ॥పల్లవి॥

సిగ్గులు నీమీఁద వేసి చింతఁ బొరలి చెలి
యెగ్గుదీర మాఁటుమందు యేదయ్యా
నిగ్గుదేరి విరహము నీకుఁగానె యింతసేసె
దగ్గరి యింతిఁ గావఁగ తతి యేదయ్యా ॥మాయ॥

పాయము నీ కొప్పగించి పవ్వళించినది చెలి
చాయల మేలుకొలుప సందేదయ్యా
మోయఁగలనింద లెల్లా మోఁచెను నీమీఁదనె
యీయింతిమీఁదికరుణ కిఁక వేళేదయ్యా ॥మాయ॥

గక్కన నిన్నుఁ జూచి కాఁగిలించుకొనెఁ జెలి
మక్కువ నీ కిఁక మీఁదిమాట యేదయ్యా
తక్కక శ్రీ వేంకటేశ తతి నింతిఁ గూడితివి
మొక్కినమీలోలోనిముచ్చట లేవయ్యా ॥మాయ॥

సంపుటం- 16 -కీ- 369

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

## రాగేశ్వరి　　　　రేకురాగం: దేశి

వలపారగించవమ్మ వనిత నీ-
యలుక చిత్తమున కాకఁలి వేసినది　　॥పల్లవి॥

అడియాసలనె పక్వమైన సోయగపు-
వెడయలుకల మంచి వేఁడి వేఁడి రుచులు
ఎడసేసి తాలిమి నెడయించి పైపైనె
పొడమిన తమకంపు బోనము వెట్టినది　　॥వల॥

ఆమంచి మధురంపు అధరామృతముల
వేమారుఁ దావులు చల్లు వెన్నెలబయటను
కోమలపుఁ దరితీపు కోరికఁ గుమ్మరించి
భామకు పూఁబానుపు పళ్ళెము వెట్టినది　　॥వల॥

కన్నుల కాంక్షలనెడి కళవళములు దీరె
సన్నపు నవ్వులనెడి చనవగ్గలించెను
అన్నువపు మరపు నీ కంతనింతఁ గలిగె నేఁ-
డిన్నియును దిరువేంకటేశుని మన్ననలు.　　॥వల॥

సంపుటం-5 కీ-25

***

క్యాసెట్ పేరు　: అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త & గాయకులు : పి.ఎస్. రంగనాథ్

కాపి　　　　　　　　　　రేకురాగం : ఆహిరి

మా యింటికి రావోయి మాధవా, నీ
మాయలెల్లాఁ గంటి మిదె మాధవా　　　　॥పల్లవి॥

మచ్చు చల్లేవు వలపు మాధవా నేను
మచ్చిక లెల్లాఁ జేసితి మాధవా
మచ్చెము నీపై నిదె మాధవా యింక
మచ్చరపు చూపు నలో మాధవా　　　　॥మాయిం॥

మఱుఁగేల యింక నీకు మాధవా
మఱి నాకు దక్కితివి మాధవా
మఱచేవానిచేఁతలు మాధవా మాతో
మఱచు మాటే మనేవు మాధవా　　　　॥మాయిం॥

మట్టులేని శ్రీవేంకట మాధవా కట్టు
మట్టుతో మమ్ముఁ గూడితి మాధవా
మట్టేవు మా కాళ్లప్పటి మాధవా
మట్టె లియ్యఁ గద వోయి మాధవా　　　　॥మాయిం॥

సంపుటం-15-కీ-236

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిపదనందిని
స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

మాళవిగౌళ రేకురాగం: శ్రీరాగం

హరియవతార మీతఁడు అన్నమయ్య
అరయ మాగురుఁడీత ఁడన్నమయ్య ॥పల్లవి॥

వైకుంఠనాథుని వద్ద వడిఁ బాడుచున్నవాఁడు
ఆకరమై తాళ్ళపాక అన్నమయ్య
ఆకశపువిష్ణుపాదమందు నిత్యమై వున్నవాఁడు
ఆకడీకడఁ దాళ్ళపాక అన్నమయ్య ॥హరి॥

క్షీరాబ్ధిశాయి నిట్టే సేవింపుచునున్నవాఁడు
ఆరితేరి తాళ్ళపాక అన్నమయ్య
ధీరుఁడై సూర్యమండలతేజమువద్ద నున్నవాఁడు
ఆరీతుల ఁదాళ్ళపాక అన్నమయ్య ॥హరి॥

యీవల సంసారలీల యిందిరేశుతో నున్నవాఁడు
ఆవటించి తాళ్ళపాక అన్నమయ్య
భావింప శ్రీవేంకటేశుపాదములందె వున్నవాఁడు
ఆ (హా?)వభావమై తాళ్ళపాక అన్నమయ్య ॥హరి॥

సంపుటం-2-కీ-100

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త : శోభారాజు

గాయకులు : పి.యస్. రంగనాథ్

మధ్యమావతి రేకురాగం : శ్రీరాగం

భంగారుమేడలలోన పరమాత్ముఁడు వాఁడే
సింగారాలు మీఁదమీఁద సేయరే చెలులు ॥ పల్లవి ॥

తట్టుపుణుఁగుల నూనె తగ నిండా నంటుకొని
గట్టిగాఁ గస్తూరి యట కలివెట్టి
మట్టులేనిపన్నీట మజ్జనమాడె నిదె
వెట్టదీర నిందరును విసరరే చెలులు ॥ బంగా ॥

కప్పురపుగందవొడి కడు నిట్టె మెత్తుఁకొని
కొప్పు దువ్వి ముడిచెను గొజ్జంగలెల్లా
తెప్పలుగా నించుకొనె తిరుమేన సొమ్ములెల్లా
దప్పిదేర విడెమీరే తలకొని చెలులు ॥ బంగా ॥

అలమేలుమంగ నురమందు నిట్టె నించుకొని
తులసిదండలు మోఁచె నిలువునను
చెలరేఁగి యారగించె శ్రీవేంకటేశ్వరుఁడు
కొలువున్నాఁడు మోహాలు గుప్పరే చెలులు ॥ బంగా ॥

సంపుటం-23-కీ-330

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిపదనందిని

స్వరకర్త & గాయకులు : పి.యస్. రంగనాథ్

క్యాసెట్ నెం. 9

అన్నమయ్య హరిసంకీర్తనమురళి



బౌళి | రేకురాగం: బౌళి

నిండుమనసే నీపూజ
అండఁ గోరకుండు టదియు నీపూజ ॥ పల్లవి ॥

యిందు హరి గలఁ డందు లేఁడనేటి-
నిందకుఁ బాయుటే నీపూజ
కొందరు చుట్టాలు కొందరు పగనే-
అందదుకు మాను టదియే నీపూజ ॥ నిండు ॥

తిట్టులు గొన్నని దీవెన గొంతని
నెట్టుకోనిదే నీపూజ
పెట్టినబంగారుపెంకును నినుమును
అట్టే సరి యనుటదియు నీపూజ ॥ నిండు ॥

సర్వము నీవని స్వతంత్రముడిగి
నిర్వహించుటే నీపూజ
పర్వి శ్రీవేంకటపతి నీదాసుల-
పూర్వమనియెడిబుద్ధి నీపూజ ॥ నిండు ॥

సంపుటం-3-కీ-320

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనమురళి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

శంకరాభరణం రేకురాగం : శంకరాభరణం

అది నే నెఱఁగనా అంతలో భ్రమతుఁగాక
మదనజనక నాకు మంచిబుద్ధి యియ్యవే ॥పల్లవి॥

యెంత లోకానుభవము అంతయు వ్రిథా నష్టి
కొంతైనా బ్రహ్మాచింత కోటిలాభము
వింతైన జనులతోడి వినోదము నిష్ఫలము
చెంత సజ్జనసంగతి చేరినయాదాయము ॥అది॥

నానాదేశవార్తలు నడుమఁ జింతామూలము
పూనినపురాణగోష్ఠి పుణ్యమూలము
ఆనినకృషి వాణిజ్యాలన్నియుఁ దీరనివెట్టి
మాననియాచార మాత్మకుఁ బడ్డపాటు ॥అది॥

పలుచుట్టరికములు బట్టబయలుతగుళ్లు
చెలఁగునాచార్యసేవ జీవన్ముక్తి
బలిమి శ్రీ వేంకటేశ పరగ రెండువిధాలు
నిలుకడయినవాఁడవు నీవే యిన్నిటికి ॥అది॥

సంపుటం-2-కీ-185

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనమురళి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

రామక్రియ రేకురాగం : రామక్రియ

సేయనివాఁడెవ్వఁడు చేరి చిల్లరదోషాలు
యేయెడ జీవులజాడ లీశ్వరకల్పితమే ॥పల్లవి॥

దేవునినమ్మినయట్టి దేహియట యాతనికి
యీవల నెంతటిపాప మేమిసేసును
భావించి యన్నినేరాలు పరిహరించు నతఁడే
ఆవటించుసూర్యునికి నంధకార మెదురా ॥సేయ॥

పూజింపించుకొనేవాఁడు భువనరక్షకుఁడట
తేజముతో దురితాలు తెంచఁగలేఁడా
రాజు సేసినయాజ్ఞ రాజుకంటే నెక్కుడా
వోజతో వజ్రాయుధాన కోపునా పర్వతాలు ॥సేయ॥

చేతనాత్మకుఁడట శ్రీ వేంకటేశ్వరుఁడు
జాతిలేనిజీవునికి స్వతంత్ర మేది
కాతరపు జన్మానకుఁ గార్యకారణ మేది
యేతున గరుడనికి నెదురా పాములు ॥సేయ॥

సంపుటం- 2-కీ- 72

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనమురళి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

వాటి　　　　　　　　　　రేకురాగం: వాట

విష్ణుఁ డొక్కఁడే విశ్వాత్మకుఁడు
వైష్ణవమే సర్వంబును　　　　　　॥పల్లవి॥

పరమేష్ఠి సేయు బ్రహ్మాండసృష్టియు
హరునిలోని సంహారశక్తి
పరగఁగ నింద్రునిపరిపాలనమును
అరసిచూడ శ్రీహరిమహిమ　　　　　　॥విష్ణుఁ॥

యిల ఁబంచభూతములలో గుణములు
అల నవగ్రహవిహారములు
తలకొను కాలత్రయధర్మంబును
అలరఁగ నారాయణుని మహిమలే　　　　　　॥విష్ణుఁ॥

అంతటఁ గలమాయావిలాసములు
పొంతఁ బరమపదభోగములు
మంతుకునెక్కి నమరిసమస్తమును
యింతయు శ్రీ వేంకటేశుమహిమలే　　　　　　॥విష్ణుఁ॥

సంపుటం-2-కీ-345

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిసంకీర్తనమురళి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

గుజ్జరి రేకురాగం : గుజ్జరి

పాపము చేరువ ప్రాణునికి
యేపునఁ బుణ్యం బేదోకాని ॥పల్లవి॥

ముక్కున నున్నది ముంగోపం బిది
యెక్కువ శాంతం బిందున్నదో
చిక్కని యాసలు చేతిలో నున్నవి
గక్కున విరతే కానము గాని ॥పాపము॥

కన్నుల నున్నది కామాంధకారము
యెన్నిక విజ్ఞాన మెందున్నదో
వున్నది నాలుక నూరక దైన్యము
యిన్నిట ధైర్యం బెఱుఁగము గాని ॥పాపము॥

అవిగో తనువున ననాచారములు
యివల సద్ధర్మం బెందున్నదో
వివర మొసఁగి శ్రీ వేంకటేశ నా
భవ మీడేర్చఁగ బ్రదికితిఁ గాని ॥పాపము॥

సంపుటం– 15–కీ–50

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనమురళి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

భైరవి　　　　　　　రేకురాగం : భైరవి

ఎంతపుణ్యమో యిటు మాకుఁ గలిగె
చెంతనే నీకృప సిద్ధించఁబోలు ॥పల్లవి॥

శ్రీపతి మీకథ చెవులను వింటిమి
పాపము లణఁగెను భయ ముడిగె
తీపుగఁ దులసితీర్థము గొంటిమి
శాపము దీరెను సఫలంబాయ ॥ఎంత॥

గోవింద మిమ్ముఁ గనుఁగొంటి మిప్పుడే
పావనమైతిమి బ్రతికితిమి
తావుల మీపాదములకు మొక్కితి
వేవేలుఁ గలిగెను వేడుకలాయ ॥ఎంత ॥

శ్రీవేంకటేశ్వర సేవించితి మిము
ధావతి దీరెను తనిసితిమి
వావిరి ముమ్మారు వలగొని వచ్చితి
నీవారమైతిమి నిలిచితి మిపుడు ॥ఎంత॥

సంపుటం-2-కీ-322

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనమురళి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

క్యాసెట్ నెం. 10

అన్నమయ్య హరిసంకీర్తనవేణువు



బేగడ రేకురాగం : సామంతం

సతతం శ్రీశం
హితం పరాత్పర మీడే ॥పల్లవి॥

గదాధరం మేఘగంభీరని-
నదం పరమోన్నతశుభదం
మృదుతరగమనం మేదినీధరం
హృదయనిలయ మహ మీడే ॥సత॥

నందకధరం జనార్దనం గో-
విందం చారుముకుందం
నందగోపవరనందనకందం
యిందురవినయన మీడే ॥సత॥

గరుడగమన మురగశయన మధికం
పరమపదేశం పావనం
తిరువేంకటగిరిదేవ మతులం మ-
హిరమణం స్థిర మీడే ॥సత॥

సంపుటం 1-కీ-165

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తన వేణువు
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

నాగవరాళి | రేకురాగం : నాగవరాళి

వెగ్గల మింతా వృథా వృథా
తగ్గి పరులతో దైన్యములేలా ॥పల్లవి॥

పెంచఁగఁబెంచఁగఁ బెరగీ నాసలు
తుంచఁగఁదుంచఁగఁ దొలఁగు నవి
కంచముకూడును కట్టినకోకయు
వంచనమేనికి వలసినదింతే ॥వెగ్గ॥

తడవఁగఁదడవఁగఁ దగిలీబంధము
విడువఁగఁ విడువఁగ వీడునవి (ది?)
గుడిశలోన నొకకుక్కిమంచమున
వొడలు సగమునను వుండెడిదింతే ॥వెగ్గ॥

మరవఁగమరవఁగ మాయలే యింతా
మురహరుఁదలచితే మోక్షము
నిరతి శ్రీవేంకటనిలయుఁడే కాయపు-
గరిమెల నిలిచిన కాణా చింతే ॥వెగ్గ॥

సంపుటం - 4 - కీర్తన - 242

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తన వేణువు

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

**లీతిగౌళ** **రేకురాగం : రీతిగౌళ**

రచ్చలు సేయక రావయ్యా
యిచ్చ యెఱఁగ నిది యేలయ్యా ॥పల్లవి॥

జంకెనచూపులు సరసపుమాఁటలు
లంకెలఁ బెట్టీ లలితాంగి
మంకులవొట్లు మాయలఅలుకలు
యింకా నీపెతో నేలయ్యా ॥రచ్చ॥

దొంతులయాసలు దోమటిబాసలు
సంతము సేసీ జవరాలు
పంతపు బిగువులు పాయపుమదములు
యెంతకెంత మరి యేలయ్యా ॥రచ్చ॥

చనవులసవిగెలు చాయలసన్నలు
పెనపులఁ బెట్టీ ప్రియురాలు
యెనసితి శ్రీ వేంకటేశ యీపె నిదె
యినుమడిపరవశ మేలయ్యా ॥రచ్చ॥

సంపుటం– 16 –కీ– 38

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తన వేణువు
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

గౌళ　　　　　　　　　　రేకురాగం: బౌళి

ఎన్నఁడుఁ దీరవు యీపనులు
పన్నిన నీమాయ బహుళంబాయ　　　॥ పల్లవి ॥

పెక్కుమతంబులపెద్దలు నడచిరి
వొక్కసమ్మతై వొడఁబడరు
పెక్కుదేవతలు పేరువాడెదరు
తక్కక ఘనులము తామేయనుచు　　　॥ ఎన్నఁ ॥

పలికెటిచదువులు బహుమార్గంబులు
కలసి యేక వాక్యత గాదు
చల వాదంబులు జనులును మానరు
పలుతర్కంబులె పచరించేరు　　　॥ ఎన్నఁ ॥

శరణాగతులకు శ్రీవేంకటేశ్వర
తిరముగ నీవే తీర్చితివి
పరమవైష్ణవులు పట్టిరి వ్రతము
యిరవుగ నాచార్యు లెరుఁగుదురు　　　॥ ఎన్నఁ ॥

సంపుటం-3-కీ- 348

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య హరిసంకీర్తన వేణువు

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

బిలహరి　　　　రేకురాగం : శుద్ధవసంతం

పురుషోత్తముఁడ నీవు పురుషాధముఁడ నేను
ధరలో నాయందు మంచితన మేది　　॥పల్లవి॥

అనంతాపరాధములు అటు నేము సేసేవి
అనంతమయినదయ అది నీది
నిను నెఱఁగకుండేటినీచుగుణము నాది
నను నెడయకుండేగుణము నీది　　॥పురు॥

సకలయాచకమే సరుస నాకుఁ బని
సకలరక్షకత్వము సరి నీపని
ప్రకటించి నిన్ను దూరేపలుకే నా కెప్పుడూను
వెకలివై ననుఁగాచేవిధము నీది　　॥పురు॥

నేర మింతయును నాది నేరు పింతయును నీది
సారెకు నజ్ఞాని నేను జ్ఞానివి నీవు
యీరీతి శ్రీ వేంకటేశ యిట్టే నన్ను నేలితివి
ధారుణిలో నిండెను ప్రతాపము నీది　　॥పురు॥

సంపుటం–2–కీ–5

★★★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య హరిసంకీర్తన వేణువు
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

మలహరి రేకురాగం : మలహరి

అతిసులభం బిది యందరిపాలికి
గతియిది శ్రీపతికైంకర్యంబు ॥పల్లవి॥

పాలసముద్రము బలిమిఁ దచ్చికొని-
రాలరిదేవత లమృతమును
నాలుక నిదె హరినామపుటమృతము
యేల కానరో యిహపరసుఖము ॥అతి॥

అదరి బాఁతిపడి యవని దేవతలు
బడివాయరు యజ్ఞ భాగాలకు
విడువక చేతిలో విష్ణుప్రసాదము
కడిగడియైనది కానరుగాని ॥అతి॥

యెక్కుదురు దిగుదు రేడులోకములు
పక్కనఁ దపముల బడలుచును
చిక్కినాఁడు మతి శ్రీ వేంకటేశ్వరుఁ
డిక్కడితుదిపద మెఱఁగరుగాని ॥అతి॥

సంపుటం-2-కీ-10

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తన వేణువు

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

దర్బారికానడ రేకురాగం: బౌళిరామక్రియ

నేరుతువయ్యా నేరుపులు
పోరచిపొందులె భోగములు ॥ పల్లవి ॥

నలుగడ సెలవుల నవ్వు లివి
వలచినసతులకు వాడికలు
తలఁచినయప్పుడె తగులములు
పెలుచగునీతో పెనఁగులాటలు ॥ నేరు ॥

పరమైననీపలుకు లివి
మరిగినవారికి మర్మములు
దొరకినయప్పుడె దోమటులు
పరగ నిండుకొనుపలు చూపరలు(?) ॥ నేరు ॥

వీడెపునీమోవివిందు లివి
కూడినమాకును కోరికలు
యీడుగ శ్రీవేంకటేశ్వరుఁడా
వేడుకరతు లివి వెల్లావిరులు ॥ నేరు ॥

సంపుటం-18-కీ-573

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తన వేణువు

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

క్యాసెట్ నెం. 11

అన్నమయ్య హరిసంకీర్తనవంశి



వాటికురంజి　　　　　　　　　　　రేకురాగం : గౌళ

ఊరకే దొరకునా వున్నతోన్నతసుఖము
సారంబు దెలిసికా జయము చేకొనుట　　　　॥పల్లవి॥

తలపులోపలిచింత దాఁటినప్పుడుగదా
అలరి దైవంబు ప్రత్యక్షమౌట
కలుషంపుదుర్మదము గడచినప్పుడుగదా
తలకొన్న మోక్షంబు తనకుఁ జేపడుట　　　　॥ఊర॥

కర్మంబుకసటు వోఁగడిగినప్పుడుగదా
నిర్మలజ్ఞానంబు నెరవేరుట
మర్మంబు శ్రీహరి నీమఱఁగుచొచ్చినఁగదా
కూర్మిఁ దనజన్మ మెక్కుడు కెక్కుడౌట　　　　॥ఊర॥

తనశాంత మాత్మలోఁ దగిలినప్పుడుగదా
పనిగొన్న తన చదువు ఫలియించుట
యెనలేని శ్రీవేంకటేశ్వరునిదాస్యంబు
తనకు నబ్బినఁగదా దరిచేరి మనుట　　　　॥ఊర॥

సంపుటం-2-కీ-104

★★★

క్యాసెట్ పేరు　　　　: అన్నమయ్య హరిసంకీర్తనవంశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

### బౌళిరామక్రియ      రేకురాగం : బౌళిరామక్రియ

నే నొక్కఁడ లేకుండితే నీకృపకుఁ బాత్ర మేది
పూని నావల్లనే కీర్తిఁబొందేవు నీవు ॥ పల్లవి ॥

అతిమూఢులలోన నగ్రేసరుఁడ నేను
ప్రతిలేనిఘనగర్వపర్వతమను
తతిఁ బంచేంద్రియములధనవంతుఁడను నేను
వెతకి నావంటి వాని విడువఁగఁ జెల్లునా ॥ నేనొ ॥

మహిలో సంసారపుసామ్రాజ్యమేలేవాఁడ నేను
యిహమునఁ గర్మవహికెక్కితి నేను
బహుయోనికూపసంపదఁ దేలేవాఁడ నేను
వహించుక నావంటివానిఁ దేనోపేవా ॥ నేనొ ॥

భావించి నావంటినీచుఁ బట్టి కాచినప్పుడుగా
యేవంక నీకీర్తి గడునెంతురు భువి
నావల్ల నీకుఁ బుణ్యము నీవల్ల నే బ్రదుకుదు
శ్రీవేంకటేశుఁడ యింత చేరెఁ జుమ్మీ మేలు ॥ నేనొ ॥

సంపుటం-3-కీ-48

* * *

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనవంశి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

వీణాంజలి　　　　రేకురాగం : గుండక్రియ

తెలియఁ జీఁకటికి దీపమెత్తక పెద్ద-
వెలుఁగులోపలికి వెలుఁగేలా　　　　॥పల్లవి॥

అరయ నాపన్నుని కభయ మీవలెఁగాక
ఇరవైనసుఖిఁ గావనేలా
వఱత బోయెడివాని వడిఁ దీయవలెఁగాక
దరివానిఁ దివియంగఁ దానేలా　　　　॥తెలి॥

ఘనకర్మారంభునికట్లు విడవలెఁగాక
యెనసి ముక్తునిఁ గావనేలా
అనయము దుర్బలుని కన్నమిడవలెఁగాక
తనిసినవానికిఁ దానేలా　　　　॥తెలి॥

మితిలేనిపాపకర్మికిఁ దా వలెఁగాక
హితవెలుఁగుపుణ్యుని కేలా
ధృతిహీనుఁ గృప జూచి తిరువేంకటేశ్వరుఁడు
తతిఁ గావకుండినఁ దానేలా　　　　॥తెలి॥

సంపుటం 1-కీ-18

★★★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య హరిసంకీర్తనవంశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

**గుండక్రియ** రేకురాగం: గుండక్రియ

కడుపెంత తాఁ గుడుచుకుడుపెంత దీనికై
పడనిపాట్లనెల్లఁ బడి పొరలనేలా ॥ పల్లవి ॥

పరులమనసునకు నాపదలు గలుగఁగఁజేయఁ
బరితాపకరమైనబ్రదుకేలా
సొరిది నితరులమేలు చూచి సైఁపఁగలేక
తిరుగుచుండేటికష్టదేహ మిది యేలా ॥ కడు ॥

యెదిరి కెప్పుడుఁ జేయుహితమెల్లఁ దనదనుచు
చదివిచెప్పనియట్టిచదువేలా
పొదిగొన్న యాసలోఁ బుంగుడై సతతంబు
సదమదంబై పడయుచవులు దనకేలా ॥ కడు ॥

శ్రీవేంకటేశ్వరుని సేవారతికిఁగాక
జీవనభ్రాంతిఁబడుసిరులేలా
దేవోత్తముని నాత్మఁ దెలియనొల్లక పెక్కు-
త్రోవ లేఁగినదేహిదొరతనం బేలా ॥ కడు ॥

సంపుటం-1-కీ-302

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనవంశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

ఆరభి                                    రేకురాగం: దేవగాంధారి

ఇతరదేవతల కిది గలదా
ప్రతి వేరీ నీప్రభావమునకు            ॥ పల్లవి ॥

రతిరాజజనక రవిచంద్రనయన
అతిశయశ్రీవత్సాంకుఁడవు
పతగేంద్రగమన పద్మాసతీపతి
మతి నినుఁ దలఁచిన మనోహరము            ॥ ఇత ॥

ఘనకిరీటధర కనకాంబర పా-
వన క్షీరాంబుధివాసుఁడవు
వనజచక్రధర వసుధావల్లభ
నినుఁ బేరుకొనిన నిర్మలము            ॥ ఇత ॥

దేవపితామహ త్రివిక్రమ హరి
జీవాంతరాత్మక చిన్మయుఁడా
శ్రీవేంకటేశ్వర శ్రీకర గుణనిధి
నీవార మనుటే నిజసుఖము            ॥ ఇత ॥

సంపుటం-3-కీ-44

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనవంశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

సురటి రేకురాగం : శుద్ధవసంతం

దురితదేహులే తొల్లియును శ్రీ-
హరి భజించి నిత్యాధికులైరి ॥పల్లవి ॥

అనంతకోటి మహామునులు ఈ-
సనకాదులు నిశ్చలయశులు
ఇనశశినయనుని నితనిని మును
గని భజించి గతకల్మషులైరి ॥ దురి ॥

అతిశయమతులు మహామహులు సుఖ-
రతివిముఖులును చిరంతనులు
హితవిచారమతి నితనిని సం-
తతమును భజించి ధన్యులైరి ॥ దురి ॥

దేవతాధిపులు దివ్యులును కడుఁ-
బావనులును తగఁ బరహితులు
యీ వేంకటపతి నితనిని
సేవించి సుఖాంచితమతులైరి ॥ దురి ॥

సంపుటం 1-కీ-21

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనవంశి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

క్యాసెట్ నెం. 12

అన్నమయ్య హరిసంకీర్తనధుని



వసంత రేకురాగం : లలిత

ఇహమేకాని యిఁక బరమేకాని
బహళమై హరి నీపై భక్తే చాలు ॥పల్లవి॥

యెందు జనించిన నేమి యెచ్చోట నున్న నేమి
కందువ నీదాస్యము గలిగితేఁ జాలు
అంది స్వర్గమేకాని అలనరకమేకాని
అందపునీనామము నాకబ్బుటేచాలు ॥ఇహ॥

దొరయైనఁజాలుఁ గడుఁ దుచ్ఛపుబంటైనఁజాలు
కరఁగి నిన్నుఁదలఁచఁ గలితే ఁజాలు
పరులుమెచ్చినమేలు పమ్మి దూషించినమేలు
హరి నీసేవాపరుఁడౌటే చాలు ॥ఇహ॥

యిలఁ జదువులు రానీ యిటు రాక మాననీ
తలఁపు నీపాదముల తగులేచాలు
యెలిమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
చలపట్టి నాకు నీశరణమే చాలు ॥ఇహ॥

సంపుటం- 2 -కీ- 131

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనధుని
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

శ్రీరాగం　　　　　　రేకురాగం : శ్రీరాగం

అన్నియును నతనికృత్యములే
　ఎన్నియైనా నవు నతఁ డేమిసేసినను　　　॥ పల్లవి ॥

అణురేణుపరిపూర్ణుఁ డవలిమోమైతేను
　అణువౌను కమలభవాండమైన
　ఫణిశయనునికృపాపరిపూర్ణ మైతే
　తృణమైన మేరువౌ స్థిరముగా నపుడే　　　॥ అన్ని ॥

పురుషోత్తమునిభక్తి పొరపొచ్చ మైతే
　ఎరవులౌ నిజసిరులు ఎన్నైనను
　హరిమీఁదిచింత పాయక నిజంబైతే
　నిరతిఁ బట్టినవెల్లా నిధానములే　　　॥ అన్ని ॥

మదనగురునిసేవ మదికి వెగటైతేను
　పదివేలుపుణ్యములు పాపంబులే
　పదిలమై వేంకటపతిభక్తి గలితేను
　తుదిపదంబునకెల్లఁ దొడవవు నపుడే　　　॥ అన్ని ॥

సంపుటం 1-కీ-20

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిసంకీర్తనధుని

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

కాంబోధి　　　　　　　రేకురాగం : కాంబోది

ఏమని విన్నవింతు నిదివో నాభాగ్యము
కామించి మీశరణంటి (గమలారమణా　　　॥పల్లవి॥

కలది యందరికైతేఁ గర్మఫలము
కెలన నాకైతే నీకృపాఫలము
అల సురలకు మథితామృతము
నెలకొన్న నా కైతే నీనామామృతము　　　॥ఏమ॥

సకలాత్మలబ్రదుకు సంసారమూలము
ప్రకటించ నాకైతే నీపాదమూలము
వెకలిలోకులరతి వీధివీధిని నా-
త్రికరణరతి నీదివ్యభావవీధిని　　　॥ఏమ॥

రంగుగ బాంధవ మందరకు బంధుజనులందు
సంగతి నాకు నీభక్తజనులయందు
అంగవించి శ్రీవేంకటాధిప నన్నేలితివి
చెంగట నాధ్యానము నీశ్రీమూర్తియందు　　　॥ఏమ॥

సంపుటం-2-కీ.-224

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య హరిసంకీర్తనధుని

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

శహానా                                    రేకురాగం: బౌళి

ఎందును బోరా దీసంసారము
కందువ నీమాయ గడవఁగవశమా ॥పల్లవి॥

కలిమే చిత్తవికారహేతు వది
అలర లేమి దైన్యహేతువు
పలులంపటములు బంధహేతువులు
తలఁగిన నడవదు తనుపోషణము ॥ఎందు॥

మదవికార మిదె మహితయౌవనము
తుద వార్ధకమే దురంతము
యిదె యర్థార్జన యాతాయాతన
అదియు మానితే నాఁకలి ఘనము ॥ఎందు॥

యెన్ని గడియించే వెన్నిట ముంచే
విన్నిట శ్రీవేంకటేశ్వరుఁడ
అన్నిట నంతర్యామివి నీవే
కన్ను దనియ ననుఁ గావఁగదే ॥ఎందు॥

సంపుటం - 4 - కీర్తన - 464

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనధుని

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురలీకృష్ణ

కేదారగౌళ　　　　రేకురాగం : కేదారగౌళ

తలచిన తలపులు దలకూడె
వెలుపలె లోపల వెరగిడనేలే　　॥పల్లవి॥

వలచిన వలపులు వద్దికిఁ బారీ
తలుపు దెరవవే తరుణి యిఁక
పిలువక వచ్చెను ప్రియుఁడు వాకిటికి
నిలువుల బిగువులు నీ కిఁకనేలే　　॥తల॥

ముసి ముసి నగవులు మోవులనుండఁగ
ముసుగిడనేలే ముదిత యిఁక
రసములు గురిసీ రమణుఁడు నీతో
దొసఁగుల సుద్దులు తుద నిఁకనేలే　　॥తల॥

కరఁగిన చెమటలు కాఁగిటనున్నవి
నిరతి మరఁగేలే నెలఁత యిఁక
యిరవుగ శ్రీ వేంకటేశుఁడు గూడెను
ధర లోఁగొంటివి తడఁబాటేలే　　॥తల॥

సంపుటం-9-కీ-276

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనధుని
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

మోహన	రేకురాగం : బౌళి

మొక్కేటి గోపాంగనల మోహనాకారము
చిక్కని నవ్వులు నవ్వీ శ్రీవేంకటేశ్వరుఁడు ॥పల్లవి॥

సత్యభామపురముపై చల్లని కస్తూరిపూఁత
తత్తరించే రుక్మిణిచేతామరపూవు
హత్తిన భూకాంతకు యంగపు పయ్యదకొంగు
చిత్తగించరమ్మ వీఁడే శ్రీవేంకటేశుఁడు ॥మొక్కేటి॥

పంతపు పదారువేల బంగారువుంగరము
బంతికే కుబ్జగట్టిన పసిఁడితాళి
వింతగా రాధాదేవివేసిన కలువదండ
చెంతలను వీఁడే యమ్మ శ్రీవేంకటేశుఁడు ॥మొక్కేటి॥

ఆసల తులసీదేవియఱచేతిలో యద్దము
బాసురపు యిళాదేవి పట్టుగొమ్ము
శ్రీసతి యెక్కినయట్టి సింహాసనపుగద్దె
సేస వెట్టించుకున్నాఁడు శ్రీవేంకటేశుఁడు ॥మొక్కేటి॥

సంపుటం-15-కీ-221

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనధుని
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

మోహిరంగ్ రేకురాగం : శ్రీరాగం

సకలలోకనాథుఁడు జనార్దనుఁడితఁడు
శుకయోగివంద్యునిసుజ్ఞానమెంత ॥పల్లవి॥

మరునితండ్రికిని మఱి చక్కఁదన మెంత
సిరిమగనిభాగ్యము చెప్ప నెంత
పురుషోత్తముఘనత పొగడఁగ నిఁక నెంత
గరిమ జలధిశాయి గంభీర మెంత ॥సక॥

వేవేలుముఖాలవానివిగ్రహము చెప్ప నెంత
భూవల్లభునివోరుపు పోలించ నెంత
వావిరి బ్రహ్మతండ్రికి వర్ణింప రాజస మెంత
యేవల్లఁ జక్రాయుధుని కెదురెంచ నెంత ॥సక॥

అమితవరదునికి ఔదార్యగుణ మెంత
విమతాసురవైరివిక్రమ మెంత
మమతల నలమేలుమంగపతిసొబ గెంత
అమర శ్రీవేంకటేశుఅధిక్య మెంత ॥సక॥

సంపుటం-2-కీ-279

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య హరిసంకీర్తనధుని
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

## క్యాసెట్ నెం. 13
## అన్నమయ్య సంకీర్తనదీపం



అమీర్‌కల్యాణ్                    రేకురాగం : లలిత

వేవేలచందాలవాఁడు విఠలేశుఁడు
భావించనలవిగాని పరమాత్ముఁ డితఁడు ॥పల్లవి॥

సతతము రుక్మిణీసత్యభామలనడుమ
రతికెక్కినసింగారరాయఁ డితఁడు
చతురత సనకాదిసంయమీంద్రులమతి -
నతిశయిల్లేటిపరమానంద మితఁడు ॥వేవేల॥

దేవతల కెల్లాను దిక్కు దెసై వెలుఁగొంది
తావుకొన్న యట్టియాధార మీతఁడు
మూవంకగొల్లెతలు మున్ను సేసినతపము
కైవశమై ఫలించిన ఘనభాగ్య మితఁడు ॥వేవేల॥

వరముతో యశోద వసుదేవాదులకు
పరగిన కన్నులపండు గీతఁడు
సిరులుమించినయట్టి శ్రీవేంకటాద్రిమీఁది -
నిరతి దాసుల పాలినిధాన మితఁడు ॥వేవేల॥

సంపుటం - 4 - కీర్తన - 468

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : వాణీజయరాం

**యమునికల్యాణ్** **రేకురాగం : శ్రీరాగం**

చలిగాలి వేఁడేల చల్లీనె కప్పురపు--
మలయజము తానేల మండీనే ॥పల్లవి॥

పాపంపు మనసేల పారీనే నలుగడల
చూపేల నలువంకఁ జూచీనే
తాపంపుమేనేల తడవీనె పూవింటి--
తూపేల చిత్తంబు దూరీనే ॥చలి॥

వాయెత్తి చిలుకేల వదరీనె పలుమారు
కోయిలలు దామేల గొణఁగీనే
రాయడికి నలులేల రాసీనె మాతోను
కాయజుఁడు తానేల కసరీనే ॥చలి॥

ఏకాంతమునసేల యెదురైతినే తనకు
లోకాధిపతికేల లోనైతినే
చేకొనిదె మన్నించె శేషాద్రివల్లభుఁడు
పైకొనిదె మమ్మేల పాలించెనే ॥చలి॥

సంపుటం-5 కీ-191

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : వాణీజయరాం

**మిశ్రతిలంగ్** **రేకురాగం: పాళంగనాట**

అంజనాతనయుఁడైన హనుమంతుఁడు
రంజితపుమతంగపర్వతహనుమంతుఁడు ॥ పల్లవి ॥

రాకాసునెల్లాఁ గొట్టి రావణుని భంగపెట్టి
ఆకాసము మోచె నదే హనుమంతుఁడు
చేకొని యుంగరమిచ్చి సీతకు సేమము చెప్పి
భీకరప్రతాపపు పెద్దహనుమంతుఁడు ॥ అంజ ॥

రాముని మెప్పించి మధ్యరాతిరి సంజీవి దెచ్చి
ఆముకొని యున్నాఁడు హనుమంతుఁడు
స్వామికార్యమునకే సరిఁ బేరువడ్డవాఁడు
ప్రేమముతోఁ బూజగొనీఁబెద్దహనుమంతుఁడు ॥ అంజ ॥

ఉదయాస్త శైలముల కొక్కజంగగాఁ జాఁచి
అదె సూర్యుతోఁ జదివె హనుమంతుఁడు
యెదుట శ్రీవేంకటేశు కిష్టుఁడై రామజపానఁ
బెదవులు గదలించీఁ బెద్దహనుమంతుఁడు ॥ అంజ ॥

సంపుటం-3-కీ- 143

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : వి. రామకృష్ణ & ఎన్. సూర్యప్రకాష్

సింధుభైరవి రేకురాగం : లలిత

ఇతరుల నడుగము యితఁడే మాదాత
యితనియీవి వొరు లియ్యఁగఁగలరా ॥ పల్లవి ॥

దేవదేవుఁ డాదిమపురుషుఁడు హరి
శ్రీవత్సాంకుఁడు చిన్మయుఁడు
యీవల నావల యిలువేలు పతఁడు
భావజగురుఁడు మా పాలిటివాఁడు ॥ ఇత ॥

జగదేకగురుఁడు శాశ్వతుఁ డచ్యుతుఁ-
డగజకు వరదుఁడు అనంతుఁడు
తగి మమునేలినదైవము యేలిక
నిగమమూర్తి మానిజబంధువుఁడు ॥ ఇత ॥

కలిదోషహరుఁడు కైవల్యవిభుఁడు
అలరిన శ్రీవేంకటాధిపుఁడు
చలిమి బలిమి మాజననియు జనకుఁడు
అలమి యితఁడు మాయంతర్యామి ॥ ఇత ॥

సంపుటం-3-కీ-52

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : ఎన్. సూర్యప్రకాష్

మాళవిగౌళ                రేకురాగం : భవ్వళి

జలజనాభ హరి జయ జయ
యిల మానేరము లెంచకువయ్యా ॥పల్లవి॥

బహుముఖముల నీప్రపంచము
సహజగుణంబుల చంచలము
మహిమల నీ విది మరి దిగవిడువవు
విహరణ జీవులు విడువఁగఁగలరా ॥జల॥

పలునటనల యీప్రకృతి యిది
తెలియఁగఁ గడునింద్రియవశము
కలిసి నీ వందే కాఁపురము
మలినపుజీవులు మానఁగఁగలరా ॥జల ॥

యిరవుగ శ్రీ వేంకటేశుఁడ నీమాయ
మరలుచ నీవే సమర్థుఁడవు
శరణనుటకే నే శక్తుఁడను
పరు లెవ్వరైనాఁ బాపఁగఁగలరా ॥జల॥

సంపుటం- 2 -కీ- 396

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : వి.రామకృష్ణ, వి.కల్యాణి & యు.లక్ష్మి

**బేహాగ్** **రేకురాగం : శంకరాభరణ**

నీడల చూపులు నీకేలే యీ
వాడక వాడెడి నడ నీకేలె ॥ పల్లవి ॥

నిలువుల నటనలు నీకేలే యీ
నిలుగుల నడపులు నీకేలే
నెలవులకరఁగులు నీకేలే యీ
కులికెటి నును సిగ్గులునీకేలే ॥ నీడ ॥

నెఱుల చెదరులివి నీకేలే యీ
నెఱవగు చదరులు నీకేలే
నెఱతనపుసరులు నీకేలే యిదె
చెఱఁగునమూసెదు చెలి నీకేలే । నీడ ॥

నిక్కపుఁబోఁకులు నీకేలే యిదె
నిక్కలగంటివి నీకేలే
నిక్కితి వొరపుల నీకేలే యిదె
దక్కె వేంకటోత్తముఁడు నీకేలే ॥ నీడ ॥

సంపుటం-6-కీ-6

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం
స్వరకర్త : పి. దుర్గాప్రసాద్
గాయకులు : లలితాసాగరి & వి. కల్యాణి

కాపి రేకురాగం : పాళంగనాట

చాలుఁజాలును భోగసమయమున మైమఱపు--
పాలుపడునట యేఁటి బ్రదుకుర్రా వోరి ॥పల్లవి॥

ఇందుముఖి నినుఁ గౌఁగిలించి లోపలి జగము
కందునని నీబిగువుఁ గౌఁగిలే వదలె
పొందైన వారితోఁ బొసఁగఁ గౌఁగిటఁ జేర్పఁ
బొందుగాదట యేఁటి పొందురా వోరి ॥చాలు॥

నెలఁత నీ వాలుఁ గన్నులు మూసి జగమెల్లఁ
గలయఁ జీఁకట్లైన గక్కనను వదలె
వలచినంగనలు తమ వలసిన విలాసముల--
వలను నెరపనిదేఁటివలపురా వోరి ॥చాలు॥

కొమ్మ నీవురముపై గోరు దివియుచు నాత్మ--
నిమ్మైన నునుఁదాక నిద్దరినిఁ దాఁకె
దిమ్మరివి కోనేటితిమ్మ నీపైఁబ్రియము
కుమ్మరించని దేఁటి కోర్కిరా వోరి ॥చాలు॥

సంపుటం-5 కీ-45

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.ఎస్. రంగనాథ్

గాయకులు : వి.కల్యాణి

మోహన రేకురాగం : పాళంగనాట

కా దనకు నామాట కడపరాయ - నీకు
గాదెఁబోసే వలపులు కడపరాయ ॥పల్లవి॥

కప్పుర మియ్యఁగరాదా కడపరాయా- నీకుఁ
గప్పితి నాపయ్యెదెల్లఁ గడపరాయ
కప్పుమివే కుచములు కడపరాయా- వో
కప్పు మొయిలు మేనిచాయ కడపరాయ ॥కాద॥

కందువకు రారాదా కడపరాయా - ముందే
గందమిచ్చినవాఁడవు కడపరాయ
కందము నీమాటలిఁకఁ గడపరాయా- వో
కందర్పగురుఁడ మొక్కెఁ గడపరాయ ॥కాద॥

కలసితివిటు నన్నుఁ గడపరాయా - నా
కల నేఁడు నిజమాయఁ గడపరాయ
కలదాననే నీకుఁ గడపరాయా - వో
కలికి శ్రీవేంకటాద్రి కడపరాయా ॥కాద॥

సంపుటం- 13 -కీ- 458

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం
స్వరకర్త : పి. యస్. రంగనాథ్
గాయకులు : లలితా సాగరి & యు.లక్ష్మి

మిశ్రబౌళి  రేకురాగం: దేపాళం

మేడలెక్కి నిన్నుఁ జూచి – కూడేననే యాసతోడ
వాడుదేరి వుస్సురందురా – వెంకటేశ
యాడనుంటివిందాఁకానురా॥  ॥పల్లవి॥

పిక్కటిల్లు చన్నులపై – చొక్కపు నీవుంగరము
గక్కన నేనద్దుకొందురాఁ వెంకటేశ
లక్కవలె ముద్రలంటెరా॥  ॥మేడ॥

దప్పిగొంటివని నీకుఁగప్పురముపారమిచ్చి
ముప్పిరి నీ విరహానను – వెంకటేశ
నిప్పనుచు భ్రమసితిరా॥  ॥మేడ॥

నిండఁబూచిన మానిపై – గండుఁగోవిల గూయఁగా
నిండిన నీయెలుఁగంటాను – వెంకటేశ
అండకు నిన్ను రమ్మంటిరా॥  ॥మేడ॥

వుదయచందురుఁ జూచి – అదె నీపంజని సవి
యెదురుకోనే వచ్చితిరా – వేంకటేశ
బెదరి మారుమోమైతిరా  ॥మేడ॥

మిన్నక కేళాకూళిలో – వున్న తమ్మివిరులు నీ
కన్నులంటాఁ జేరఁబోఁగాను – వెంకటేశ
పన్ని మరునమ్ములాయరా  ॥మేడ॥

అనిన తుమ్మిదలు నీ – మేనికాంతిఁ బోలునని
పూనిచేతఁ బట్టబోఁగాను – వేంకటేశ
సూనాస్త్రుని వేగులాయరా  ॥మేడ॥

కందువ మై చమరించి – గందవొడి చల్లుకొని
పొంద నిన్నుఁ దలఁచితిరా – వెంకటేశా
అంది చొక్కమందులాయరా॥ ॥మేడ॥

బొండుమల్లెపానుపుపై – నుండి నిన్నుఁ బాడి పాడి
నిండుజాగరములుంటిరా – వెంకటేశ
యెండలాయ వెన్నెలలురా॥ ॥మేడ॥

నిద్దిరించి నీవు నాకు – వొద్దనుండఁ గలగంటి
చద్దివేఁడి వలపాయరా – వేంకటేశ
సుద్దులింకా నేమి సేసేవో॥ ॥మేడ॥

మల్లెపూవు కొనదాఁకి – ఝల్లనను బులకించి
వుల్లము నీకొప్పించితిరా – వెంకటేశ
కల్లగాదు మమ్ముఁ గావరా॥ ॥మేడ॥

జోడుగూడి నీవు నేను – నాడుకొన్న మాటలెల్లా
గోడలేని చిత్తరువులై – వెంకటేశ
యాడా నామతిఁ బాయవురా ॥మేడ॥

అద్దము నీడలు చూచి – ముద్దుమోవి గంటుండఁగా
కొద్దిలేని కాఁకతోడను – వెంకటేశ
పొద్దవోక తమకింతురా॥ ॥మేడ॥

పావురముఱెక్కఁ జీటి – నీ వొద్దికిఁ గట్టియంపి
దేవరకే మొక్కుకొందురా – వెంకటేశ
నీవిందు రావలెనంటాను ॥మేడ॥

బంగారు పీఁటపై నుండి – ముంగిటికి నీవు రాఁగా
తొంగిచూచి నిలుచుండఁగా – వెంకటేశ
యెంగిలిమోవేలడిగేవు॥ ॥మేడ॥

దంతపుఁ బావాలు మెట్టి – పంతాన నేను రాఁగాను
యింతలో బలిమిఁ బట్టేవు – వెంకటేశ
అంత నీకుఁ బ్రియమైతినా॥ ॥మేడ॥

పట్టుచీరకొంగు జారి – గుట్టుతో నేనుండఁగాను
వట్టినవ్వులేల నవ్వేవు – వెంకటేశ
దిట్టవు నీయంతవారమా॥ ॥మేడ॥

కొప్పువట్టి తీసి నీవు – చెప్పరాని సేఁత సేసి
తప్పక నేఁ జూచినంతలో – వెంకటేశ
చిప్పిలేల చెమరించేవు॥ ॥మేడ॥

బొమ్మల జంకించి నిన్ను తమ్మిపూవున వేసితే
కమ్మియేల తిట్టుదిట్టేవు – వెంకటేశ
నిమ్మపంట వేతునటరా॥ ॥మేడ॥

నెత్తమాడేనంటా రతి – పొత్తుల పందేలు వేసి
వొత్తి నీవే వోడే వేలరా – వెంకటేశ
కొత్తలైన జాణవౌదువు॥ ॥మేడ॥

వున్నతి శ్రీ వేంకటేశ – మన్నించి కూడితివిదే
నన్నునెంత మెచ్చు మెచ్చేవు – వెంకటేశ
కన్నులపండువలాయరా॥ ॥మేడ॥

చిలుకలు మనలోన - కలసిన యట్టివేళ
పలుకు రతిరహస్యాలు - వెంకటేశ
తలఁచినేఁ దలవూఁతురా॥ ॥మేడ॥

నీకు వలచిన వలపు - లాకలొత్తె నామతిని
వాకున నేఁ జెప్పఁజాలరా - వెంకటేశ
లోకమెల్లా నెరిఁగినదే॥ ॥మేడ॥

పాయము నీకొక్కనికే - చాయగా మీఁదెత్తితిని
యీయెడఁ గ్రైవాలకుండను - వెంకటేశ
మాయింటనే పాయకుండరా॥ ॥మేడ॥

ముమ్మాటికీ నీబాసలే - నమ్మివున్నదాన నేను
కుమ్మరించరా నీకరుణ - వెంకటేశ
చిమ్ముఁజీఁకటెల్లఁ బాయను॥ ॥మేడ॥

సంపుటం-7-కీ-223

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : లలితాసాగరి, వి.కల్యాణి & యు.లక్ష్మి

**జంఝాటి** **రేకురాగం : ఆహిరి**

ఏమి నెఱుఁగను నేను ఇఁక నీచిత్తమురా
దోమటివయసు నాపైఁ దోసినట్టె తోయరా ॥ పల్లవి ॥

తలఁపెల్లా నీది తమకమే నాది
చెలఁగి యేమిసేసినాఁ జేయరా నీవు
పలుకు నీతోనే పంతమే నాలోను
చలివలపులు నాపైఁ జల్లినట్టు చల్లరా ॥ ఏమి ॥

వాలుఁజూపులు నీపై వడియుఁజెమట నాపై
కేల నాచన్నులు పిసికినట్టే పిసుకరా
ఆలకింపు నీకొరకు అలయిక నాకొరకు
నాలిసేసి నీవు నాతో నవ్వినట్టే నవ్వరా ॥ ఏమి ॥

కాఁగిలిదె నీకు కళదాఁకేది నాకు
యేఁగక నీమోవి నాకు నిచ్చినంతా నియ్యరా
పొఁగిన శ్రీవేంకటేశ పైకొని కూడితినదె
ఆఁగె నిద్దరిమనసు లంటినట్టె యంటరా ॥ ఏమి ॥

సంపుటం-19-కీ-405

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనదీపం
స్వరకర్త : పి. దుర్గాప్రసాద్
గాయకులు : వాణీజయరాం

క్యాసెట్ నెం. 14

అన్నమయ్య భక్తిగంగ



మిశ్రతిలంగ్ రేకురాగం : బౌళి

మోహము సేయించుకొని మురిసేవు నీ--
సాహసములె దురా చదురాలికిపుడు ॥పల్లవి॥

ఒక్క చక్రమె నీకునున్నది గాని, యింతి-
రెక్కల చక్రాలె పో రెండు గుబ్బలు
మక్కువ సేయించుకొని మలసేవు నీ--
చక్కఁదనమెదురా జవరాలికిపుడు ॥మోహ॥

నీలమేఘము చాయ నీమేను గాని పెద్ద--
నీలమేఘమే పో నెలఁత కొప్పు
జాలిఁ బొరలించేవు సతిని నీవు నీ-
తాలిములెదురా తరుణికి నిపుడు ॥మోహ॥

మరుని ప్రతినిధి నీ మహిమ గాని ఆ-
మరుని సంపదే పో మగువ నేఁడు
తిరువేంకటేశ పొందితివి గాని నీ--
సరసము లెదురా సకియకు నిపుడు ॥మోహ॥

సంపుటం-5 కీ-71

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

ధన్యాసి రేకురాగం : కన్నడగౌళ

మనసు తనపాలింటి మమకారభూతమై
అనయంబు నిన్నిటికి నాధార మాయ ॥ పల్లవి ॥

చూపు లాసలఁ దగిలి సుఖయించఁ బోయినను
పైపైనె తలఁపులో పరితాప మాయ
తాపంబుం బరవశము తనువు సొగసిన మఱియు
నాపదల కన్నిటికి నది మూల మాయ ॥ మన ॥

తలఁపులోపలిరతులఁ దమకించఁ బోయినను
తలఁపు వలపుల కెల్లఁ దగులాట మాయ
వలపు లనియెడి మహావైభవము వొడగనిన
నలపులును సొలపులును నతిఘనము లాయ ॥ మన ॥

కడు సొలసి శేషాద్రిఘనుని దూరినయంత
అదరి యాతనికోప మగ్గలం బాయ
కడలేని కోపంబు కరుణారసముతోఁ
దడిసి యీపొందులకుఁ దరవుకాఁ డాయ ॥ మన॥

సంపుటం-6-కీ-155

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

ఘోహాప  రేకురాగం : భైరవి

తెలియరాదు మాయదేహమా మమ్ము
పలువికారాల(బెట్టి పనిగొన్న దేహమా ॥పల్లవి॥

దినమొక్కవయసెక్కే దేహమా సారె
పెనుమదముగురిసేబెండుదేహమా
దినదినరుచిగోరేదేహమా నన్ను
ఘనమోహపాశాల(గట్టె(గదె దేహమా ॥తెలి॥

తెలివినిద్రలుగలదేహమా నీ-
పొలము పంచభూతాలపొత్తు దేహమా
తిలకించి పాపపుణ్యాలదేహమా
బలువుగలదా(డా బదుకవో దేహమా ॥తెలి॥

తీరనిసంసారపుదేహమా ఇట్టె
వూరట లేని భోగాల వోదేహమా
కూరిమి శ్రీవేంకటేశు(గొలిచితి ని(క నాకు
కారణజన్మమవై కలిగినదేహమా ॥తెలి॥

సంపుటం 1-కీ-416

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

హిందోళ రేకురాగం : దేవగాంధారి

అణురేణు పరిపూర్ణమైన రూపము
అణిమాదిసిరి యంజనాద్రిమీఁది రూపము ॥పల్లవి॥

వేదాంతవేత్తలెల్లా వెదకేటిరూపము
ఆదినంత్యములేనియారూపము
పాదుగయోగీంద్రులు భావించురూపము
యీదెస నిదివో కోనేటిదరిరూపము ॥అణు॥

పాలజలనిధిలోనఁబవళించేరూపము
కాలపుసూర్యచంద్రాగ్నిగలరూపము
మేలిమి వైకుంఠాన మెరసినరూపము
కీలైన దిదే శేషగిరిమీఁది రూపము ॥అణు॥

ముంచినబ్రహ్మాదులకు మూలమైనరూపము
కొంచనిమఱ్ఱాకుమీఁది కొనరూపము
మంచిపరబ్రహ్మమై మమ్మునేలినరూపము
యెంచఁగ శ్రీ వేంకటాద్రి నిదేరూపము ॥అణు॥

సంపుటం–2–కీ–432

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

పటీటిప్ రేకురాగం : లలిత

వెదకినఁ దెలియదు వెనకముందరలు
పదమున నిలుపవె పరమాత్మా ॥ పల్లవి ॥

కోరిక లూరక కొనలు సాగఁగా
బారలు చాఁచీఁ బ్రపంచము
యీరీతి జీవులు ఇలఁ బొడమఁబొడమ
దూరం బాయను తొలుతటిరాక ॥ వెద ॥

కాయపుమదములు కప్పఁగఁగప్పఁగ
ఆయము లంటీ నదె మాయ
పాయక ఇందే పనుపడి పనుపడి
చాయలు మరచిరి జంతువులు ॥ వెద ॥

బలుశరణాగతి ప్రాణులు దలఁచఁగ
నెలవున నిలిపెను నీకరుణ
ఇలపై శ్రీవేంకటేశ్వర యిహపర-
మలవడి దొరకెను అరచేతికిని ॥ వెద ॥

సంపుటం-3-కీ-118

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

అభోగి                    రేకురాగం : లలిత

సర్వసులభుఁ డితఁడు సర్వేశ్వరుఁడు
గర్వముఁ బాసితేను కానవచ్చు నితని    ॥ పల్లవి ॥

చింతలెల్లా నుడిగితే శ్రీపతి యందేవుండు
మంతనాన నుండితేను మరి నాతఁడే
పంతపువుబ్బు మానితే పరమాత్ముఁడు దోడౌను
వింతలు దలఁచకుంటే విశ్వరూపమే    ॥ సర్వ ॥

వెడకర్మాలు దోసితే విష్ణునిసాన్నిధ్య మబ్బు
కడునాస లొల్లకుంటే కలఁ డాతఁడు
వొడ లోముకొనకుంటే వుపేంద్రుఁడు రక్షించు
పొడిఁబడకుంటేనే పూర్ణ భావ మలరు    ॥ సర్వ ॥

ఇతర మెరఁగకుంటే నిందిరానాథుఁడు మెచ్చు
సతిబారిఁ బడకుంటే జంటౌ నాతఁడు
హితవులు గోరకుంటే నెదుట శ్రీపతి నిల్చు
జితేంద్రియవ్రతమందే శ్రీవేంకటేశుఁడు    ॥ సర్వ ॥

సంపుటం-3-కీ- 152

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

రంజని రేకురాగం: సౌరాష్ట్రం

ఊరులేని పొలిమేర పేరు పెంపు లేని బ్రతుకు
గారవంబు లేని ప్రియము కదియనేఁటికే ॥పల్లవి॥

ఉండరాని విరహవేదన వుండని సురతసుఖమేల
యెండలేని నాఁటి నీడ యేమిసేయనే
దండిగలుగు తమకమనెడి దండలేని తాలిమేల
రెండునొకటి గాని రచన ప్రియములేఁటికే ॥ఊరు॥

మెచ్చులేనిచోట మంచిమేలు గలిగినేమి నెలవు
మచ్చికలేనిచోట మంచిమాటలేఁటికే
పెచ్చు పెరుగలేనిచోట ప్రియముగలిగి యేమిఫలము
ఇచ్చలేనినాటి సొబగులేమి సేయనే ॥ఊరు॥

బొంకులేని చెలిమిగాని పొందులేల మనసులోన
శంకలేక కదియలేని చనవులేఁటికే
కొంకుగొసరు లేని మంచికూటమలర నిట్లఁగూడి
వేంకటాద్రివిభుఁడు లేని వేడుకేఁటికే ॥ఊరు॥

సంపుటం-5 కీ-55

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

**అమృతవర్షిణి** **రేకురాగం : ఆహిరి**

నే నవగుణినైన నీకుఁ బోదు భువి
లోన భక్తవత్సలుఁడ వటు గాన ॥పల్లవి॥

పరమపూరుషా భవరోగవైద్య
ధరణీధర మాధవ కేశవా
అరిది సంసారాన నలసితి నినుఁగను
తెరు వేదో వెర వేదొ తెలియ నే నిపుడు ॥నే నవ॥

భువనాతీతా పుండరీకేక్షణ
నవనీతప్రియ నారసింహా
యివల నాయపరాధ మెంతైనఁ గలదు నా
వివరము చింతించి వెసఁ గావరాదా ॥నే నవ॥

అగుణా సగుణా యాద్యంతరహితా
అగణిత శ్రీవేంకటాద్రినాథ
నిగమగోచర నేను నీయాధీనమ నింతే
నగుఁబాటు గాకుండ నసుఁగావుమిపుడు ॥నే నవ॥

సంపుటం - 4 - కీర్తన - 367

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

**శుద్ధధన్యాసి** **రేకురాగం: దేపి**

కొమ్మకడకు విచ్చేసి కోరినవరమీరాదా
యెమ్మెల మానసతపమీకె చేసీని ॥పల్లవి॥

వెన్నెలయెండలలోన విరహతాపానఁ జలి
పన్ని మిక్కుటమైన తపము చేసీని
చెన్నుమీరఁ బరచిన చిగురుఁగత్తులమీఁద
యెన్నరాని వుగ్రతపమిదె చేసీని ॥కొమ్మ॥

మొనసి చెమటఁ దలమునుకల నీటిలోన
పనివడి నీకుఁ దపము చేసీని
ఘనమైన నిట్టూరుపుగాలిలోనఁ జలించక
యెనలేని ఘోరతపమిదె చేసీని ॥కొమ్మ॥

బాయిటనె తనమేని పచ్చిజవ్వనవనాన
పాయక నీరతికిఁ దపము చేసీని
నీయింట శ్రీ వెంకటేశ నిన్నుఁగూడెలమేల్మంగ
యీయెడ మోహనతపమిదె చేసీని ॥కొమ్మ॥

సంపుటం–7 –కీ– 380

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య భక్తిగంగ

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

ఆందోళిక　　　　　రేకురాగం : శంకరాభరణం

ఇంతకంటే నేమిసేసే మిదే మా మానసపూజ
సంతతము నీవు తొల్లే సర్వసంపన్నుఁడవు　　॥పల్లవి॥

అంతర్యామివైనమీకు నావాహన మదివో
అంతటా విష్ణుఁడ మీకు నాసనము వేసినది
పంతపుఁగోనేరే మీకుఁ బలుమారు నర్ఘ్యము
చెంతనే గంగాజలముచల్లే మీకుఁ బాద్యము　　॥ఇంత॥

జలధులన్నియును నాచమనియ్యము మీకు
అల యూ వరుణజల మిదియే స్నానము
వలనుగా మీమహిమలే వస్త్రాభరణములు
అల వేదములే మీకు యజ్ఞోపవీతములు　　॥ఇంత॥

ఇరవుగఁ గుబ్జ తొల్లిచ్చినదే మీకు గంధము
ధర మాలాకారునిపూదండలే మీకు పువ్వులు
ఉరుగతి మౌనులహోమమే మీకు ధూపము
తిరమైనమీకు రవితేజమే దీపము　　॥ఇంత॥

నానామృతములే మీకు నైవేద్యతాంబూలములు
పూనినభక్తి షోడశోపచారములు
ఆనుక శ్రీ వేంకటేశ అలమేల్మంగపతివి
తానకపుజపములే తగ మీకు నుతులు　　॥ఇంత॥

సంపుటం-2-కీ-272

★★★

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య భక్తిగంగ
స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

క్యాసెట్ నెం. 15

అన్నమయ్య పదభారతి



## దుర్గ                    రేకురాగం: సామంతం

ఇతర మేదియు లేదు యెఱుగ మింతేకాని
రతికెక్కే పనులెల్లా రామచంద్రుఁడే పో ॥పల్లవి॥

ధనమై చేరేవాఁడు దైవమై కాచేవాఁడు
మనసులోఁ దలఁచేటి మాధవుఁడే
మునుకొన్న గ్రామములై ముందరనుండేవాఁడు
కొననాలుకమీఁదటిగోవిందుఁడే పో ॥ఇత॥

తల్లియై పెంచేవాఁడు తండ్రియై పుట్టించేవాఁడు
వెల్లవిరిఁ దాఁ గొలిచే విష్ణుమూరితి
ఇల్లాలై సుఖమిచ్చి యెంచఁ బుత్రులైనవాఁడు
చెల్లుబడిఁ దా మొక్కేటిచేతిపై శ్రీహరియే ॥ఇత॥

దేహమై వుండేటివాఁడు దినభోగమైనవాఁడు
యీహల శ్రీవేంకటేశుఁ డితఁడొక్కఁడే
మోహాచారమైనవాఁడు మోక్షమై నిలిచేవాఁడు
సాహసించి నమ్మఁగలసర్వేశుఁ డితఁడే ॥ఇత॥

సంపుటం - 4 - కీర్తన - 11

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదభారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

**వాగీశ్వరావళి** **రేకురాగం: పాడి**

ఏడే జేనలు యీదేహంబును
యేడా నిఁక మరి యెరఁగము నేము ॥ పల్లవి ॥

నిండును జలధులు నిమిషమాత్రమున
నిండియు నిండదు నెటి మనసు
పండును భువిఁగల పంట లన్నియును
పండదు నాలోఁ బాపపుమనసు ॥ ఏడే ॥

పట్టవచ్చు నల పారేటిపామును
పట్టరాదు నాపాయము
అట్టే ఆరును అనలము నీటను
యెట్టైన నారదు యీకోపంబు ॥ ఏడే ॥

కానవచ్చు నదె ఘనపాతాళము
కానరాదు నాకాలము
శ్రీనగవిహార శ్రీవేంకటేశ్వర
సోనలఁ బుట్టిన సుద్దులు నివిగో ॥ ఏడే ॥

సంపుటం-3-కీ- 325

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదభారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

కాపి                    రేకురాగం: కన్నడగౌళ

బోధకు లెవ్వరు లేక భోగినైతిని
శ్రీధరుఁడే మాకు దిక్కు చింతింప నిఁకను      ॥ పల్లవి ॥

పట్టి దిగంబరినై పాలే యాహారముచేసి
తొట్టినపంచేంద్రియములతోవ విడిచి
పుట్టితి సన్యాసినై బుద్దెఱిఁగీ నెఱఁగక
అట్టె నడుమ సంసారినైతి నేమా      ॥ బోధ ॥

గచ్చుల నన్నీ మఱచి గాలే ఆవటించుకొని
అచ్చపుఁబరమయేకాంతసమాధి
నిచ్చలు నిద్రాభ్యాసనిర్మలయోగినైతి
కచ్చుపెట్టి మేలుకొని ఘనకర్మినైతి      ॥ బోధ ॥

భావము పొరవిడిచి బ్రహ్మాండమెల్ల నిండి
వేవేలుఁగోరికల వేడుకతోడ
జీవన్ముక్తుఁడనైతి శ్రీవేంకటేశ్వరుఁ జేరి
ధావతు లిన్నియు మాని తన్మయుఁడనైతి      ॥ బోధ ॥

సంపుటం-1-కీ-465

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదభారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

సారమతి　　　　రేకురాగం: ముఖారి

ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవంబిఁక నొకటి కలదా　　　॥పల్లవి॥

అతివ జన్మము సఫలమై పరమయోగివలె--
నితర మోహాపేక్షలిన్నియును విడిచె
సతికోరికలు మహాశాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసనవోలె నుండె　　　॥ఇది॥

తరుణి హృదయము కృతార్థతఁ బొంది విభుమీఁది
పరవశానంద సంపదకు నిరవాయ
సరసిజానన మనోజయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ　　　॥ఇది॥

శ్రీ వేంకటేశ్వరునిఁ జింతించి పరతత్వ--
భావంబు నిజముగాఁ బట్టెఁ జెలియాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు దిరమాయ　　　॥ఇది॥

సంపుటం-5 కీ-17

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య పద భారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

కాపరి రేకురాగం: బౌళిరామక్రియ

నేరుతువయ్యా నేరుపులు
పోరచిపొందులె భోగములు ॥ పల్లవి ॥

నలుగడ సెలవుల నవ్వు లివి
వలచినసతులకు వాడికలు
తలఁచినయప్పుడె తగులములు
పెలుచగునీతో పెనఁగులాటలు ॥ నేరు ॥

పరమైననీపలుకు లివి
మరిగినవారికి మర్మములు
దొరకినయప్పుడె దోమటులు
పరగ నిండుకొనుపలు చూపరలు(?) ॥ నేరు ॥

వీడెపునీమోవివిందు లివి
కూడినమాకును కోరికలు
యీడుగ శ్రీవేంకటేశ్వరుఁడా
వేడుకరతు లివి వెల్లావిరులు ॥ నేరు ॥

సంపుటం-18-కీ-573

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదభారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

151

**సింధుభైరవి** **రేకురాగం : బౌళిరామక్రియ**

జ్ఞానంబొకటే జగమున కధికం మరి
నానావిధములు నటనలు ॥పల్లవి॥

బహుదానఫలము పడయుటకంటే
యిహమున వైరాగ్య మెక్కుడు
సహజకర్మములు శతములకంటే
అతిశయమని భక్తధికము ॥జ్ఞాన॥

ధరఁ దపములనంతంబులకంటే
గరిమల శాంతము ఘనము
విరసాచారము వేవేలకంటే
హరినామపరన మధికము ॥జ్ఞాన॥

ఆవల వ్రతములు అన్నిటికంటే
శ్రీవైష్ణవమే శేఖరము
శ్రీవేంకటేశ్వరుచేఁతలె యివిగన
సేవ యిదొకటే చింతింప ఘనము ॥జ్ఞాన॥

సంపుటం - 4 - కీర్తన - 231

★ ★ ★

క్యాసెట్ పేరు : **అన్నమయ్య పదభారతి**

స్వరకర్త & గాయకులు : **కల్లూరి మురళీకృష్ణ**

చారుకేశి　　　　　రేకురాగం : తెలుఁగు కాంబోది

చూచి మోహించకుందురా సురలైన నరులైన
తాచి నీవు ముందరఁ బ్రత్యక్షమైనను　　　　　॥పల్లవి॥

భాగీరథి పుట్టిన పాదపద్మములు
భోగపుమరునిజన్మభూమి నీతొడలు
యోగ్యపునవబ్రహ్మలుండిననీనాభి
సాగరకన్యకలక్ష్మి సతమైనవురము　　　　　॥చూచి॥

అందరి రక్షించేటి అభయహస్తము
కంద నసురలఁజంపేగదాహస్తము
సందడిలోకముల యాజ్ఞాచక్రహస్తము
చెంది ధ్రువు నుతియించఁజేయుశంఖహస్తము　　　　　॥చూచి॥

సకలవేదములుండే చక్కనినీమోము
వొకటై తులసిదేవివుండేటిశిరసు
ప్రకటపు మహిమలఁ బాయనినీరూపము
వెకలి శ్రీ వేంకటాద్రివిభుఁడ నీభావము　　　　　॥చూచి॥

సంపుటం-2-కీ-403

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య పదభారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

ఆహిరి రేకురాగం : ముఖారి

ఏరీతి నెవ్వరు నిన్ను నెట్టు భావించినాను
వారివారిపాలికి వరదుఁడవౌదువు ॥పల్లవి॥

చేరికొల్చినవారికిఁ జేపట్టుఁగుంచమవు
కోరినుతించినవారి కొంగుపైఁడివి
మేరతోఁ దలఁచువారి మేటినిధానమవు
సారపువివేకులకు సచ్చిదానందుఁడవు ॥ఏరీ॥

కావలెనసేవారికి కామధేనువవు మరి
సేవసేసేవారికి చింతామణివి
నీవే గతెన్నవారికి నిఖిలరక్షకుఁడవు
వావిరి శరణువేఁడేవారిభాగ్యరాశివి ॥ఏరీ॥

నిన్నుఁ బూజించేవారినిజపరతత్త్వమవు
యిన్నిటా నీదాసులకు నేలికెవు
యెన్నఁగ శ్రీవేంకటేశ యిహపరములకును
పన్ని కాచుకున్నవారిఫలదాయకుఁడవు ॥ఏరీ॥

సంపుటం-2-కీ-173

★★★

క్యాసెట్ పేరు : **అన్నమయ్య పదభారతి**

స్వరకర్త & గాయకులు : **కల్లూరి మురళీకృష్ణ**

బృందావని రేకురాగం : సామంతం

దిమ్మరి గాకేల మాను ధీరుఁడైన కోనేటి
తిమ్మఁడు దా లోకమెల్లఁ దిరుగాడువాఁడు ॥ పల్లవి ॥

తోరమైన ముత్యాల తొళసిపూసల పెద్ద
పేరు దనవురముపైఁ బెట్టినవాఁడు
గారవంపుఁబచ్చఁబట్టు గట్టినవాడు వొ
య్యారపు గొల్లెతలఁ గూడాడినట్టివాఁడు ॥ దిమ్మ ॥

పీలిచుట్టుఁదలవాఁడు పెదపెదకన్నుల
వాలుఁజూపుల సిరికి వలచువాఁడు
జాలిబెట్టి లోకమెల్ల జట్టిగొన్నవాఁడు తా
నేలనుండి మింటఁబాఱ గాలు చాఁచువాఁడు ॥ దిమ్మ ॥

కొండ మోఁచినట్టి వాఁడు కొండ వేల నెత్తువాఁడు
కొండంత రాకాసులఁ గొట్టినవాఁడు
కొండవంటిదొరయైన కొండలకోనేటివాఁడు
కొండమోఁపరుల నెల్లఁ గూడపెట్టినాఁడు ॥ దిమ్మ ॥

సంపుటం-6-కీ-172

***

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదభారతి

స్వరకర్త & గాయకులు : కల్లూరి మురళీకృష్ణ

క్యాసెట్ నెం. 16

అన్నమయ్య పదపద్మిని



పూర్ణచంద్రిక　　　　రేకురాగం : బౌళి రామక్రియ

నమో నమో లక్ష్మీనరసింహా
నమో నమో సుగ్రీవనరసింహా　　　　॥పల్లవి॥

వరద సులభ భక్తవత్సల నరసింహా
వరమృగవేష శ్రీనరసింహా
పరమపురుష సర్వపరిపూర్ణ నరసింహా
గిరిగుహావాస సుగ్రీవనరసింహా　　　　॥నమో॥

భయహర ప్రహ్లాదపాలన నరసింహా
నయనత్రయారవింద నరసింహా
జయ జయ సురముని సంస్తుత నరసింహా
క్రియాకలాపసుగ్రీవనరసింహా　　　　॥నమో॥

అతికృపానిలయ మోహనరూప నరసింహా
నతపితామహముఖ్య నరసింహా
సతతశ్రీవేంకటేశ్వర దివ్యనరసింహా
కితవారిభంజన సుగ్రీవనరసింహా　　　　॥నమో॥

సంపుటం- 2 -కీ- 348

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని
స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్
గాయకులు : రాధ–జయలక్ష్మి

మాళవిగౌళ　　　　రేకు రాగం : మాళవిగౌళ

శ్రీపతిపురనాయకా జయచింతితాభీష్టదాయకా ॥పల్లవి॥

వున్నతోన్నతవిగ్రహా దాసోపరిస్థానుగ్రహా
సన్నుతామరసుగ్రహా సామవదపరిగ్రహా ॥శ్రీప॥

జానకీప్రియకారకా శివసాధితాఖిలతారకా
మానుషాపితమారకా మామకాఘనివారకా ॥శ్రీప॥

శ్రీవేంకటనాథరూపకా సంచితరఘుకులదీపకా
భావసంతోషప్రాపకా అభంగమంజులచాపకా ॥శ్రీప॥

సంపుటం-10-1-కీ-51

* * * *

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని
స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్
గాయకులు : రాధ-జయలక్ష్మి

**హిందోళవసంతం** రేకురాగం : హిందోళవసంతం

మూఁడే మాటలు మూఁడుమూండ్లు తొమ్మిది
వేఁడుకొని చదువరో వేదాంతరహస్యము ॥పల్లవి॥

జీవస్వరూపము చింతించి యంతటాను
దేవుని వైభవము తెలిసి
భావించి ప్రకృతిసంపద యిది యెఱుఁగుటే
వేవేలువిధముల వేదాంతరహస్యము ॥మూఁడే॥

తనలోనిజ్ఞానము తప్పకుండాఁ దలపోసి
పనితోడ నందువల్ల భక్తి నిలిపి
మనికిగా వైరాగ్యము మఱవకుండుటే
వినవలసినయట్టి వేదాంతరహస్యము ॥మూఁడే॥

వేడుకతో నాచార్య విశ్వాసము గలిగి
జాడల శరణాగతి సాధనముతో
కూడి శ్రీ వేంకటేశ్వరుఁ గొలిచి దాసుఁడౌటే
వీడని బ్రహ్మానంద వేదాంతరహస్యము ॥మూఁడే॥

సంపుటం-2-కీ-233

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని

స్వరకర్త : కె.రఘునాథన్

గాయకులు : రాధ-జయలక్ష్మి

**షణ్ముఖప్రియ** **రేకురాగం: బౌళి**

వెదకిన నిదియే వేదాంతార్థము
మొదలు తుదలు హరిమూలంబు ॥పల్లవి॥

మునుకొని అవయవములు యెన్నైనా
పనివడి శిరసే ప్రధానము
యెనలేని సురలు యెందరు గలిగిన
మునుపటిహరియే మూలంబు ॥వెదకి॥

మోవని యింద్రియములు యెన్నైనా
భావపుమనసే ప్రధానము
యీవల మతములు యెన్ని గలిగినా
మూవురలో హరి మూలంబు ॥వెదకి॥

యెరవగుగుణములు యెన్ని గలిగినా
పరమజ్ఞానము ప్రధానము
యిరవుగ శ్రీవేంకటేశ్వరునామమే
సరవి మంత్రముల సారంబు ॥వెదకి॥

సంపుటం - 4 - కీర్తన - 436

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని

స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్

గాయకులు : రాధ-జయలక్ష్మి

తోడి                                రేకురాగం: ముఖారి

ఆలించు పాలించు ఆదిమపురుష క్షమ
జాలిదీర నీకే శరణుచొచ్చితిమి ॥పల్లవి॥

గతి నీవే మతి నీవే కర్తవు భర్తవు నీవే
పతియు నీవే యేపట్టునా మాకు
యితరము లెవ్వరున్నా రెంచిచూడ నిన్నుఁబోల
చతురుఁడ నిన్ననే శరణుచొచ్చితిమి ॥ఆలించు॥

జననీజనకులు శరణము నీవే
వునికి మనికి నీవే వుపమ నీవే
మనసిచ్చి నీవే నన్ను మన్నించుకొంటేనే
చనవి మనవి నీకే శరణుచొచ్చితిమి ॥ఆలించు॥

లోకసాక్షివి నీవే లోకబంధుఁడవు నీవే
యీకడ శ్రీవేంకటేశ యిదివో నీవె
నీకంటె మరిలేరు నిఖిలమింతయుఁ గావ
సాకారరూప నీకే శరణుచొచ్చితిమి ॥ఆలించు॥

సంపుటం - 4 - కీర్తన - 338

★ ★ ★

| | | |
|---|---|---|
| **క్యాసెట్ పేరు** | : | అన్నమయ్య పదపద్మిని |
| **స్వరకర్త** | : | జి. బాలకృష్ణప్రసాద్ |
| **గాయకులు** | : | రాధ - జయలక్ష్మి |

కాంబోది                                  రేకురాగం: సామంతం

ఎంతచేసిన తనకేది తుద
  చింత శ్రీహరిపైఁ జిక్కుటే చాలు  ॥ పల్లవి ॥

ఎడపక పుణ్యా లెన్నిచేసినాఁ
  గడమే కాకిఁక గడ యేది
తడ బడ హరియే దైవమనుచు మది
  విడువకవుండినవెరవే చాలు  ॥ ఎంత ॥

యెన్నితపము లివి యెట్లఁ జేసినా
  అన్నువ కధికము కలవేది
వన్నెలఁ గల ఁగక వనజాక్షునిపై
  వున్నచిత్తమది వొక్కటే చాలు  ॥ ఎంత ॥

యిందరివాదము లెట్ల గెలిచినా
  కందే గా కిఁక గరిమేది
ఇందరినేలినయీ వేంకటపతి
  పొందగుమహిమలపొడవే చాలు  ॥ ఎంత ॥

సంపుటం 1-కీ-98

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : రాధ-జయలక్ష్మి

బృందావని | రేకురాగం : లలిత

తప్పదు తప్పదు దైవముకృప యిది
ముప్పిరి నింతా ముకుందుఁడే ॥ పల్లవి ॥

వెక్కసపుమతి వెలుతులుదీరిన-
నెక్కడ చూచిన నీశ్వరుఁడే
గుక్కక యాసలు గోసివేసినను
నిక్క మడుగడుగు నిధానమే ॥ తప్ప॥

పొంచి శరీరపుభోగము లుడిగిన
చుంచుఁబాపములు సుకృతములే
దంచెడివిషయపుతగులమిఁ బాసిన
యెంచిచూచినను యిహమే పరము ॥ తప్ప॥

శ్రీ వేంకటపతిసేవే కలిగిన
వేవేలువగలు వేడుకలే
చేవదీరె సందియము లే దిదే
భావమునమ్మినప్రపన్నులకును ॥ తప్ప॥

సంపుటం 1-కీ-371

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని
స్వరకర్త : పి.యస్. రంగనాథ్
గాయకులు : రాధ-జయలక్ష్మి

163

**హిందోళ** **రేకురాగం : బౌళి**

మచ్చ కూర్మ వరాహ మనుష్య సింహ వామనా
యిచ్చ రామరామ రామ హితబుద్ధి కలికీ ॥పల్లవి॥

నన్నుఁ గావు కేశవ నారాయణ మాధవ
మన్నించు గోవింద విష్ణు మధుసూదన
వన్నెల త్రివిక్రమ వామనా శ్రీధరా
సన్నుతించే హృషికేశ సారకు పద్మనాభ ॥మచ్చ॥

కంటిమి దామోదర సంకరుషణ వాసుదేవ
అంటేజాలు ప్రద్యుమ్నుఁడా అనిరుద్ధుఁడా
తొంటే పురుషోత్తమ అధోక్షజ నారసింహామా
జంటవాయకు మచ్యుత జనార్దన ॥మచ్చ॥

మొక్కేము వుపేంద్ర హరి మోహన శ్రీకృష్ణరాయ
యెక్కితి శ్రీ వేంకట మిందిరానాథ
యిక్కువ నీ నామములు యివియే నా జపములు
చక్కఁగా నీ దాసులము సర్వేశ అనంత ॥మచ్చ॥

సంపుటం-15-కీ-168

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : రాధ-జయలక్ష్మి

పున్నాగవరాళి రేకురాగం : హిందోళవసంతం

ఎన్నిమహిమలవాఁడె యీదేవుఁడు
కన్నులపండువులెల్లాఁ గదిసినట్టుండెను ॥పల్లవి॥

పోలింప కర్పూరకాపు పురుషోత్తమునికి
యేలీల నుండెనని యెంచి చూచితే
పాలజలనిధిలోనఁ బవళింపఁగా మేన
మేలిమిమీఁగఁడంటిన మెలుపుతో నుండెను ॥ఎన్ని॥

తట్టుపునుఁగుకాపు దైవశిఖామణికి
యెట్టుండెనని మరి నెంచి చూచితే
చిట్టకాన రేపల్లెలో చీఁకటితప్పు సేయఁగా
అట్టె రాత్రులు మేననంటినట్టుండెను ॥ఎన్ని॥

అలమేలుమంగతోడ నట్టె సొమ్ము ధరించఁగ
యెలమి శ్రీవేంకటేశునెంచి చూచితే
కలిమిగలయీకాంతకాఁగిటఁ బెనఁగఁగాను
నిలువెల్లా సిరులై నిండినట్టుండెను ॥ఎన్ని॥

సంపుటం - 4 - కీర్తన - 177

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపద్మిని

స్వరకర్త & గాయకులు : రాధ-జయలక్ష్మి

క్యాసెట్ నెం. 17

అన్నమయ్య పదవైకుంఠం



కేదార్ రేకురాగం : పాళంగవాట

శరణు శరణు విభీషణవరదా
శరధిబంధన రామ సర్వగుణస్తోమ ॥పల్లవి॥

మారీచసుబాహుమదమర్దన తాటకాహర
క్రూరేంద్రజిత్తులగుండుగండా
దారుణకుంభకర్ణ దనుజ శిరచ్ఛేదక
వీరప్రతాపరామ విజయాభిరామ ॥శర॥

వాలినిగ్రహ సుగ్రీవరాజ్యస్థాపక
లాలితవానరబల లంకాపహార
పాలితసవనాహల్య పాపవిమోచక
పౌలస్త్యహరణ రామ బహుదివ్యనామ ॥శర॥

శంకరచాపభంజక జానకీమనోహర
పంకజాక్ష సాకేతపట్టణాధీశ
అంకితబిరుద శ్రీవేంకటాద్రినివాస
ఓంకారరూప రామ వురుసత్యకామ ॥శర॥

సంపుటం-2-కీ-220

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదవైకుంఠం
స్వరకర్త & గాయకులు : జి.నాగేశ్వరనాయుడు

సింధుభైరవి　　　　　　　రేకురాగం : ధన్నాసి

తగు మునులు ఋషులు తపములు సేయఁగ
గగనము మోచియుఁ గర్మము దెగదా　　॥ పల్లవి ॥

ధరణీధర మందరధర నగధర
చిరకౌస్తుభధర శ్రీధరా
కరిఁ గాచితి కాకముఁ గాచితి నీ-
కరుణకుఁ బాత్రము గలదిదియా　　॥ తగు ॥

భవహర మురహర భక్తపాపహర
భువనభారహర పురహరా
కవిసినవురుతనుగద్దను మెచ్చితి-
వివల నీదయకు నివియా గురుతు.　　॥ తగు ॥

శ్రీవేంకటపతి శేషగరుడపతి
భూవనితాపతి భూతపతి
గోవుల నేలితి కోఁతుల నేలితి
పావనపుఁగృపకుఁ బాత్రము లివియా　　॥ తగు ॥

సంపుటం-3-కీ-315

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య పదవైకుంఠం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

**మధ్యమావతి** **రేకురాగం: రామక్రియ**

కట్టెదురవైకుంఠము కాణాచయినకొండ
తెట్టెలాయ మహిమలే తిరుమలకొండ ॥ పల్లవి ॥

వేదములే శిలలై వెలసినది కొండ
యేదెసఁ బుణ్యరాసులే యేరులైనది కొండ
గాదిలి బ్రహ్మాదిలోకములకొనలకొండ
శ్రీదేవుఁడుండేటిశేషాద్రి యీకొండ ॥ కట్టె ॥

సర్వదేవతలు మృగజాతులై చరించేకొండ
నిర్వహించి జలధులే నిట్టచరులైనకొండ
వుర్విఁ దపసులే తరువులై నిలిచినకొండ
పూర్వపుటంజనాద్రి యీపొడవాటికొండ ॥ కట్టె ॥

వరములు కొటారుగా వక్కణించి పెంచేకొండ
పరగులక్ష్మి కాంతుసోబనపుఁగొండ
కురిసి సంపదలెల్ల గుహల నిండినకొండ
విరివైన దిదివో శ్రీవేంకటపుఁగొండ ॥ కట్టె ॥

సంపుటం-3-కీ-471

***

క్యాసెట్ పేరు : **అన్నమయ్య పదవైకుంఠం**

స్వరకర్త & గాయకులు : **జి. నాగేశ్వరనాయుడు**

**మిశ్రమోహన** **రేకురాగం : భైరవి**

శ్రీహరి నిత్యశేషగిరీశ
మోహనాకార ముకుంద నమో శ్రీహరి ॥ పల్లవి ॥

దేవకీసుత దేవ వామన
గోవిందా గోపగోపీనాథా। శ్రీహరి
గోవర్ధనధర గోకులపాలక
దేవేశాధిక తే నమోనమో ॥ శ్రీహ ॥

సామజాన సారంగపాణి
వామనా కృష్ణ వాసుదేవా। శ్రీహరి
రామనామ నారాయణ విష్ణో
దామోదర శ్రీధర నమో నమో ॥ శ్రీహ ॥

పురుషోత్తమ పుండరీకాక్ష
గరుడధ్వజ కరుణానిధి। శ్రీహరి
చిరంతనాచ్యుత శ్రీవేంకటేశ
నరమృగ తే నమో నమో ॥ శ్రీహ ॥

సంపుటం-3-కీ-527

***

క్యాసెట్ పేరు : **అన్నమయ్య పదవైకుంఠం**

స్వరకర్త & గాయకులు : **జి. నాగేశ్వరనాయుడు**

శుద్ధధన్యాసి రేకురాగం : మలహరి

సకలముఁ జదివిన శాస్త్రము లెఱిఁగిన
శుక్రధ్రువాదు లిటు చూపినది ॥ పల్లవి ॥

భవభవములకును ప్రకృతులు వేరే
భువి నామరూపములు వేరే
యివల నీదాస్యంబెప్పుడు నొకటే
కవిసిననీమాయఁ గడచినది ॥ సక ॥

మతము మతమునకు మార్గము వేరే
అతిసంశయములు అవి వేరే
గతి నీశరణము గలిగినదొకటే
యితవగుమోక్షం బిచ్చేది ॥ సక ॥

జాతిజాతియాచారము వేరే
ఆతల మోక్షంబది యొకటే
శ్రీతరుణీశ్వర శ్రీవేంకటేశ్వర
చేత మాగురుఁడు చెప్పినది ॥ సక ॥

సంపుటం-3-కీ- 488

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదవైకుంఠం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

**ధర్మవతి** **రేకురాగం: సామంతం**

దొరకునా యితనికృప తుదిపదంబు
అరిదివిభవము లొల్లమనినాఁ బొదలు ॥పల్లవి ॥

సొంపలర నితఁడు కృప జూచు టరుదనికాక
యింపు సామాన్యమా యితనికరుణ
లంపటముఘనమైనలక్ష్మీకటాక్షములు
సంపదలు తోడనే చల్లువెదలాడు ॥దొర॥

తగ నితనిపై భక్తి తగులు టరుదనికాక
నగుట సామాన్యమా ననిచి యితఁడు
జగదేకహితములుగ సరసతలు సౌఖ్యములు
దిగులువాయఁగ నితఁడు దిప్పు దీరాడు ॥దొర॥

తిరువేంకటాద్రి సిద్ధించు టరుదనికాక
మరుగఁదను నిచ్చునా మరియొకరిని
యిరవైనభోగములు యిష్టసామ్రాజ్యములు
విరివిగొని యితనిదయవెంటనే తిరుగు ॥దొర ॥

సంపుటం 1-కీ-358

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదవైకుంతం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

మోహన                    రేకురాగం : పాళంగవాట

కొమ్మలు చూడరే గోవిందుఁడు
కుమ్మరించీ ముద్దు గోవిందుఁడు                    ॥ పల్లవి ॥

దిట్టబాలులతోఁ దిరిగి వీధుల
గొట్టీ నుట్లు గోవిందుఁడు
పట్టినకోలలు పైపైఁ జాఁపుచు
కుట్టీఁ దూంట్లుగా గోవిందుఁడు                    ॥ కొమ్మ ॥

నిలువుఁగాశతో నిడిగూఁతలతో
కొలకొలమని గోవిందుఁడు
వలసినపాలు వారలువట్టుచు
కులికి నవ్వీ గోవిందుఁడు                    ॥ కొమ్మ ॥

బారలు చాఁపుచుఁ బట్టఁగ నింతులఁ
గూరిమిఁ గూడీ గోవిందుఁడు
చేరి జవ్వనుల శ్రీవేంకటాద్రిపై
గోరఁ జెనకీ గోవిందుఁడు                    ॥ కొమ్మ ॥

సంపుటం-3-కీ-142

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదవైకుంఠం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

హిందోళ రేకురాగం : దేసాక్షి

కానరు నాలుగుకరములవానిని
శ్రీనాథుండని చేరఁగవలదా ॥ పల్లవి ॥

ఘనచక్రముతో గరుడనినెక్కక
కినిసి మెరయు నలకృష్ణునిని
ఘనులై ఇప్పటికాలపుమనుజులు
మునుప విష్ణుఁడని మొక్కఁగవలదా ॥ కాన ॥

పలుదేవతలకు భయములు మాన్పుచు
అలవిశ్వరూపమైనపుడు
చలము మాని యచ్చటికౌరవులును
తెలిసి దేవుఁడని కొలువఁగవలదా ॥ కాన ॥

చెప్పినయితఁడే శ్రీవేంకటమున
యెప్పుడు వరములు ఇయ్యఁగను
తప్పక యీతని దాసులవలెనే
యిప్పటివారలె యెరఁగఁగవలదా ॥ కాన ॥

సంపుటం-3-కీ-319

***

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదవైకుంఠం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

**మధ్యమావతి** రేకురాగం: రామక్రియ

విచ్చేయవయ్యా వెంకటాచలముపొంత-
కచ్చుగా నేమున్న చోటి కచ్యుత నారాయణా ॥ పల్లవి ॥

అల్లనాఁడు లంక సాధిం చందరును బొగడఁగ
మల్లడి నయోధ్యకు మరలినట్లు
యెల్లగాఁ గైలాసయాత్ర కేఁగి కమ్మర మరలి
వెల్లవిరి ద్వారకకు విచ్చేసినట్లు ॥ విచ్చే ॥

యెన్నికెతో గోమంతమెక్కి జయము చేకొని
మన్ననతో మధురకు మరలినట్లు
అన్నిచోట్లానుండి అల్లిరము లారగించ
వెన్నుఁడవై వేడుకతో విచ్చేసినట్లు ॥ విచ్చే ॥

వహికెక్కఁ ద్రిపురాలవనితల బోధించి
మహి నిందిరవొద్దికి మరలినట్లు
విహగగమన శ్రీవేంకటేశ మముఁ గావ
విహితమై నామతిలో విచ్చేసినట్లు ॥ విచ్చే ॥

సంపుటం-3-కీ-433

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదవైకుంఠం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

పున్నాగవరాళి　　　　　　　　రేకురాగం: బౌళి

నందగోపనందనుండే నాఁటిబాలుఁడు
ఇందు నేఁడే రేపల్లె నేచి పెరిగెను ॥పల్లవి॥

పువ్వువంటిమట్టియాకుపొత్తిఁ బవళించనేర్చె
యెవ్వఁడోకాని తొల్లె యీబాలుఁడు
మువ్వంకవేదములను ముద్దుమాఁట లాడనేర్చె
యెవ్వరూఁ గొంత నేర్పనేఁటికే వీనికి ॥నంద॥

తప్పటడుగు లిడఁగనేర్చె ధరణియందు నాకసమున-
నెప్పుగా రసాతలమును నొంటి తొల్లియే
రెప్పలెత్తి చూడనేర్చె రేసీఁ జెంద్రునందు పగలు
గొప్పసూర్యునందు నింకఁ గొత్త నేర్పనేఁటికే ॥నంద॥

మంచి వెన్నబువ్వ లిపుడు మలసి యారగించనేర్చె-
నంచితముగ శ్రీవేంకటాద్రిమీఁదను
యెంచి యప్పలప్పలనుచు యెనసి కాఁగిలించనేర్చె
దించరానివురముమీఁద దివ్యకాంతను ॥నంద॥

సంపుటం-2-కీ-387

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదవైకుంఠం

స్వరకర్త & గాయకులు : జి. నాగేశ్వరనాయుడు

## క్యాసెట్ నెం. 18

## అన్నమయ్య సంకీర్తనవైభవం



రాగమాలిక రేకురాగం : భూపాళం

పాలయులుక నిద్దరలు భోగించ దొరకొంటి
అలర వడి మేల్కొనవె అఖిలేశ్వర ॥ పల్లవి ॥

తరుణిమైనపుడె పరితాపసూర్యుఁడు వొడిచె
వరుసఁ జెలి కన్నుఁగలువలు మొగిచెను
మరుని సాయకపు తామరలు వికసించె
కరుణతో మేల్కొనవె కమలేశ్వర ॥ పాల ॥

కాంత నిట్టూర్పులను గాలియును నగ్నియును
వంత చెమటలవాన వరుణుండును
వింతలుగ నిన్ను సేవింతుమని యున్నారు
పంతమున మేల్కొనవె పరమేశ్వర ॥ పాల ॥

మెలుఁత పెనుఁదురుమనెడి మేఘమండలములో
నలుగడలఁ జెలఁగె సుమనసపంక్తులు
కులికి పూవులవాన గురియంగ నున్న దిదే
చలముడిగి మేల్కొనవె సర్వేశ్వర ॥ పాల ॥

కదిసి పులకలసృష్టి కడలేక పొడమించు
మదనుఁడను మానసకమలభవుఁడును
ముదిత కోపపుహరుఁడు మొనసి యున్నారిదే
నిదుర మేల్కొనవె జలనిధిశయనుఁడ ॥ పాల ॥

ఒడికముగఁ జెలిలోన నుదయరాగము వొడమె
వెడలె నదె పలుకుఁ గోవిలరవములు
పడఁతిఁ గూడితివి రవిపరవశం బీఁకనైన
కడఁగి మేల్కొనవె వేంకటరమణుఁడ ॥ పాల ॥

సంపుటం-6-కీ-175

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి.యస్. రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

కాంభోజి　　　　రేకురాగం : భూపాళం

ఎందాఁక నిద్ర నీ కిదె తెల్లవారెఁగదె
యిందిరారమణ నీ విటు మేలుకొనవే ॥పల్లవి॥

కమలనాభుఁడ నీకు గంగాదినదులెల్ల-
నమర మొకమజ్జనం బాయితముసేసె
తమితోడఁ గనకాద్రి తానే సింహాసనము
విమలమై యొప్పె నదే విచ్చేయవే ॥ఎందా॥

హరి నీకు నజుఁడు పంచాంగంబు వినిపించ
నిరతమగువాకిటను నిలిచినాఁడు
సురలు నీయవసరము చూచుకొని కొలువునకు
సరవి నాఇత్తపడి సందడించేరు ॥ఎందా॥

కామధేనువు వచ్చె కనుఁగొనుటకై నీకు
శ్రీమహాదేవి నీచేలాగు కదివో
యీమహిమ శ్రీవేంకటేశ నీకే చెల్లె
కామించి యన్నియునుఁ గైకొంటి విపుడు ॥ఎందా॥

సంపుటం- 2 -కీ- 436

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి. యస్. రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

అభేరి          రేకురాగం : శంకరాభరణం

నేఁడె సుక్కురారము నెలఁతలాల
పోఁడిమి సేవసేయరే పుణుఁగుకాపు ॥పల్లవి॥

పన్నీటి కాలువలు పారీనిఁ జూడరే
అన్నిటాఁ గొండవంటి శ్రీహరిమీఁదను
యెన్ననభిషేకమంత్రాలిదె చెప్పేరు వినరే
తిన్నని పుళుగుకాపు దేవునికి నేఁడు ॥నేఁడె॥

రాలీని కప్పురరజమిదె చూడరే
నీలమేఘమువంటి యీ నీరజాక్షుపై
తాలిమితో జాలువారీ తట్టుపుణుఁగదిగోరే
పోలింపఁ బుణుఁగుకాపు పురుషోత్తమునికి ॥నేఁడె॥

అలమేలుమంగతోడి హారాలు సేవించరే
వెలయ ధరించెను శ్రీవేంకటేశుఁడు
పలువిందులారగించె బాగాలు యియ్యరే
చెలఁగీ పుణుఁగుకాపు శేషాద్రిపతికి ॥నేఁడె॥

సంపుటం-8 కీ-153

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి.యస్.రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

మధ్యమావతి                రేకురాగం : పాళంగం

అదె శ్రీవేంకటపతి అలమేలుమంగయును
కదిసివున్నారు తమకమునఁ బెండ్లికిని                ॥పల్లవి॥

బాసికములు గట్టరో పైపై దంపతులకు
శేసపాలందియ్యరో చేతులకును
సూసకాల పేరటాండ్లు సోబానఁ బాడరో
మోసపోక యిట్టే ముహూర్తమడుగరో                ॥అదె॥

గక్కునను మంగళాష్టకములు చదువరో
తక్కక జేఁగట వేసి తప్పకుండాను
నిక్కినిక్కి చూచేరదే నెరిఁదెర దియ్యరో
వొక్కటైరి కొంగుముళ్ళు వొనరఁగవేయరో                ॥అదె॥

కంకణదారములను కట్టరో యిద్దరికిని
సుంకులఁ బెండ్లిపీఁటఁ గూచుండఁబెట్టరో
లంకె శ్రీ వేంకటేశు నలమేల్ మంగను దీవించి
అంకెలఁ బానుపుమీఁద నమరించరో                ॥అదె॥

సంపుటం- 14 -కీ- 365

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి.యస్.రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

బృందావని రేకురాగం : లలిత

ఎందునీకుఁ బ్రియమో యీ తెప్పతిరునాళ్ళు
దిందుపడె సిరులతో తెప్పతిరుణాళ్ళు ॥పల్లవి॥

పాలజలనిధిలోఁ బవ్వలించి పాము తెప్పఁ
దేలుచున్న దది దెప్పతిరుణాళ్ళు
వోలి నేకోదకమై వొక్క మఱ్ఱియాకుమీఁద
తేలుచున్న దది తెప్పతిరుణాళ్ళు ॥ఎందు॥

అమృతము దచ్చునాఁడు అంబుధిలో మంధరము
తెమలఁ దేలించు తెప్పతిరుణాళ్ళు
యమునలో కాళింగునంగపుపడిగెమీఁద
తిమిరి తొక్కిన తెప్పతిరుణాళ్ళు ॥ఎందు॥

అప్పుడు పదారువేలు అంగనలచెమటల-
తెప్పలఁ దేలిన తెప్పతిరుణాళ్ళు
వొప్పుగ శ్రీ వేంకటాద్రి నున్నతిఁ గోనేటిలోన
తెప్పిరిల్లె నేఁటనేఁట తెప్పతిరుణాళ్ళు ॥ఎందు॥

సంపుటం- 2 -కీ- 143

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి.యస్.రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

వసంత                    రేకురాగం: రామక్రియ

ఎక్కడ నీ వుద్యోగ మెటు విచ్చేసేవయ్యా
యిక్కువ నీమహిమకు నెవ్వ రెదురయ్యా ॥పల్లవి॥

పల్లించి గరుడనిపై నీ వుబ్బుననెక్క
అల్లనాఁడె పారిజాత మడవికెక్కె
పల్లదపురుద్రుఁడును బాణునివాకిలి దొక్కె
చల్లరి రాక్షసమూఁక నురసుర నుక్కె ॥ఎక్కడ॥

గరుడినిపై నీవు కడుఁ బేరెములువార
ధలజలధరుల నమృతములు దేరె
నిరతిఁ గంసాదులనెత్తురు టేరులు వారె
పరులు నీ కెదిరిన పగయెల్ల దీరె ॥ఎక్కడ॥

బంగారు గరుడనిపై నీవు వీదులేఁగ
చెంగట శ్రీవేంకటేశ సిరులుమూఁగె
సంగతి నలమేల్మంగ సంతసాన విఱవీగె
పొంగారు దేవదుందుభులు పైపై వాఁగె ॥ఎక్కడ॥

సంపుటం - 4 - కీర్తన - 365

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం

స్వరకర్త : పి.యస్.రంగనాథ్

గాయకులు : వాణీజయరాం

అఠాణా రేకురాగం : సాళంగనాట

దేవదేవుఁ డెక్కె నదె దివ్యరథము
మావంటివారికెల్ల మనోరథము ॥పల్లవి॥

జగతి బాలులకై జలధులు వేరఁజేసి
పగటునఁ దోలెనదె పైఁడిరథము
మిగులఁగఁ గోపగించి మెరయురావణుమీఁద
తెగి యెక్కి తోలేనదె దేవేంద్రరథము ॥దేవ॥

దిక్కులు సాధించి సీతాదేవితో నయోధ్యకుఁ
బక్కన మరలిచెఁ బుష్పకరథము
నిక్కి నరకాసురుపై నింగిమోవ నెక్కి తోలె
వెక్కసపురెక్కలతో విష్ణురథము ॥దేవ॥

బలిమి రుక్మిణిఁ దెచ్చి పరులగెలిచి యెక్కె
అలయేఁగుబెండ్లికల్యాణరథము
యెలమి శ్రీవేంకటాద్రి నలమేలుమంగఁ గూడి
కలకాలమును నేఁగె ఘనమైనరథము ॥దేవ॥

సంపుటం 1-కీ-400

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి. యస్. రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

**అమీర్‌కల్యాణి** రేకురాగం : వరాళి

వరుసతో సాసముఖా వసంతపూర్ణిమ నేఁడు
సిరుల యీవిభవాలు సేవించరో ॥పల్లవి॥

లలితపు గోవిందుఁడు లక్ష్మీమండపమందున్న
వలరాజదివో కొలువఁగ వచ్చెను
వెలిఁ జంద్రుఁడు తోడనే వెల్లగొడగటు వట్టె
సులభానఁ బవనుఁడు సురటి విసరెను ॥వరుస॥

పొందుగా వసంతుఁడు పువ్వులఁ బూజించవచ్చె
కందువతోఁ దుమ్మిదలు గానముసేసె
సందడించి చిలుకలు చదువఁజొచ్చె పద్యాలు
గొందినే కట్టిగవారై కోవిలలుగ్గడించె ॥వరుస॥

రతిదేవి మొదలైన రమణులు నాట్యమాడి
రతివసంతమాడె మేఘావళి యెల్ల
తతి శ్రీవేంకటగిరిఁ దావుకొని యిందునందూ
మితిమీరఁగా మొక్కేరు మెరసి దేవతలు ॥వరుస॥

సంపుటం-7-కీ-445

★★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త : పి.యస్.రంగనాథ్
గాయకులు : వాణీజయరాం

185

షణ్ముఖప్రియ　　　　　　　రేకురాగం: సామంతం

విజయపుటమ్ము వేసె వేంకటేశుఁడు
విజయునిసఖుఁడు యీవేదమూరితి　　　　　॥ పల్లవి ॥

పాటితెంచి దశకంఠుపదిశిరసులమీఁద
ఆటికినమ్ము వేసె నాదిదేవుఁడు
ఆఁటిడిసేనలతోడ నంబుధిమీఁద వేసె
వేటాకయమ్ము దొడిగి విష్ణుదేవుఁడు　　　　　॥ విజ ॥

చాలుగ నేడుదాళ్ల సర్పము నొక్కటిగాఁగ
ఆలములో నమ్మువేసె నఖిలేశుఁడు
ఆలించి రుక్మిణిఁ బెండ్లియాడునాఁడు వైరులపై
జాలియమ్ము వేసెను విజయకృష్ణుఁడు　　　　　॥ విజ ॥

భజన నిందిరఁగూడి పంతమున నమ్మువేసె
విజయదశమిని శ్రీవేంకటేశుఁడు
సుజనుల దేవతల సారిది నిందరిఁ గాచు
విజయము చేకొనె విష్ణుదేవుఁడు　　　　　॥ విజ ॥

సంపుటం-3-కీ-472

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త　　: పి.యస్.రంగనాథ్
గాయకులు　　: వాణీజయరాం

ఆనందభైరవి　　　　రేకురాగం: దేవగాంధారి

బడలెను పానుపు పరచరే
అడుగరే యిదియేమియని చెలులు　　॥ పల్లవి ॥

చెలపచెమటలు మైఁ జిప్పిలీని
అలసి వచ్చినాఁడు నేఁ డదే విభుఁడు
చలువగాఁ గప్రము పైఁ జల్లఁగదరే
వెలయ సురటిఁగొని విసరరే　　॥ బడ ॥

పొనుగు నిట్టూరుపుల బుసకొట్టీని
పనిసేసి వచ్చినాఁ డప్పటి విభుఁడు
తనివారఁ జల్లనిగందము మెత్తరే
వినువుగఁ బన్నీరు నించరే　　॥ బడ ॥

దాఁగక దప్పి మోవులు దడిపీని
కాఁగి వచ్చినాఁడు శ్రీవేంకటవిభుఁడు
పొఁగి వాసించినబాగా లియ్యరే
చేఁగదేర నన్ను నేలె సేవలెల్లాఁ జేయరే　　॥ బడ ॥

సంపుటం-19-కీ-122

***

క్యాసెట్ పేరు　: అన్నమయ్య సంకీర్తనవైభవం
స్వరకర్త　: పి.యస్.రంగనాథ్
గాయకులు　: వాణీజయరాం

క్యాసెట్ నెం. 19

అన్నమయ్య పదమందాకిని



**కల్యాణి** **రేకురాగం : సామంతం**

నగధర నందగోప నరసింహా వో-
నగజవరద శ్రీ నారసింహా ॥పల్లవి ॥

నరసింహా పరంజోతి నరసింహా వీర-
నరసింహా లక్ష్మీనారసింహా
నరసఖ బహుముఖ నారసింహా వో-
నరకాంతక జేజే నారసింహా ॥నగ॥

నమో నమో పుండరీకనారసింహా వో-
నమితసురాసురనారసింహా
నమకచమకహిత నారసింహా వో-
నముచిసూదనవంద్య నారసింహా ॥నగ॥

నవరసాలంకార నారసింహా వో-
నవనీతచోర శ్రీనారసింహా
నవగుణవేంకటనారసింహా వో-
నవమూర్తి మండెమునారసింహా ॥నగ ॥

సంపుటం 1-కీ-259

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదమందాకిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : ఎస్.పి. శైలజ

హిందోళ　　　　　　　　　　　రేకురాగం: శ్రీరాగం

ఇలువేల్పితఁడే ఇందరికిని మరి
పలువేల్పులతో పని యిఁకనేలా　　　　　॥పల్లవి॥

కమలారమణునికరుణేకాదా
అమరులుగొనియెడియమృతము
అమితపుశ్రీహరి యాధారముగాదా (గద?)
నెమకేటిప్రాణులు నిలిచినభూమి　　　　　॥ఇలు॥

దనుజాంతకుబొడ్డుతామెర కాదా
జననకారణము సర్వమునకు
మనికై హరిసతిమహిమే కాదా
నినుపై భువిలో నిండినసిరులు　　　　　॥ఇలు॥

యితనికొడుకు రచనింతాఁగాదా
సతులపతులసంసారరతి
గతి శ్రీవేంకటపతిలోకమె వు-
న్నతివైకుంఠపునగరపుముక్తి　　　　　॥ఇలు॥

సంపుటం - 4 - కీర్తన - 133

★ ★ ★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య పదమందాకిని

స్వరకర్త　: పి.యస్. రంగనాథ్

గాయకులు　: ఎస్.పి. శైలజ

పంతువరాళి　　　　రేకురాగం : లలిత

భావించువారలపాలిభాగ్య మితఁ
డావలనీవల నంతర్యామి　　　॥పల్లవి॥

యీశ్వరేశ్వరుఁడు యితఁడు దివిజులకు
శాశ్వతమూరితి జగములకు
విశ్వాత్మకుఁ డీ వివిధజీవులకు
ఐశ్వర్యము మా యంతర్యామి　　　॥భావిం॥

నిత్యుఁ డితఁ డొకఁడె నెరిఁ గాలములకు
సత్యం బితఁడు చదువులకు
ప్రత్యక్షం బిదె భక్తకోటికిని
అత్యంతము మా యంతర్యామి　　　॥భావిం॥

గుణి నిర్గు ణితఁడు గురుమునిజనులకు
ప్రణవము వేదాంతపంక్తులకు
ప్రణుతి శ్రీవేంకటపతి లోకులకితఁ
డణురేణుపూర్ణుఁ డంతర్యామి　　　॥భావిం॥

సంపుటం - 4 - కీర్తన - 19

★★★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య పదమందాకిని

స్వరకర్త　: పి.యస్. రంగనాథ్

గాయకులు　: ఎస్.పి. శైలజ

హంసధ్వని రేకురాగం: మంగళకౌశిక

భారకుఁ డతఁడే బంధువుఁ డతఁడే
చేరితి మతనినే చెంచెలమేలా ॥పల్లవి॥

చెనకునాయుధము చేతఁ గలిగితే
ఘననిర్భయుఁడై కడఁగీనట్ల
అనంతాయుధుఁ డాతుమనుండఁగ
వెనుకొని యెందుకు వెఱవఁగనేలా ॥భార॥

భువి నొకరాజుఁ బొందుగఁ గొలిచిన
యివల నచ్చికం బెరఁగఁడట
భువనరక్షకుఁడె పొదిగొని యేలఁగ
వివరించి యొరుల వేఁడఁగనేలా ॥భార॥

తోవ నిధానము దొరకినయప్పుడే
యేవిధములు మరి యెంచఁడట
శ్రీవేంకటపతి చేకొని కావఁగ
భావన నితరోపాయములేలా ॥భార॥

సంపుటం - 4 - కీర్తన - 354

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదమందాకిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : ఎస్.పి. శైలజ

**మోహన** **రేకురాగం : గౌళ**

త్రిజగముల నెరుఁగు దేవదేవుఁడు
అజునిజనకుఁడై నఆదినారాయణుఁడు ॥ పల్లవి ॥

గరుడనిమీఁద నెక్కి ఘనచక్రము చేఁబట్టి
పరమపదాననుండి పరతెంచి
మురిపేన కరిఁ గాచి మొసలిఁ దుంచినవాఁడు
అరుదైనప్రతాపపు ఆదినారాయణుఁడు ॥ త్రిజ ॥

కనకాంబరము గట్టి కౌస్తుభము మెడఁ బెట్టి
వెనువెంట శ్రీసతి సేవించుచుండఁగా
పనివూని జయముతో పాంచజన్యము వట్టి
అనిశముఁ గరుణించీ నాదినారాయణుఁడు ॥ త్రిజ ॥

త్రిదశులు నుతియించ దిక్కులెల్లా నుల్లసిల్ల
ముదమున దాసులెల్లా మొక్కఁగాను
వదల కెల్లవారికి వరము లిచ్చీ వాఁడే
అదె శ్రీవేంకటవిభుఁ డాదినారాయణుఁడు ॥ త్రిజ ॥

సంపుటం-3-కీ-523

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదమందాకిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : పి.యస్. రంగనాథ్ & యస్.పి.శైలజ

**వలజి** **రేకురాగం : శంకరాభరణం**

అలివేణినిఁ బెండ్లాడవయా
చెలులవిన్నపము చేకొనవయ్యా ॥ పల్లవి ॥

సొలపులఁ దొలితొలి చూచినచూపులు
కొలఁదిమీర నుంకువలాయ
చెలఁగి చేతులను సేసినసన్నలు
తలఁపఁగ నలుగడఁ దలఁబాలాయ ॥ అలి ॥

ననుపున సెలవుల నవ్వినవవ్వులు
గొనకొనఁగఁ బాలకూళ్ళాయ
అనువుగ ప్రియమున నాడినమాటలు
మనసిజతంత్రపుమంత్రములాయ ॥ అలి ॥

వేడుకకాఁగిటివినయపు సేఁతలు
కూడినకూటపుగురులాయ
యీడనె శ్రీవేంకటేశ యేలితివి
తోడలమేల్మంగ దోమట్లాయ ॥ అలి ॥

సంపుటం-19-కీ-18

***

క్యాసెట్ పేరు : **అన్నమయ్యపదమందాకిని**

స్వరకర్త : **పి.యస్. రంగనాథ్**

గాయకులు : **ఎస్.పి.శైలజ**

194

**బేహాగ** రేకురాగం: సామంతం

కనుఁగొనవయ్యా కలికిని
కొలువునఁ జిలుకలకొలికిని ॥ పల్లవి ॥

వదనకమల మటువంచి
పొదిగొనుచూపులఁ బొంచి
మెదలేటికళలను మించి
అదె నీపయిఁ జెలి యాసలునించీ ॥ కనుఁ ॥

మునుకొని చేతుల మొక్కి
నినుపుఁదమకముల నిక్కి
తనియనిమాఁటల దక్కి
పనివడి నీపాదము దొక్కీ ॥ కనుఁ ॥

పలురాగంబులఁ బాడి
వలవంతల వసివాడి
యెలమిని శ్రీవేంకటేశ పై యాడి
అలమేల్మంగ నిన్నంకెలఁ గూడీ ॥ కనుఁ ॥

సంపుటం-18-కీ-308

***

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదమందాకిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : ఎస్.పి.శైలజ

**మిశ్రమాండ్** రేకురాగం : భైరవి

కోవిల పలుకదు కొమ్మావిలతల
దైవిక మిదివో తలకిందాయు ॥ పల్లవి ॥

ఇటునటు యినుఁడిదె యెండలు గాసీ
పటుగతి గిరుల నభములందు
అటువలెఁ గప్పిన యంధకారమిదె
విటలపుటలుకల విక్కములాయ ॥ కోవి ॥

వెగటునఁ దోఁటల వెన్నెలగాసీ
ఒగిఁ గలువకొలఁకులుబ్బఁగను
అగపడి అటువలెనైనాఁ జెలి నీ-
మొగమునఁ గోపము ముచ్చటలాయ ॥ కోవి ॥

సారిది నలుగడలఁ జుక్కలు గాసీ
నరుదుగ నే నిట్లయినాను
తిరువేంకటగిరి దేవుని కౌఁగిట
కరుణ మన్మథ గ్రహణంబాయ. ॥ కోవి ॥

సంపుటం-5-కీ-44

***

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదమందాకిని

స్వరకర్త : పి.యస్. రంగనాథ్

గాయకులు : ఎస్.పి. శైలజ

కాపి రేకురాగం: బౌళి

పెట్టని కోటిందరికిఁ బెండ్లికొడుకు బొమ్మఁ
బెట్టె నసురలకెల్లఁ బెండ్లికొడుకు ॥పల్లవి॥

పెల్లగించి భూమెత్తీఁ బెండ్లికొడుకు వాఁడె
పిల్లఁగోవి రాగాల పెండ్లికొడుకు
పెల్లైన యీవుల పెండ్లికొడుకు వాఁడె
పిల్లఁదీపుపెన్నుద్ది పెండ్లికొడుకు ॥పెట్టని॥

పెంచెపు శిరసుపాగ పెండ్లికొడుకు గుం-
పించిన కోపగించీఁ బెండ్లికొడుకు
పెంచకప్పుడే పెరిగెఁ బెండ్లికొడుకు వల-
పించెఁ జక్కనిసిరిఁ బెండ్లికొడుకు ॥పెట్టని॥

పెంటపెరుగులదొంగ పెండ్లికొడుకు భూమిఁ
బెంటి పోతులఁ గూరిచెఁ బెండ్లికొడుకు
గెంటులేని వేంకటగిరిమీఁదను వాఁడె
పెంట వెట్టుకున్నవాఁడు పెండ్లికొడుకు ॥పెట్టని॥

సంపుటం-5 కీ-186

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదమందాకిని

స్వరకర్త : పి.ఎస్. రంగనాథ్

గాయకులు : ఎస్.పి. శైలజ

మాళవిగౌళ　　　　　　　　　　రేకురాగం: పాడి

ఒఱపో మెఱుపో వొయ్యారమో నీకు
వెఱతుమయ్య గోవిందుఁడా　　　　　॥ పల్లవి ॥

కపటమో నిజమో కరుణయొ కోపమో
వుపచారమో వుపతాపమో
నిపుణత త (ఁద?) నపై నెయ్యమే సేసేవు
విపరీతము గోవిందుఁడా　　　　　॥ ఒఱ ॥

ననుపో నగవో నయమో ప్రియమో
చనవో చలమో సరసమో
కనుకూరిమియో గయ్యాళితనము
వెనుతగిలేవు గోవిందుఁడా　　　　　॥ ఒఱ ॥

మంకో మరులో మదమో ముదమో
జంకో లంకో జగడమో
శంకలేక నను సరుగనఁ గూడితి
వేంకటగిరి గోవిందుఁడా　　　　　॥ ఒఱ ॥

సంపుటం-5-కీ-129

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదమందాకిని
స్వరకర్త : పి.యస్. రంగనాథ్
గాయకులు : యస్.పి.శైలజ

క్యాసెట్ నెం. 20

అన్నమయ్య పదకలశి



199

సౌరాష్ట్రం రేకురాగం: సౌరాష్ట్రం

విడువ విడువ నింక విష్ణుఁడ నీపాదములు
కడఁగి సంసారవార్ధి కడుముంచుకొనిన ॥పల్లవి॥

పరమాత్మ నీవెందో పరాకైయున్నాను
పరగ నన్నింద్రియాలు పరచినాను
ధరణిపైఁ జెలరేఁగి తనువు వేసరినాను
దురితాలు నలువంకఁ దొడికి తీసినను ॥విడు॥

పుట్టుగు లిట్టె రానీ భువి లేక మాననీ
వట్టి ముదిమైన రానీ వయసే రానీ
చుట్టుకొన్నబంధములు చూడనీ వీడనీ
నెట్టుకొన్నయంతరాత్మ నీకు నాకుఁ బోదు ॥విడు॥

యీదేహమే యయిన ఇఁక నొకటైనాను
కాదు గూడదని ముక్తి కడకేఁగినా
శ్రీదేవుఁడవైన శ్రీవేంకటేశ నీకు
సోదించి నీశరణమె చొచ్చితి నే నిఁకను ॥విడు॥

సంపుటం - 4 - కీర్తన - 206

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదకలశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

బిలహరి　　　　రేకురాగం: తెలుఁగుకాంబోది

ఇందునే తుదిపద మెక్కి రిందరును
మందరధర నీమహిమిదివో　　　　॥ పల్లవి ॥

మరిగినపుణ్యులమతిలో కోరిక
పరమపుహరి నీపాదములు
గరిమ గోపికలు గావలెనన్నది
హరి నీసంభోగ మదియేపో　　　　॥ ఇందు ॥

పొంచి వేదములు పొగడెడియర్థము
అంచెల గుణకథ లవి నీవి
పంచి యజ్ఞములఫలమై యున్నవి
నించి దేవ నీ నిజపూజలెపో　　　　॥ ఇందు ॥

కైవల్యమునకుఁ గడుఁ దెరువై నది
ఆవల నీశరణాగతియే
శ్రీవేంకటేశ్వర చెప్పె మాగురుఁడు
మావద్ద నిదె నీ మంత్రమెపో　　　　॥ ఇందు ॥

సంపుటం-3-కీ-548

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య పదకలశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

మోహన                    రేకురాగం : సామంతం

చలువకు వేఁడికి సరికి సరి
కలదిఁక హరి నీ కరుణే మాకు ॥పల్లవి॥

కాయము గలిగినఁ గలుగుఁ దోడనే
పాయపుమదములు పై పైనే
రేయిదు తనుఁ గని రుచులే వెదకును
యేయెడ హరి నిను నెరుఁగుట యెపుడో ॥చలు॥

కడుపు నిండితే ఘనమై నిండును
బడిఁ బంచేంద్రియపదిలములు
విడువ వాసలును వెలయు బంధములు
కడగని మోక్షము గైకొనుటెపుడో ॥చలు॥

పెక్కులు చదివిన పెనఁగుఁ దోడనే
తెక్కుల పలు సందేహములు
యెక్కువ శ్రీవేంకటేశ నీవె మా-
నిక్కపు వేల్పవు నీచిత్త మిఁకను ॥చలు॥

సంపుటం - 4 - కీర్తన - 213

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదకలశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

మలహరి రేకురాగం : మలహరి

సకలముఁ జదివిన శాస్త్రము లెఱిఁగిన
శుకబ్రహ్మవాదు లిటు చూపినది ॥ పల్లవి ॥

భవభవములకును ప్రకృతులు వేరే
భువి నామరూపములు వేరే
యివల నీదాస్యంబెప్పుడు నొకటే
కవిసిననీమాయఁ గడచినది ॥ సక ॥

మతము మతమునకు మార్గము వేరే
అతిసంశయములు అవి వేరే
గతి నీశరణము గలిగినదొకటే
యితవగుమోక్షం బిచ్చేది ॥ సక ॥

జాతిజాతియాచారము వేరే
ఆతల మోక్షంబది యొకటే
శ్రీతరుణీశ్వర శ్రీవేంకటేశ్వర
చేత మాగురుఁడు చెప్పినది ॥ సక ॥

సంపుటం-3-కీ- 488

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదకలశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

**అరభి** **రేకురాగం : దేవగాంధారి**

తప్పు లెంచ కిఁక దరిచేర్చవయ్యా
చెప్పనేల నీచిత్తమయ్యా ॥ పల్లవి ॥

కలిదోషహరణ కర్మవిదారణ
సులభపునీదాసులమయ్యా
కలిగినశరణాగతవజ్రపంజర
వలనగునీమరఁగువారమయ్యా ॥ తప్పు ॥

దురితనివారణ దుఃఖవిమోచన
దొరకొని నీభక్తులమయ్యా
కరిరాజవరద కరుణాసముద్ర
సరి నిను నమ్మిన జంతులమయ్యా ॥ తప్పు ॥

శ్రీకాంతప్రియ శ్రీవేంకటేశ్వర
కైకొన్న నీకింకరులమయ్యా
మాకేల యితరపుమతదైన్యంబులు
పైకొనఁ బోఁజేసి పాలించవయ్యా ॥ తప్పు ॥

సంపుటం-3-కీ- 435

***

క్యాసెట్ పేరు : **అన్నమయ్య పదకలశి**

స్వరకర్త & గాయకులు : **మంగళంపల్లి బాలమురళీకృష్ణ**

**లలిత** **రేకురాగం: లలిత**

వింటిమి నీకతలు కంటిమి నీమాయలు
బంటుల మచ్యుత నీపాలివారమయ్యా ॥ పల్లవి ॥

కలిగిరి నీవల్లనే కడఁగి బ్రహ్మాదులు
నిలిచిరి సురలెల్లా నీవల్లనే
తెలిసిరి మునులెల్లా దేవుఁడవు నీవేయని
చలపట్టి హరి నీకు శరణనేమయ్యా ॥ వింటి ॥

నుతియించీ వేదములు నోరార నీమహిమ
గతి యాయ వైకుంఠమే ఘనులకెల్లా
ప్రతిలేనినీరూపే భావించేరు యోగీంద్రులు
తతితో శ్రీపతి నీకే దాసులమయ్యా ॥ వింటి ॥

ఆదె నీచక్రముచేత నడఁగి రసురలెల్లా
బదికిరి విప్రులు నీపాదసేవను
పొదలి శ్రీవేంకటేశ పొంది నీకరుణచేత
మొదల వెనక నీకే మొక్కేమయ్యా ॥ వింటి ॥

సంపుటం-3-కీ-546

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదకలశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

కాంపడ    రేకురాగం: సాళంగనాట

కంటిరా వింటిరా కమలనాభునిశక్తి
వొంటి నితనిశరణ మొకటే వుపాయము ॥పల్లవి॥

యీతనినాభిఁ బొడమె యెక్కువైనబ్రహ్మయు
యీతఁడే రక్షించినాఁడు యింద్రాదుల
యీతఁ డాకుమీఁదఁ దేలె నేకార్ణవమునాఁడు
యీతఁడే పో హరి మనకిందరికి దైవము ॥కంటి॥

యీతఁడే యసురబాధ లిన్నియుఁ బరిహరించె-
నీతనిమూఁడడుగులే యీలోకాలు
యీతఁడే మూలమంటే నేతెంచి కరిఁ గాచె
నీతనికంటే వేల్పు లిఁక మరి కలరా ॥కంటి॥

యీతఁడే వైకుంఠనాథుఁ డీతఁడే రమానాథుఁ
డీతఁడే వేదోక్తదైవ మిన్నిటాఁ దానె
యీతఁడే అంతర్యామి యీ చరాచరములకు
నీతఁడే శ్రీ వేంకటేశుఁ డిహపరధనము ॥కంటి॥

సంపుటం-2-కీ-470

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదకలశి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

## క్యాసెట్ నెం. 21

## అన్నమయ్య పదసరని



నాగస్వరావళి　　　　రేకురాగం: మంగళకౌశిక

విడువవో మాయా విష్ణువధీనము
వొడలిది నీ కెందు నునికే లేదు　　　　॥ పల్లవి ॥

శ్రీపతినామము చేకొనేనాలుక
యేపాపములకు నెడలేదు
దాపగుగోవిందుఁ దలఁచినమనసిది
కోపముల కిరవుకొన నెడలేదు　　　　॥ విడు ॥

నెలవుగ హరికథ వింటెను వీనుల
కలిదోషము లిక్కడ లేవు
అలరినజన్మం బచ్యుత శరణని
నిలిచె దుఃఖములనివారణము　　　　॥ విడు ॥

శ్రీవేంకటపతిఁ జేరె నాత్మ యిది
భావవికారము పని లేదు
దైవాధీనము తత్త్వవిచారము
వేవేలుకర్మపువిధులే లేవు　　　　॥ విడు ॥

సంపుటం-3-కీ-424

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య పదసరసి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

ఖరహరప్రియ(మధ్యమశ్రుతి) రేకురాగం : మాళవిగౌళ

భావించి చూడరే పడఁతులాల
చేవదేరి మహిమలు చెలఁగినట్టుండెను ॥ పల్లవి ॥

పరమపురుషునికి పచ్చకప్పురముకాఁపు
తిరుమేన నమరెను తెల్లనికాంతి
ధరలోఁ బాలజలధి తచ్చేటివేళను
మురిపెమై తుంపురులు ముంచినయట్టుండెను ॥ భావిం ॥

తవిలి యీదేవునికి తట్టుపుణుఁగుకాఁపు
నవమై మేన నమరె నల్లనికాంతి
తివిరి గోవర్ధనమెత్తిననాఁడు నిండుకొని
ధ్రువమై మేఘకాంతులు తొలఁకినట్టుండెను ॥ భావిం ॥

శ్రీవేంకటేశునికి సింగారించిన సొమ్ములు
భావించ మేన నమరె బంగారుకాంతి
తావుగా నలమేల్మంగ తనవుర మెక్కఁగాను
వేవేలుసంపదలెల్లా వెలసినట్టుండెను ॥ భావిం ॥

సంపుటం-23-కీ-154

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదసరసి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

అసావేరి　　　　రేకురాగం: దేవగాంధారి

మాయామోహము మానదిది
శ్రీయచ్యుత నీచిత్తమే కలది　　॥ పల్లవి ॥

యెంతవెలుఁగునకు నంతేచీఁకటి
యెంత సంపదకు నంతాపద
అంతటా నౌషధ మపథ్యమును సరి
వింతే మిగిలెను వేసటే కలది　　॥ మాయా ॥

చేసినకూలికి జీతమునకు సరి
పూసినకర్మభోగము సరి
వాసులజన్మము వడి మరణము సరి
ఆసల మిగిలిన దలపే కలది.　　॥ మాయా ॥

మొలచినదేహము ముదియుటకును సరి
తలఁచినదైవము తనలోను
యిలలో శ్రీవేంకటేశ నీ కరుణ-
గలిగినమాకెల్ల ఘనతే కలది　　॥ మాయా ॥

సంపుటం-3-కీ-566

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య పదసరసి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

**శంకరాభరణం** **రేకురాగం : శంకరాభరణం**

వేదము దీర్చదు వేరే శాస్త్రములు
యేదియుఁ దీర్చదు యిది నీమాయ ॥ పల్లవి ॥

నీవల్ల బ్రదికిరి నిండుదేవతలు
నీవల్ల నసురలు నెఱిఁజెడిరి
ఆవల నిందరి కాత్మవు నీవే
చేవదేరె నీచిక్కులే భువిని ॥ వేద ॥

నెమ్మిఁ బాండవుల నీవారంటివి
కమ్మర విడిచితి కౌరవుల
యిమ్ముల నీవావి యిద్దరికొకటే
తెమ్మలాయ నీతీరనిచిక్కు ॥ వేద ॥

జగమున నీదే స్వతంత్రమెల్లా
నెగడినజీవులు నీవారు
తగు శ్రీవేంకటదయివమ యిన్నియు
తెగి నీదాసులు తెలిసినచిక్కు ॥ వేద ॥

సంపుటం-3-కీ-565

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదసరసి
స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

211

ఆరభి　　　　　　　　　　　　రేకురాగం: దేవగాంధారి

ఇతరదేవతల కిది గలదా
ప్రతి వేరీ నీప్రభావమునకు　　　　　　　　॥ పల్లవి ॥

రతిరాజజనక రవిచంద్రనయన
అతిశయశ్రీవత్సాంకుఁడవు.
పతగేంద్రగమన పద్మాసతీపతి
మతి నిను దలఁచిన మనోహరము　　　　　　॥ ఇత ॥

ఘనకిరీటధర కనకాంబర పా-
వన క్షీరాంబుధివాసుఁడవు
వనజచక్రధర వసుధావల్లభ
నినుఁ బేరుకొనిన నిర్మలము　　　　　　　॥ ఇత ॥

దేవపితామహ త్రివిక్రమ హరి
జీవాంతరాత్మక చిన్మయుఁడా
శ్రీవేంకటేశ్వర శ్రీకర గుణనిధి
నీవార మనుటే నిజసుఖము　　　　　　　॥ ఇత ॥

సంపుటం-3-కీ-44

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య పదసరసి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

పూర్వికల్యాణి రేకురాగం : బౌళిరామక్రియ

పలికేటివేదమె ప్రమాణము
తలఁచిన వారికి తత్త్వము సుండీ ॥పల్లవి॥

నరహరి యజాండనాయకుడు
సురలితనినే సంస్తుతించిరి
పురుషోత్తముఁ డిదె భూమికి - యీ
హరిఁ గొలువనివా రసురలు సుండీ ॥పలి॥

కమలారమణుఁడె ఘనుఁడు
అమరులె మ్రొక్కుదు రాతనికి
విమతులఁ దునిమె విష్ణుఁడు
తమిఁ బూజించక తగు గతి లేదు ॥పలి॥

భావజజనకుఁడు బ్రహ్మము
సోవగఁ గొలిచిరి శుకాదులు
శ్రీవేంకటపతిచెలువుఁడు
దైవశిఖామణిఁ దలఁచరో బుధులు ॥పలి॥

సంపుటం - 4 - కీర్తన - 210

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదసరసి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

213

గుండక్రియ రేకురాగం : గుండక్రియ

ఇతరచింత లిఁక నేమిటికి
అతఁడే గతియై అరసేటివాఁడు ॥ పల్లవి ॥

కర్మమూలమే కాయము నిజ-
ధర్మమూలమే తనయాత్మ
అర్మిలి రెంటికి హరియొకఁడే
మర్మ మీతఁడే మనిపేటివాఁడు ॥ ఇత ॥

బహు భోగమయము ప్రపంచము
విహితజ్ఞానము నిజముక్తి
ఇహపరములకును యీశ్వరుఁడే
సహజపుఁగర్తై జరపేటివాఁడు ॥ ఇత ॥

అతిదుఃఖకరము లాసలు
సతతసుఖకరము సమవిరతి
గతి యలమేల్మంగతో శ్రీవేంకట-
పతి యొకఁ డిన్నిటఁ బాలించువాఁడు ॥ ఇత ॥

సంపుటం-3-కీ-22

***

క్యాసెట్ పేరు : అన్నమయ్యపదసరసి

స్వరకర్త & గాయకులు : మంగళంపల్లి బాలమురళీకృష్ణ

క్యాసెట్ నెం. 2 2

అన్నమయ్య మణిదీపాలు



**మలహరి** **రేకురాగం: మలహరి**

శరణంబితఁడే సకలము నాకును
వెరవున మనసా వెతకవో యితని ॥పల్లవి॥

అభయం బొసఁగేటియతఁ డెవ్వఁడు మును
యిభరక్షకుఁడతఁ డెవ్వఁడు
వుభయవిభూతుల కొడయం డెవ్వఁడు
ప్రభు వతఁడే నాపాలిదేవుఁడు ॥శరణం॥

శరణాగతులకు సరి దా పెవ్వఁడు
యిరువుగ శ్రీపతి యెవ్వఁడు
అరిదుష్టదైత్యహంతకుఁ డెవ్వఁడు
పరమును నతఁడే నాపాలిదేవుఁడు ॥శరణం॥

ఆదిశంఖచక్రాయుధుఁ డెవ్వఁడు
యేదెసఁ బూర్ణు డెవ్వఁడు
వేదమయుఁడు శ్రీవేంకటపతియై
పాదాయ నిదె నాపాలిదేవుఁడు ॥శరణం॥

సంపుటం - 4 - కీర్తన - 403

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య మణిదీపాలు
స్వరకర్త : చెంగల్‌పట్టు రంగనాథన్
గాయకులు : మణికృష్ణస్వామి

**ముఖారి** రేకురాగం : ముఖారి

ఆదిమూలమే మాకు నంగరక్ష
శ్రీదేవుఁడే మాకు జీవరక్ష ॥పల్లవి॥

భూమిదేవిపతియైనపురుషోత్తముఁడె మాకు
భూమిపై నేడ నుండినా భూమిరక్ష
ఆమనిజలధిశాయిఅయిన దేవుఁడే మాకు
సామీప్యమందున్న జలరక్ష ॥ఆది॥

మ్రోయుచు నగ్నిలో యజ్ఞమూర్తియైన దేవుఁడే
ఆయములు దాఁకకుండా నగ్నిరక్ష
వాయుసుతు నేలినట్టి వనజనాభుఁడే మాకు
వాయువందుఁ గందకుండా వాయురక్ష ॥ఆది॥

పాదమాకసమునకుఁ బారఁజాఁచే విష్ణువే
గాదిలియై మాకు నాకాశరక్ష
సాదించి శ్రీవేంకటాద్రి సర్వేశ్వరుఁడే మాకు
సాదరము మీరినట్టి సర్వరక్షా ॥ఆది॥

సంపుటం - 4 - కీర్తన - 49

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య మణిదీపాలు

స్వరకర్త : చెంగల్‌పట్టు రంగనాథన్

గాయకులు : మణీకృష్ణస్వామి

వరాళి　　　　　　　రేకురాగం: వరాళి

మోవుల చిగురుల చిమ్ముల వేదము
ఆవుల మందలలోని ఆవేదము　　　　　　　॥పల్లవి॥

మంచముపైఁ జదివేది మరవకుమీ
కొంచెపు లేఁబలుకుల కొనవేదము
పించెపు శిరసుతోడఁ బిన్ననాఁడే చదివిన
తుంచి తుంచిన మాటల తొలువేదము　　　　　　　॥మోవు॥

చల్లలమ్మే గొల్లెతల చక్కనిజంకెనలకు
గొల్లపల్లెలోన దొరకొన్న వేదము
తల్లిబిడ్డలనక యందరినొక్కవావిగా
పిల్లఁగోవి నేరిపిన పెనువేదము　　　　　　　॥మోవు॥

పంకజభవాదుల బడిబడిఁ జదివించే
లంకెలు చెలఁగిన మేలపువేదము
వేంకటనగముమీఁద వెలయ నిందిరఁగూడి
కొంకక చదివిన చొక్కుల వేదము.　　　　　　　॥మోవు॥

సంపుటం-5 కీ-271

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య మణిదీపాలు
స్వరకర్త : చెంగల్‌పట్టు రంగనాథన్
గాయకులు : మణీకృష్ణస్వామి

బౌళి　　　　　　　　రేకురాగం: బౌళి

ఏమిసేయుదు నింతయు నీమాయ
సామజవరద నా చందమిది　　　　　　॥పల్లవి॥

జలములోపలనున్నచందురునీడవలె
నలుగడలఁ గదలీ నామనసు
పెలుచు మేఘములు గప్పిన సూర్యునివలె
వెలుఁగదు నాలోని విజ్ఞానము　　　　　　॥ఏమి॥

కడఁగి యాకసమున గాలియణఁగినట్లు
వడిఁగానరాదు నా వైరాగ్యము
ముడిగిముత్తెపుఁజిప్పముత్యమువిధంబున
జడిసీ నాలోని సాత్వికము　　　　　　॥ఏమి॥

యిప్పుడిట్టె శ్రీవేంకటేశ నీకృపవలె
వుప్పతిల్లె నిజభక్తి యొక్కటై నీపై
కప్పిన నీసేవవలెఁ గన్న నిధానమువలె
అప్పసమై నిలిచె బ్రహ్మానందము　　　　　　॥ఏమి॥

సంపుటం - 4 - కీర్తన - 348

★ ★ ★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య మణిదీపాలు

స్వరకర్త　: చెంగల్‌పట్టు రంగనాథన్

గాయకులు　: మణీకృష్ణస్వామి

**లలిత** **రేకురాగం : లలిత**

ఆచారవిచారా లవియు నే నెరఁగ
వాచామగోచరపువరదుఁడ (వు) నీవు ॥పల్లవి॥

తపమొక్కటే నాకుఁ దగునీశరణనుట
జపమొక్కటే నిన్ను సారెకు నుతించుట
వుపమొక్కటే నీవె వున్నతుఁడవంట
విపరీతవిజ్ఞానవిధులేమి నెరఁగ ॥ఆచా॥

కర్మమొక్కటే నీ కైంకర్యగతి నాకు
ధర్మమొక్కటే నీ దాసానుదాస్యము
మర్మమొక్కటే నామతి నిన్నుఁ దలఁచుట
అర్మిలి నింతకంటే నవల నే నెరఁగ ॥ఆచా॥

బలిమియొక్కటే నాకు భక్తి నీపైఁ గలుగుట
కలిమియొక్కటే నీవు గలవని నమ్ముట
యెలమితో శ్రీవేంకటేశ నీవు గతిదక్క
పలుబుద్ధుల నేఁబొరలు భావనలేనెరఁగ ॥ఆచా॥

సంపుటం - 4 - కీర్తన - 395

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య మణిదీపాలు

స్వరకర్త : చెంగల్‌పట్టు రంగనాథన్

గాయకులు : మణీకృష్ణస్వామి

కాంభోది　　　　రేకురాగం: కాంభోది

తమ్ములాల అన్నలాల తల్లులాల నే
నెమ్మనపు హరిఁ బాసి నిలువనేనిఁకను　　॥పల్లవి॥

కొమ్మలాల మరుకోట కొమ్మలాల వో--
యమ్మలాల తొలరె నా యక్కలాల
తమ్మిరేకుఁ గన్నుల యాతనిఁ బాసి నే
నుమ్మల సొమ్మలచేత నుండలేనిఁకను　　॥తమ్మ॥

చెలులాల కలికి తొయ్యలులాల వో--
యెల జవ్వనముల మోహినులాల
చెలువంపు హరిఁ దలఁచిన నాకు నే (?)--
మలుకుఁ గన్నీ రాఁపకుండలే నిఁకను　　॥తమ్మ॥

బోఁటులాల జవ్వనపు మేఁటులాల వో--
గాఁటపుఁ దురుముల చీఁకటులాల
వాఁటమైన వేంకటేశ్వరుఁబాసి నే--
వాఁటదాననై జన్మమందలేనిఁకను　　॥తమ్మ॥

సంపుటం-5 కీ-99

***

క్యాసెట్ పేరు　: అన్నమయ్య మణిదీపాలు

స్వరకర్త　: చెంగల్‌పట్టు రంగనాథన్

గాయకులు　: మణీకృష్ణస్వామి

ఆహిరి　　　　　　　　రేకురాగం : ఆహిరి

విరహంబు వేఁడాయ విరులమొన వాఁడాయ
తరవాతిపనుల కిటు తడవేల ఇఁకను　　　　॥ పల్లవి ॥

పిలువరే నాయకునిఁ బ్రేమంపుచెలిమీఁద-
నలఁదరే శ్రీగంధ మందాఁకాను
నిలువరే కొంతవడి నిండురొద లిటు మాని
కలికిమై చెమరించెఁ గంద మిఁకఁ బనులు　　　　॥ విర ॥

చెరుగరే తురుములోఁ జెదరిజారినవెరులు
కరఁగనే చెలినుదుటికస్తూరిబొట్టు
మరుపరే కప్పురము మగువదప్పులు దీర
నెరపుదము వేరుపులు నిమిషంబుమీఁద　　　　॥ విర ॥

అంపరే యెదురుగా నతనికిఁ గానుకలు
చెంపలనుఁ బన్నీరు చిలుకఁగదరే
యింపులను శ్రీవేంకటేశుఁ డిదె వచ్చి సతి
సొంపులనుఁ గూడె నిఁక సొలయ నేమిటికే　　　　॥ విర ॥

సంపుటం-19-కీ-367

★★★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య మణిదీపాలు
స్వరకర్త　: చెంగల్‌పట్టు రంగనాథన్
గాయకులు　: మణీకృష్ణస్వామి

## క్యాసెట్ నెం. 23

# అన్నమయ్య అనంతరాగాలు



దాళ రేకురాగం : గౌళ

నేల మిన్ను నొక్కటైననీబంటు వొక్క-
వేలనే యక్షునిఁ దెగవేసెఁగా నీ బంటు ॥పల్లవి ॥

ఉంగరమెగరవేసి యుదధిలోఁ బడకుండ
నింగికిఁ జెయిచాఁచె నీబంటు
చంగున జలధిదాఁటి జంబుమాలి నిలమీఁద
కుంగఁదొక్కి పదములఁ గుమ్మెఁగా నీ బంటు ॥నేల॥

వెట్టగా రావణు రొమ్ము విరుగఁ జేతనే గుద్ది
నిట్టతాడువంటివాఁడు నీబంటు
దిట్టయై మందులకొండ తేజమున నడురేయి
పట్టపగలుగఁ దెచ్చె బాపురే నీబంటు ॥నేల॥

అలర నన్నియుఁ జేసి అజునిపట్టానకు
నిలుచున్నాఁడదివో నీబంటు
బలువేంకటేశ ఈ పవననందనుఁడు
కలిగి లోకములెల్లఁ గాచెఁగా నీబంటు ॥నేల॥

సంపుటం 1-కీ-69

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య అనంతరాగాలు

స్వరకర్త : రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

ధన్యాసి | రేకురాగం : ధన్యాసి

ఉప్పవడము గాకున్నా రిందరు
  యెప్పుడు రేయి నీకెప్పుడు పగలు ॥పల్లవి ॥

కన్నుల చంద్రుఁడును కమలమిత్రుఁడును
  వున్నతి నివి నీకుండఁగను
  వెన్నెలయెండలు వెలయఁగమేల్కొను-
  టెన్నఁడు నిద్దుర యెన్నఁడు నీకు ॥ ఉప్ప॥

కందువ సతికనుఁగలువలు ముఖార-
  విందము నిదివో వికసించె
  ముందర నిద్దురమొలవదు చూచిన
  విందగునీతెలివికిఁ దుద యేది ॥ ఉప్ప॥

తమము రాజసము తగు సాత్వికమును-
  నమరిననీమాయారతులు
  కమలాధిప వేంకటగిరీశ నిన్ను
  ప్రమదము మఱపునుఁబైకొనుటెట్లా ॥ ఉప్ప॥

సంపుటం 1-కీ - 148

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య అనంతరాగాలు

స్వరకర్త : రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

గాయకులు : జి.బాలకృష్ణప్రసాద్

శ్రీరాగం　　　　రేకురాగం: శ్రీరాగం

ఎంతగాలమొకదా యీ దేహధారణము
చింతాపరంపరలఁ జిక్కువడవలసె　　॥పల్లవి ॥

వడిగొన్న మోహంబువలలఁ దగులై కదా
కడలేని గర్భనరకము లీఁదవలసె
నడిమిసుఖములచేత ననుపుసేయఁగఁగదా
తొడరి హేయపుదిడ్డిఁ దూరాడవలసె　　॥ ఎంత ॥

పాపపుంజములచేఁ బట్టువడఁగాఁగదా
ఆపదలతోడి దేహము మోవవలసె
చూపులకులోనైనసుఖము గానక కదా
దీపనభ్రాంతిచేఁ దిరిగాడవలసె　　॥ఎంత ॥

హితుఁడైనతిరువేంకటేశుఁ గొలువకకదా
ప్రతిలేనినరకకూపమునఁ బడవలసె
అతనికరుణారసం బబ్బకుండఁగఁగదా
బతిమాలి నలుగడలఁ బారాడవలసె　　॥ ఎంత॥

సంపుటం 1-కీ-316

★★★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య అనంతరాగాలు

స్వరకర్త　: రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

గాయకులు　: జి. బాలకృష్ణప్రసాద్

ముఖారి	రేకురాగం : ముఖారి

బ్రహ్మగడిగినపాదము
బ్రహ్మము దానె నీ పాదము ॥పల్లవి ॥

చెలఁగి వసుధ గొలిచిననీపాదము
బలితలమోపినపాదము
తలఁకక గగనము దన్నినపాదము
బలరిపుఁ గాచినపాదము ॥ బ్రహ్మ ॥

కామినిపాపము గడిగినపాదము
పాముతలనిడిన పాదము
ప్రేమపుశ్రీసతి పిసికెడిపాదము
పామిడి తురగపుఁబాదము ॥ బ్రహ్మ॥

పరమయోగులకుఁ బరిపరివిధముల
పరమొసఁగెడి నీపాదము
తిరువేంకటగిరి తిరమనిచూపిన-
పరమపదము నీపాదము ॥ బ్రహ్మ॥

సంపుటం 1-కీ-191

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య అనంతరాగాలు
స్వరకర్త : రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

227

**దేశాక్షి** రేకురాగం: దేశాక్షి

పరతత్త్వం బగు బాలుఁడు
పరిపరివిధముల బాలుఁడు ॥ పల్లవి ॥

చద్దులమూటలు చంకల వ్రేలెడి
ముద్దులపడుచుల మూఁకలతో
పెద్దఁతికంబునఁ బేయలఁ గాచిన
బద్దులనటనల బాలుండూ ॥ పర ॥

వెన్నలుదాఁకఁగ వేట్లాడుచును
సన్నపుఁబడుచుల సంగడిని
కన్నెలు దూరఁగఁ గలకల నవ్విన
పన్నిన మాయల బాలుండు ॥ పర ॥

బచ్చెనరూపుల పాయపుఁబడుచులు
నిచ్చలుఁ గొలువఁగ నెమ్మదిని
నచ్చిన వేంకటనగమున నాడెడి
పచ్చలపదకపు బాలుండు ॥ పర ॥

సంపుటం-6-కీ-146

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య అనంతరాగాలు
స్వరకర్త : రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

భైరవి　　　　రేకురాగం : భైరవి

పరిపూర్ణుఁడవు నీకుఁ బరాకున్నదా నిన్ను
మరిగి వుండనిదే మావల్లఁ దప్పు గాకా　　॥పల్లవి॥

వినవా నీ వేమియైనా విశ్వమెల్లా వీనులే
యెనసి విన్నవించని యెడ్డతన మింతే కాక
కనవా నీ విన్నియు నీ కన్నులే యెందు చూచినా
పనితో నాభావము చూపని నేరమి గాకా　　॥పరి॥

పలుకవా నీ వేమియైనా బహుశబ్దమయుఁడవు
అలరి పిలువని నా యవివేక మింతే కాక
నిలువవా నా ముందర నిఖిలస్వరూపుఁడవు
తెలిసి చూడలేని సందేహ మింతే కాక　　॥పరి॥

మన్నించవా నీ వేమి మఱఁగు చొచ్చితి నంటే
పన్ని మత్తుఁడనై యున్న నా కర్మము గాక
యిన్నిట శ్రీ వేంకటేశ యేలితివి నన్ను నిట్టె
యిన్నాళ్ళెఱఁగని భాగ్యమిట్టుండెఁ గాకా　　॥పరి॥

సంపుటం-15-కీ-279

★★★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య అనంతరాగాలు
స్వరకర్త　: రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
గాయకులు　: జి.బాలకృష్ణప్రసాద్

**సామంతం** — రేకురాగం: సామంతం

సహజవైష్ణవాచారవర్తనుల-
సహవాసమె మాసంధ్య ॥పల్లవి ॥

అతిశయమగుశ్రీహరిసంకీర్తన
సతతంబును మాసంధ్య
మతి రామానుజమతమే మాకును
చతురతమెఱసినసంధ్య ॥సహ॥

పరమభాగవతపదసేవనమే
సరవి నెన్న మాసంధ్య
సిరివరుమహిమలు చెలువొందఁగ వే-
సరక వినుటె మాసంధ్య ॥సహ॥

మంతుకెక్క తిరుమంత్రపఠనమే
సంతతమును మాసంధ్య
కంతుగురుఁడు వేంకటగిరిరాయని-
సంతర్పణమే మాసంధ్య ॥సహ॥

సంపుటం 1-కీ-10

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య అనంతరాగాలు

స్వరకర్త : రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

గాయకులు : జి.బాలకృష్ణప్రసాద్

క్యాసెట్ నెం. 24

అన్నమయ్య సంకీర్తనకౌముది



వాటి — రేకురాగం: బౌళి

ఆనందనిలయ ప్రహ్లాదవరదా
భానుశశినేత్ర జయ ప్రహ్లాదవరదా ॥ పల్లవి ॥

పరమపురుష నిత్య ప్రహ్లాదవరదా
హరి యచ్యుతానంత ప్రహ్లాదవరదా
పరిపూర్ణగోవింద ప్రహ్లాదవరదా
భరితకల్యాణగుణ ప్రహ్లాదవరదా ॥ ఆనం ॥

భవరోగసంహరణ ప్రహ్లాదవరదా
అవిరళకేశవ ప్రహ్లాదవరదా
పవమాననుతకీర్తి ప్రహ్లాదవరదా
భవపితామహవంద్య ప్రహ్లాదవరదా ॥ ఆనం ॥

బలయుక్తనరసింహ ప్రహ్లాదవరదా
లలితశ్రీవేంకటాద్రిప్రహ్లాదవరదా
ఫలితకరుణారస ప్రహ్లాదవరదా
బలివంశకారణ ప్రహ్లాదవరదా ॥ ఆనం ॥

సంపుటం-3-కీ- 502

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనకౌముది

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

భైరవి　　　　　　రేకురాగం : భైరవి

నీవేమి సేతువయ్యా నీవు దయానిధి వందువు
భావించలేనివారిపాప మింతేకాని　　　॥ పల్లవి ॥

పరమపద మొసఁగి పాపమడఁచేవని
చరమశ్లోకమునందు చాటితివి తొలుతనె
నిరతిని భూమిలోన నీవల్లఁ దప్పు లేదు
పరగ నమ్మనివారిపాప మింతేకాని　　　॥ నీవే ॥

నీపాదములకు నాకు నెయ్యమైన లంకెని
యేపున ద్వయార్థమున నియ్యకొంటివి తొలుత
దాపుగా నీవల్ల నింకఁ దప్పులేదు యెంచిచూచి
పైపై నమ్మనివారిపాప మింతే కాని　　　॥ నీవే ॥

బంతిఁ బురాణములను భక్తులభుఁడ వని
అంతరాత్మ నీమాట ఆడితివి తొలుతనే
ఇంతట శ్రీవేంకటేశ యేమి సేతువయ్యా నీవు
పంతాన నమ్మనివారిపాప మింతేకాని　　　॥ నీవే ॥

సంపుటం-1-కీ-487

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య సంకీర్తనకౌముది
స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

233

**కేమాఫ్** **రేకురాగం : పాడి**

అందరిబ్రదుకులు నాతనివే
కందువెల్ల శ్రీకాంతునిదే ॥పల్లవి ॥

వేమరు (జదివెడివిప్రులవేదము
సోము(మ?)కవైరియశోవిభవం
శ్రీమించునమరలజీవనమెల్ల సు-
ధామథనునిసంతతకరుణే ॥ అంద ॥

హితవగు నిలలో నీసుఖమెల్లను
దితిసుతదమను (డు దెచ్చినదే
తతి తల్లిదండ్రి తానై కాచిన-
రతి ప్రహ్లాదవరదునికృపే ॥ అంద ॥

అలరినయమరేంద్రాదులబ్రదుకులు
బలిబంధనుకృప (బరగినవే
బలసి మునులయాపదలు వాపుటకు
బలునృపభంజను పరిణతలే ॥ అంద ॥

పూని యనాథుల పొందుగ(గాచిన-
జానకీవిభునిసరసతలే
నానాభూభరణంబులు నందుని-
సూను(డు చేసినసుకృతములే ॥ అంద ॥

తలకొని ధర్మము తానై నిలుపుట
కలుషవిదూరునిగర్వములే
నిలిచి లోకములు నిలిపినఘను(డగు-
కలియుగమున వేంకటపతివే ॥ అంద ॥

సంపుటం 1-కీ-335

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనకౌముది

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

జోన్‌పురి　　　　　　　　　రేకురాగం : భైరవి

హరినామము కడు నానందకరము
మరుగవో మరుగవో మరుగవో మనసా　　　　　॥పల్లవి॥

నళినాక్షునిశ్రీనామము
కలిదోషహరము కైవల్యము
ఫలసారము బహుబంధవిమోచనము
తలఁచవో తలఁచవో తలఁచవో మనసా　　　　　॥హరి॥

నగధరునామము నరకహరణము
జగదేకహితము సమ్మతము
సగుణ నిర్గుణము సాక్షాత్కారము
పొగడవో పొగడవో పొగడవో మనసా　　　　　॥హరి॥

కడఁగి శ్రీవేంకటపతినామము
బడిబడినే సంవత్కరము
అడియాలంబిల నతిసుఖమూలము
తడవవో తడవవో తడవవో మనసా　　　　　॥హరి॥

సంపుటం - 4 - కీర్తన - 409

★ ★ ★

క్యాసెట్ పేరు　　　　: అన్నమయ్య సంకీర్తనకౌముది
స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

**పాడి** **రేకురాగం: వాట**

తనకేడ చదువులు తనకేడ శాస్త్రాలు
మనసు చంచలబుద్ధి మానీనా ॥పల్లవి ॥

జడ్డుమానవుఁడు చదువఁజదువ నాస
వడ్డివారుఁగాక వదలీనా
గుడ్డికుక్క సంతకుఁబోయి తిరిగిన
దుడ్డుపెట్లేకాక దొరకీనా ॥తన॥

దేవదూషకుఁడై తిరిగేటివానికి
దేవతాంతరము తెలిసీనా
శ్రీవేంకటేశ్వరు సేవాపరుఁడుగాక
పావనమతియై పరగీనా ॥తన॥

సంపుటం 1-కీ - 198

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనకౌముది
స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

జయంతశ్రీ రేకురాగం: మాళవిగౌళ

నారాయణ నిను నమ్మిన నాకును
మేరతో నీపాదమే గతి గలిగె ॥పల్లవి॥

చింతాజలధులఁ జిక్కిన దాఁటించ
నంతట నీపాద మదె తేప
కాంతలమోహపుకట్లు దెంచఁగ
పంతపునీపాదపరశువు గలిగె ॥నారా॥

అతిదురితపంక మందినఁ గడుగఁగ
మితి నీపాదమే మిన్నేరు
రతిఁ గర్మజ్ఞాలు (ర్మాగ్మలు?) రాఁజిన నార్పఁగ
వ్రతము నీపాదమే వానయై నిలిచె ॥నారా॥

జిగినజ్ఞానపుచీఁకటి వాయఁగ
తగు నీపాదముదయపు రవి
నగు శ్రీవేంకటనాథ నన్నేలఁగ
మిగులఁగ నీపాదమే శరణంబు ॥నారా॥

సంపుటం - 4 - కీర్తన - 402

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనకౌముది

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

పున్నాగవరాళి రేకురాగం : మాళవి

వీఁడుగదే శేషుఁడు శ్రీవేంకటాద్రిశేషుఁడు
పేఁడుక గరుడనితోఁ బెన్నుద్దైనశేషుఁడు ॥ పల్లవి ॥

వేయిపడిగెలతోడ వెలసినశేషుఁడు
చాయమేనితళుకువజ్రాలశేషుఁడు
మాయనిశిరసులపై మాణికాలశేషుఁడు
యేయెడ హరికి నీడై యేఁగేటిశేషుఁడు ॥ వీఁడు ॥

పట్టపువాహనమైనబంగారుశేషుఁడు
చుట్టుచుట్టుకొనినమించుల శేషుఁడు
నట్టుకొన్న రెండువేలునాలుకలశేషుఁడు
నెట్టన హరిఁబొగడ నేరుపరి శేషుఁడు ॥ వీఁడు ॥

కదిసి పనులకెల్లఁ గాచుకున్న శేషుఁడు
మొదల దేవతలెల్లా మొక్కే శేషుఁడు
అదె శ్రీవేంకటపతి కలమేలుమంగకును
పదరక యేపొద్దూ పానుపైన శేషుఁడు ॥ వీఁడు ॥

సంపుటం-3-కీ-365

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనకౌముది

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

బేహాగ్ రేకురాగం : బేహాగ్

నవనీతచోర నమో నమో
నవమహిమార్ణవ నమో నమో ॥ పల్లవి ॥

హరి నారాయణ కేశవాచ్యుత శ్రీకృష్ణ
నరసింహ వామన నమో నమో
మురహర పద్మనాభ ముకుంద గోవింద
నరనారాయణరూప నమో నమో ॥ నవ ॥

నిగమగోచర విష్ణు నీరజాక్ష వాసుదేవ
నగధర నందగోప నమో నమో
త్రిగుణాతీత దేవ త్రివిక్రమ ద్వారక-
నగరాధినాయక నమో నమో ॥ నవ ॥

వైకుంఠ రుక్మిణీవల్లభ చక్రధర
నాకేశవందిత నమో నమో
శ్రీకరగుణనిధి శ్రీవేంకటేశ్వర
నాకజననుత నమో నమో ॥ నవ ॥

సంపుటం-3-కీ-24

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనకౌముది

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

మధ్యమావతి　　　　　　　రేకురాగం: శ్రీరాగం

త్వమేవ శరణం త్వమేవ శరణం
కమలోదర శ్రీజగన్నాథా　　　　॥పల్లవి॥

వాసుదేవ కృష్ణ వామన నరసింహా
శ్రీసతీశ సరసిజనేత్రా
భూసురవల్లభ పురుషోత్తమ పీత-
కౌశేయవసన జగన్నాథా　　　　॥త్వమే॥

బలభద్రానుజ పరమపురుష దుగ్ధ-
జలధివిహార కుంజరవరద
సులభ సుభద్రాసుముఖ సురేశ్వర
కలిదోషహరణ జగన్నాథా　　　　॥త్వమే॥

వటపత్రశయన భువనపాలన జంతు-
ఘటకారకరణ శృంగారాధిపా
పటుతర నిత్యవైభవరాయ తిరువేం-
కటగిరినిలయ జగన్నాథా　　　　॥త్వమే॥

సంపుటం 1-కీ-323

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య సంకీర్తనకౌముది

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

క్యాసెట్ నెం. 25

అన్నమయ్య పదపారిజాతం



241

## నాట　　　　　　　　　రేకురాగం : నాట

పరిపూర్ణగరుడాద్రిపంచాననం
పరమం సేవే పంచాననం　　　॥ పల్లవి ॥

క్రూరదంష్ట్రాగ్నికణఘోరపంచాననం
పారీణచక్రధరపంచాననం
వీరపంచాననం విజయపంచాననం
భారభూభారహరపంచాననం　　　॥ పరి ॥

దివిజపంచాననం తీవ్రనఖకాననం
భవనాశినీతీరపంచాననం
కువలయాకాశసంఘోషపంచాననం
పవిశబ్దదంతరవపంచాననం　　　॥ పరి ॥

శ్రీవేంకటాఖ్యఘనశిఖరిపంచాననం
పావనం పంచముఖపంచాననం
సేవితప్రహ్లాదసిద్ధి పంచాననం
భావితం శ్రీయుక్తపంచాననం　　　॥ పరి ॥

సంపుటం 1-కీ -428

★★★

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

**దర్బార్** **రేకురాగం : లలిత**

అతఁడే పరబ్రహ్మ మతఁడే లోకనాయకుఁ-
డతనికంటే మరి యధికులు వేరయ్యా ॥ పల్లవి ॥

కమలవాసిని లక్ష్మి కలదా యెవ్వరికైనాఁ
గమలనాభునికి నొక్కనికేకాక
కమలజుఁడైనబ్రహ్మ కలఁడా యెవ్వనినాభి-
నమరవంద్యుఁడు మాహరికేకాక ॥ అతఁ ॥

అందరు నుండెడిభూమి యన్యులకుఁ గలదా
అందపుగోవిందునికే ఆలాయఁగాక
చెందినభాగీరథి శ్రీపాదాలఁ గలదా
మందరధరుఁడయినమాధవునికిఁగాక ॥ అతఁ ॥

నిచ్చలు నభయమిచ్చే నేరుపు యెందుఁగలదా
అచ్చుగనారాయణునియందేకాక
రచ్చలశరణాగతరక్షణ మెందుఁ గలదా
తచ్చిన శ్రీవేంకటాద్రిదైవానకేకాక ॥ అతఁ ॥

సంపుటం-3-కీ- 470

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

**కల్యాణి** **రేకురాగం : ముఖారి**

సేవింతురా యితనిఁ జెలఁగి పరు;లిట్లనే
కావించె మమ్ము నెక్కడిదైవ మితఁడు ॥పల్లవి ॥

పొలచవి యితఁడెఱుఁగు పొలఁబువళించ గో-
పొలుఁడని నే మితని భజియించఁగా
పొలుపడి తల్లిచనుఁబాలుసహితంబు నే-
కాలమునుఁ బాపె నెక్కడిదైవ మితఁడు ॥ సేవిం॥

పుట్టింపఁ దానె మతి పురుషోత్తముఁడు మంచి-
పుట్టు వొసగీననుచుఁ బూజించఁగా
పట్టుకొని మముఁదెచ్చి బలిమిఁ బుట్టువులెల్లఁ
గట్టిపెట్టించె నెక్కడిదైవ మితఁడు ॥ సేవిం॥

కర్మకర్తారుఁడని కడలేని పుణ్యముల-
కర్మఫలములు దనకుఁగైకొలువఁగా
కర్మగతిఁ దెచ్చి వేంకటవిభుఁడు మావుభయ-
కర్మములఁ జెరిచె నెక్కడిదైవ మితఁడు ॥ సేవిం॥

సంపుటం 1-కీ-293

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

**లలిత** **రేకురాగం : లలిత**

తెప్పగా మఱ్ఱాకుమీఁదఁ దేలాడువాఁడు
ఎప్పుడు లోకములెల్ల నేలేటివాఁడు ||పల్లవి||

మోఁతనీటి మడుగులో యీఁతగర చినవాఁడు
పాఁతగిలే నూతికిందఁబాయనివాఁడు
మూఁతి దోసిపట్టి మంటిముద్ద పెల్లగించువాఁడు
రోఁతయైన పేగుల పేరులఁ గలవాఁడు ||తెప్ప||

కోడికూఁతనోరివాని కుట్టుతమ్ముఁ డైనవాఁడు
బూడిది పూసినవాని బుద్ధులవాఁడు
మాడవన్నె లేటివెంట మాయలఁ దగిలినవాఁడు
దూడల నావులఁ గాచి దొరయైనవాఁడు ||తెప్ప||

ఆకసానఁ బారేవూరి అతివల మానములు
కాకు సేయువాఁడు తురగముపై వాఁడు
ఏకమై వేంకటగిరి నిందిరారమణిఁ గూడి
యేకాలముఁ బాయని యెనలేనివాఁడు. ||తెప్ప||

సంపుటం-5 కీ-295

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం
స్వరకర్త : రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ
గాయకులు : డి. పశుపతి

జంఝూటి	రేకురాగం : పాడి

దేవదేవోత్తమ తే నమో నమో
రావణదమన శ్రీరఘురామా	॥ పల్లవి ॥

రవికులాంబుధిసోమ రామ లక్ష్మణాగ్రజ
భువి భరత శత్రుఘ్నపూర్వజ
సవనపాలక కౌసల్యానందవర్ధన
ధవళాబ్జనయన సీతారమణా	॥ దేవ ॥

దనుజసంహారక దశరథనందన
జనకభూపాలకజామాత
వినమితసుగ్రీవవిభీషణసమేత
మునిజనవినుత సుముఖ సుచరిత్రా	॥ దేవ ॥

అసిలజవరద యహల్యాశాపమోచన
సనకాదిసేవితచరణాంబుజ
ఘనతరశ్రీవేంకటగిరినివాస
అనుపమోదారవిహార గంభీరా	॥ దేవ ॥

సంపుటం-4-కీ-491

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

సావేరి రేకురాగం : శ్రీరాగం

తలమేల కులమేల తపమే కారణము
యెలమి హరిదాసులు యే జాతి యైననేమి ॥పల్లవి॥

కాకమువల్లఁ బుట్టదా ఘనమైన యశ్వత్థము
దాకొని గుల్లలోఁ బుట్టదా ముత్తెము
చౌకైన విషలతనే జన్మించదా నిర్విషము
యేకడ మహానుభావు లెందు పుట్టి రేమి ॥తలమే॥

బిడిపిరాళ్ళఁ బుట్టవా చెలువైన వజ్రములు
పుడమి నీఁగలవల్లఁ బుట్టదా తేనె
వెడఁగుఁ బిల్లి మేనను వెళ్ళదాయెనా జవ్వాది
వుడివోని పుణ్యు లెందు నుదయించి రేమి ॥తలమే॥

పంకములోఁ బుట్టదా పరిమళపుఁ దామెర
పొంకపుఁ గీటకములందు పుట్టదా పట్టు
కొంకక శ్రీవేంకటేశుఁ గొలిచినదాసులు
సంకలేని జ్ఞాను లెందు జనియించి రేమి ॥తలమే॥

సంపుటం-15-కీ-285

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

కేదార రేకురాగం : వాట

ఇటు గరుడని నీ వెక్కినను
పటపట దిక్కులు బగ్గనఁ బగిలె ॥పల్లవి ॥

ఎగసినగరుడని యేపున 'ధా'యని
జిగిదొలఁక చబుకుచేసినను
నిగమాంతంబులు నిగమసంఘములు
గగనము జగములు గడగడ వడఁకె ॥ ఇటు ॥

బిరుసుగ గరుడని పేరెము దోలుచు
బెరసి నీవు గోపించినను
సరుస నఖిలములు జర్జరితములై
తిరుపున నలుగడ దిరదిరఁ దిరిగె ॥ ఇటు ॥

పల్లించిననీపసిఁడి గరుడనిని
కెల్లున నీ వెక్కినయపుడు
ఝల్లనె రాక్షససమితి నీమహిమ-
వెల్లి మునుఁగుదురు వేంకటరమణా ॥ ఇటు ॥

సంపుటం 1-కీ-92

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

బిలహరి　　　　　　　　　రేకురాగం : కురంజి

మందరధర మధుసూదన
నందగోపనందనా　　　　　　　　॥ పల్లవి ॥

నరసింహ గోవింద నవనీతానంద
హరిముకుంద నయనారవింద
కరివరద గరుడగమనరూప
గురుచాపా యదుకులదీపా　　　　　　　　॥ మంద ॥

భవదూర భయహర పరిపూర్ణామృత
భవనపాలన సురపాలన
భువనభూషణ పరపురుష పురాతన
నవభోగా కరుణాయోగా　　　　　　　　॥ మంద ॥

పంకజాసననుత భవ్యనిర్మలపాద-
పంకజ పరమ పరాత్పర
వేంకటశైలనివేశ శు-
భంకరా క్షేమంకరా　　　　　　　　॥ మంద ॥

సంపుటం-1-కీ-267

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

249

కాపి                    రేకురాగం : కన్నడగౌళ

విశ్వప్రకాశునకు వెలియేడ లోనేడ
శాశ్వతున కూహింప జన్మ మిఁకనేడ ॥ పల్లవి ॥

సర్వపరిపూర్ణునకు సంచార మిఁకనేడ
నిర్వాణమూర్తికిని నిలయ మిఁకనేడ
వుర్వీధరునకుఁ గాలూఁద నొకచోటేడ
పార్వతీస్తుత్యునకు భావ మిఁకనేడ ॥ విశ్వ ॥

నానాప్రభావునకు నడుమేడ మొదలేడ
ఆననసహస్రునకు నవ్వలివ లేడ
మౌనిహృదయస్థునకు మాటేడ పలుకేడ
జ్ఞానస్వరూపునకుఁ గాన విన నేడ ॥ విశ్వ ॥

పరమయోగీంద్రునకు పరులేడ తానేడ
దురితదూరునకు సంస్తుతినింద లేడ
తిరువేంకటేశునకు దివ్యవిగ్రహమేడ
హరికి నారాయణున కవుఁగాము లేడ ॥ విశ్వ ॥

సంపుటం 1-కీ-355

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

**నీలాంబరి** **రేకురాగం : బౌళి**

ఎండగాని నీడగాని యేమైనఁగాని
కొండలరాయఁడే మాకులదైవము ॥ పల్లవి ॥

తేలుగాని పాముగాని దేవపట్టయినఁగాని
గాలిగాని ధూళిగాని కాని యేమైనా
కాలకూటవిషమైన గక్కునమింగిననాటి-
నీలవర్ణుఁడే మానిజదైవము ॥ ఎండ ॥

చీమగాని దోమగాని చెలఁది యేమైనఁగాని
గాముగాని నాముగాని కాని యేమైనా
పాములనిన్నిటిమింగేబలుతేజిపైనున్న-
ధూమకేతువే మాకు దొరదైవము ॥ ఎండ ॥

పిల్లిగాని నల్లిగాని పిన్నయెలుకైనఁగాని
కల్లగాని పొల్లగాని కాని యేమైనా
బల్లిదుఁడై వేంకటాద్రిపైనున్న యాతఁడే మ-
మ్మెల్లకాలమును నేలేయింటిదైవము ॥ ఎండ ॥

సంపుటం 1-కీ-214

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య పదపారిజాతం

స్వరకర్త & గాయకులు : డి. పశుపతి

క్యాసెట్ నెం. 2 6

# అన్నమయ్య సంకీర్తనరమణీయం



**కమాస్**　　　　**రేకురాగం: లలిత**

అవధారు రఘుపతి యందరినిఁ జిత్తగించు
యివల నిండెఁ గొలు విదె నదె సముఖా　　॥ పల్లవి ॥

రామ రాఘవ రామభద్ర రామచంద్ర
శ్రీమదయోధ్యాపతి సీతాపతి
ప్రేమ నారదుఁడు వాఁడీఁ బెక్కు రంభాదు లాడేరు
మోమెత్తి కపులెల్లా మొక్కేరదివో　　॥ అవ ॥

యినవంశకులజాత ఇక్ష్వాకుతిలకా
ఘనదశరథసుత కౌశికప్రియ
మునులు దీవించేరు ముందట భరతుఁ డదె
వెనక లక్ష్మణుఁడు సేవించీ వింజామర　　॥ అవ ॥

కందువఁ గౌసల్యాగర్భరత్నాకర
చెందిన శ్రీవేంకటాద్రి శ్రీనివాసా
సందడిఁ గుశలవులు చదివేరు వొకవంక
చెంది నీరాజనము చెప్పరాదు రామా　　॥ అవ ॥

సంపుటం-3-కీ-492

***

క్యాసెట్ పేరు　:　అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు　:　నేదునూరి కృష్ణమూర్తి

కల్యాణి రేకురాగం : బౌళి

రామ రామ రామకృష్ణ రాజీవలోచన నీకు
దీమువంటిబంట ననే తేజమే నాది ॥పల్లవి॥

వారిధి దాఁటి మెప్పించ వాయుజుండ నేఁ గాను
సారెఁ జవుల మెప్పించ శబరిఁగాను
బీరాన సీత నిచ్చి మెప్పించ జనకుఁడఁగాను
యేరీతి మెప్పింతు నన్ను యెట్లఁ గాచేవో ॥రామ॥

ఘనమై మోచి మెప్పించ గరుడుఁడ నేఁ గాను
కొనఁ గామసుఖ మిచ్చు గోపికఁ గాను
వినుతించి మెప్పించ వేయినోళ్ల భోగిఁ గాను
నినునెట్లు మెప్పింతు ననుఁగాచేదెట్లా ॥రామ॥

నవ్వుచుఁ బాడి మెప్పించ నారదుఁడ నేఁగాను
అవ్వలఁ బ్రాణ మియ్య జటాయువు గాను
యివ్వల శ్రీ వేంకటేశ యిటు నీకే శరణంటి
రవ్వల నా తెరు విదె రక్షించే దెట్లో ॥రామ॥

సంపుటం-15-కీ-26

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

మలహరి　　　　రేకురాగం: పాళంగం

ఎదుట నున్నాఁడు వీఁడె యీబాలుఁడు
మదిఁదెలియ దమ్మ యేమరులో కాని　　॥పల్లవి॥

పరమపురుషుఁడట పసులఁగాచె నట
సరవు లెంచిన విన సంగతా యిది
హరియే తా నట ముద్దు లందరికిఁ జేసె నట
యిర వాయ నమ్మ సుద్దు లేఁటివో కాని　　॥ఎదుట॥

వేదాల కొడయఁడట వెన్నలు దొంగిలె నట
నాదించి విన్నవారికి నమ్మికా యిది
ఆదిమూల మితఁడట ఆడికెల చాఁత లట
కా దమ్మ యీసుద్దు లెట్టికతలో కాని　　॥ఎదుట॥

అల బ్రహ్మ తండ్రి యట యశోదకు బిడ్డఁడట
కొలఁదొకరికిఁ జెప్పఁ గూడునా యిది
తెలిపి శ్రీ వేంకటాద్రి దేవుఁడై నిలిచె నట
కల దమ్మ తన కెంతకరుణో కాని　　॥ఎదుట॥

సంపుటం-11-కీ-415

★★★

క్యాసెట్ పేరు　:　అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు　:　నేదునూరి కృష్ణమూర్తి

**బిపాబదాలి** **రేకురాగం: పాడి**

సకలశాంతికరము సర్వేశ నీపై భక్తి
ప్రకటమై మాకు నబ్బె బదికించు నిదియె ॥ పల్లవి ॥

మనసులో పాపబుద్ధి మరి యెంతదలఁచినా
నినుఁదలఁచినంతనే నీరౌను
కనుఁగొన్నపాపములు కడలేనివైనాను
ఘనుఁడ నిన్నుఁజూచితే కడకుఁ దొలఁగును ॥ సక ॥

చేతనంటి పాతకాలు సేనగా నేఁజేసినాను
ఆతల నీకుమొక్కితే నన్నియుఁ బాయు
ఘాతలఁ జెవుల వినఁగా నంటినపాపము
నీతితో నీకథవింటే నిమిషానఁ బాయును ॥ సక ॥

కాయమునఁ జేసేటికర్మపుఁబాపములెల్ల
కాయపునీముద్రలచే గక్కన వీడు
యేయెడ శ్రీవేంకటేశ యేయేపాతకమైనా
ఆయమైన నీశరణాగతిచే నణఁగు ॥ సక ॥

సంపుటం-3-కీ-377

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనారమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

ఘటిరంగ్ రేకురాగం : గుండక్రియ

జయజయ రామా సమరవిజయ రామా
భయహర నిజభక్తపారీణ రామా ॥ పల్లవి ॥

జలధిబంధించినసౌమిత్రిరామా
సెలవిల్లువిరచినసీతారామా
అలసుగ్రీవునేలిన అయోధ్యరామా
కలిగి యజ్ఞముగాచేకౌసల్యరామా ॥ జయ ॥

అరిరావణాంతక ఆదిత్యకులరామా
గురుమౌనులను( గాచేకోదండరామా
ధర నహల్యపాలిటిదశరథరామా
హరురాణినుతులలోకాభిరామా ॥ జయ ॥

అతిప్రతాపముల మాయామృగాంతక రామా
సుతకుశలవప్రియ సుగుణ రామా
వితతమహిమలశ్రీవేంకటాద్రిరామా
మతిలోన(బాయనిమనువంశరామా ॥ జయ ॥

సంపుటం-3-కీ-300

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

ఉపేది                    రేకురాగం : ముఖారి

వెనకేదో ముందరేదో వెఱ్ఱి నేను నా-
మనసుమరులు దేర మందేదొకో ॥పల్లవి॥

చేరి మీఁదటిజన్మముసిరులకు నోమేఁగాని
యేరూపై పుట్టుదునో యెఱఁగ నేను
కోరి నిద్రించఁ బరచుకొన నుద్యోగింతుఁగాని
సారె లేతునో లేవనో జాడ దెలియ నేను ॥వెన॥

తెల్లవారినప్పుడెల్లా తెలిసితిననేఁగాని
కల్లయేదో నిజమేదో కాన నేను
వల్ల చూచి కామినుల వలపించేఁగాని
మొల్లమై నా మేను ముదిసిన దెరఁగ ॥వెన॥

పాపాలు చేసి మఱచి బ్రదుకుచున్నాఁడఁగాని
వైపుగఁ జిత్రగుప్తుఁడు వ్రాయు టెఱఁగ
యేపున శ్రీ వేంకటేశు నెక్కడో వెతకేఁగాని
నాపాలిదైవమని నన్నుఁ గాచు టెఱఁగ ॥వెన॥

సంపుటం-2-కీ-16

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

ద్విజావంతి                    రేకురాగం : శ్రీరాగం

రామచంద్రుఁడితఁడు రఘువీరుఁడు
కామితఫలములియ్యఁ గలిగె నిందరికి ॥పల్లవి॥

గౌతముభార్యపాలిటి కామధేనువితఁడు
ఘాతలఁ గౌశికుపాలికల్పవృక్షము
సీతాదేవిపాలిటిచింతామణీతఁడు
యీతఁడు దాసులపాలియిహపరదైవము ॥రామ॥

పరగ సుగ్రీవుపాలిపరమబంధుఁ డీతఁడు
సరి హనుమంతుపాలిసామ్రాజ్యము
నిరతి విభీషణునిపాలినిధానము
గరిమ జనకుపాలిఘనపారిజాతము ॥రామ॥

తలఁప శబరిపాలితత్వపురహస్యము
అలరి గుహునిపాలిఆదిమూలము
కలఁడన్నవారిపాలికన్ను లెదుటిమూరితి
వెలయ శ్రీవేంకటాద్రివిభుఁ డీతఁడు ॥రామ॥

సంపుటం - 4 - కీర్తన - 147

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

259

**సింధుభైరవి** **రేకురాగం: దేవగాంధారి**

ఆదిదేవ పరమాతుమా
వేదవేదాంతవేద్య నమో నమో ॥పల్లవి ॥

పరాత్పరా భక్తభవభంజనా
చరాచరలోకజనక నమో నమో ॥ ఆది ॥

గదాధరా వేంకటగిరినిలయా
సదానంద ప్రసన్న నమో నమో ॥ ఆది॥

సంపుటం 1-కీ-289

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనరమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

రేవతి రేకురాగం : ముఖారి

నానాఁటిబదుకు నాఁటకము
కానక కన్నది కైవల్యము ॥ పల్లవి ॥

పుట్టుటయు నిజము పోవుటయు నిజము
నట్టనడిమిపని నాఁటకము
యెట్టనెదుటఁ గల దీప్రపంచమును
కట్టఁగడపటిది కైవల్యము ॥ నానాఁ ॥

కుడిచే దన్నము కోక చుట్టెడిది
నడుమంత్రపుపని నాఁటకము
వొడిఁగట్టుకొనినవుభయకర్మములు
గడిదాఁటినపుడే కైవల్యము ॥ నానాఁ ॥

తెగదు పాపమును తీరదు పుణ్యము
నగి నగి కాలము నాఁటకము
యెగువనె శ్రీవేంకటేశ్వరుఁ డేలిక
గగనముమీఁదిది కైవల్యము ॥ నానా ॥

సంపుటం-3-కీ-576

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తనరమణీయం
స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

261

ఝంఝూటి                    రేకురాగం : మాళవి

శరణుశరణు సురేంద్రసన్నుత శరణు శ్రీసతివల్లభా
శరణు రాక్షసగర్వసంహర శరణు వేంకటనాయకా   ॥ పల్లవి ॥

కమలధరుఁడును కమలమిత్రుఁడు కమలశత్రుఁడు పుత్రుఁడు
క్రమముతో మీకొలువు కిప్పుడు కాచినా రెచ్చరికయా   ॥ శర ॥

అనిమిషేంద్రులు మునులు దిక్పతు లమర కిన్నర సిద్ధులు
ఘనతతో రంభాదికాంతలు కాచినా రెచ్చరికయా   ॥ శర ॥

ఎన్నఁగల ప్రహ్లాదముఖ్యులు నిన్నుఁ గొలువఁగ వచ్చిరీ
విన్నపము వినవయ్య తిరుపతి వేంకటాచలనాయకా   ॥ శర ॥

అన్నమాచార్యుల జీవితచరిత్ర
పీఠిక పుట-67

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య సంకీర్తన రమణీయం

స్వరకర్త & గాయకులు : నేదునూరి కృష్ణమూర్తి

క్యాసెట్ నెం. 27

పలుకుతేనెలతల్లి–I



**ఆనందభైరవి** **రేకురాగం: ఆనందభైరవి**

కంటి శుక్రవారము గడియ లేడింట
అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని ॥ పల్లవి ॥

సొమ్ములన్నీ కడఁబెట్టి సొంపుతో గోణముగట్టి
కమ్మని కదంబముకప్పు పన్నీరు
చెమ్మతోన వేష్టువలు తొమ్ము తల మొల చుట్టి
తుమ్మెదమైచాయతోన నెమ్మదినుండే స్వామిని ॥ కంటి ॥

పచ్చకప్పురమె నూఱి పసిఁడిగిన్నెల నించి
తెచ్చి శిరసాదిగ దిగ నలఁది
అచ్చెరపడిచూడ అందరికన్నుల కింపై
నిచ్చమల్లె పూవువలె నిటు తా నుండే స్వామిని ॥ కంటి ॥

తట్టుపునుఁగె కూర్చి చట్టలు చేరిచి నిప్పు
పట్టి కరఁగించి వెండిపళ్యాల నించి
దట్టముగ మేననిండ పట్టించి దిద్ది
బిట్టువేడుక మురియుచుండే బిత్తరి స్వామిని ॥ కంటి ॥

అన్నమాచార్యుల జీవితచరిత్ర
పీఠిక పుట-31

***

క్యాసెట్ పేరు : **పలుకు తేనెలతల్లి-1**

స్వరకర్త : **నేదునూరి కృష్ణమూర్తి**

గాయకులు : **జి. బాలకృష్ణప్రసాద్ & విజయబాల**

శంకరాభరణం　　　రేకురాగం: శంకరాభరణం

అలరులు గురియఁగ నాడెనదే
అలకలఁ గులుకుల నలమేల్ మంగ ॥పల్లవి॥

అరవిరి సొబగుల నతివలు మెచ్చఁగ
అరతెర మరఁగున నాడెనదే
వరుస పూర్వదువాళపు తిరుపుల
హరిఁగరఁగింపుచు నలమేల్ మంగ ॥అలరు॥

మట్టపు మలపుల మట్టెల కెలపుల
తట్టెడి నడపుల దాఁటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు నలమేల్ మంగ ॥అలరు॥

చిందుల పాటల శిరి పొలయాటల
అందెల మోఁతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చఁగ
అందపు తిరుపుల నలమేల్ మంగ ॥అలరు॥

సంపుటం-5 కీ-24

***

క్యాసెట్ పేరు : పలుకు తేనెలతల్లి-1
స్వరకర్త : రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ
గాయకులు : జి. బాలకృష్ణ ప్రసాద్ & ఎస్.పి. శ్రీదేవి.

భైరవి　　　　　　　　　　రేకురాగం: భైరవి

అమ్మమ్మ యేమమ్మ అలమేల్మంగ నాచారమ్మ
తమ్మి యింట వలరుకొమ్మా వోయమ్మా　　　　　॥ పల్లవి ॥

నీరిలోనాఁదల్లడించి నీకే తలవంచి
నీరికిందాఁ బులకించి నీ రమణుండు
గోరికొనఁ జెమరించిం గోపమేపచరించి
సారెకు నీయల కిట్టి చాలించవమ్మా　　　　　॥ అమ్మ ॥

నీకుఁగానె చెయిజాఁచి నిండాఁ గోపమురేఁచి
మేకొని నీవిరహాన మేను వెంచేని
యీకడాకడి సతుల హృదయమే పెరరేఁచి
నాకు మడిచియ్యనైనా నానతియ్యవమ్మా　　　　　॥ అమ్మ ॥

చక్కఁదనములె పెంచి సకలముఁగాలదంచి
నిక్కపు వేంకటేశుండు నీకె పొంచేని
మక్కువతో నలమేల్ మంగనాచారమ్మా నీ
యక్కున నాతని నిట్టె అలరించవమ్మా　　　　　॥ అమ్మ ॥

సంపుటం-6-కీ-64

***

క్యాసెట్ పేరు : పలుకు తేనెలతల్లి-1

స్వరకర్త : రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

గాయకులు : జి. బాలకృష్ణ ప్రసాద్ & ఎస్.పి. శ్రీదేవి.

పాడి　　　　　　　　రేకురాగం: పాడి

చక్కని తల్లికి చాఁగుబళా తన--
చక్కెరమోవికి చాఁగుబళా　　　　　　॥పల్లవి॥

కులికేటి మురిపెపుఁ గుమ్మరింపుఁ దన--
సళుపుఁ జూపులకు చాఁగుబళా
పలుకుల సొలపులఁ బతితోఁ గసరెడి--
చలముల యలుకకు చాఁగుబళా　　　　　　॥చక్కని॥

కిన్నెరతోఁ బతి కెలన నిలుచుఁ దన--
చన్ను మెఱుఁగులకు చాఁగుబళా
ఉన్నతిఁ బతిపై నొరగి నిలుచుఁదన--
సన్నపు నడిమికి చాఁగుబళా　　　　　　॥చక్కని॥

జందెపు ముత్యపు సరులహారముల--
చందనగంధికి చాఁగుబళా
విందయి వేంకటవిభుఁ బెనఁచిన తన--
సందిదండలకు చాఁగుబళా　　　　　　॥చక్కని॥

సంపుటం-5 కీ-107

***

క్యాసెట్ పేరు : పలుకు తేనెలతల్లి-1
స్వరకర్త : రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ
గాయకులు : జి. బాలకృష్ణ ప్రసాద్ & ఎస్.పి. శ్రీదేవి.

**మధ్యమావతి** **రేకురాగం : లలిత**

చూడరమ్మ సతులాల సోబానఁ బాడరమ్మ
కూడున్నది పతిఁ జూడికుడతనాచారి ॥ పల్లవి ॥

శ్రీమహాలక్ష్మియట సింగారాల కేమరుదు
కాముని తల్లియట చక్కఁదనాల కేమరుదు
సోముని తోఁబుట్టువట సొంపుఁ గళ కేమరుదు
కోమలాంగి యీ చూడికుడుతనాచారి ॥ చూడ ॥

కలశాబ్ధికూఁతురట గంభీరాల కేమరుదు
తలఁప లోకమాతయట దయ మరి యేమరుదు
జలజనివాసియట చల్లఁదన మేమరుదు
కొలఁదిమీర యీ చూడికుడుతనాచారి ॥ చూడ ॥

అమరవందితయట అట్టె మహి మేమరుదు
అమృతము చుట్టమట ఆనందాల కేమరుదు
తమితో శ్రీవేంకటేశుఁ దానె వచ్చి పెండ్లాడె
కొమెరవయసు యీ చూడికుడుతనాచారి ॥ చూడ ॥

సంపుటం-26-కీ- 246

***

క్యాసెట్ పేరు : **పలుకుతేనెలతల్లి-I**
స్వరకర్త : **జి. బాలకృష్ణప్రసాద్**
గాయకులు : **జి. బాలకృష్ణప్రసాద్ & జి. రాధ**

అభేరి　　　　　　　　రేకురాగం : శంకరాభరణం

ఏమని పొగడుదుమే యిఁక నిన్నును
ఆమనిసొబగులఅలమేల్మంగ　　　　　॥ పల్లవి ॥

తెలిఁగన్నుల నీతేటలేకదవే
వెలయఁగ విభునికి వెన్నెలలు
పులకల మొలకలపొదు లివిగదవే
పలుమరుఁ బువ్వులపానుపులు　　　　　॥ ఏమ ॥

తియ్యనినీమోవితేనెలే కదవే
వియ్యపురమణుని విందు లివి
ముయ్యకమూసిన మొలకనవ్వగదె
నెయ్యపుఁగప్రపునెరిబాగాలు　　　　　॥ ఏమ ॥

కైవసమగునీకాఁగిలేకదవే
శ్రీవేంకటేశ్వరుసిరినగరు
తావుకొన్నమీతమకములేకదే
కావించిన మీకల్యాణములు　　　　　॥ ఏమ ॥

సంపుటం-18-కీ-538

***

క్యాసెట్ పేరు　　　: పలుకుతేనెలతల్లి-I
స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

**సామ** **రేకురాగం: సామంతం**

ఎటువంటి మోహమో యెట్టితమకమొ కాని
తటుకనను దేహ మంతయు మఱచెఁ జెలియ ॥ పల్లవి ॥

పలుకుఁదేనెలఁ గొసరి పసిఁడికిన్నెర మీఁటి
పలుచనెలుఁగున నిన్నుఁ బాడి పాడి
కలికి కన్నీరు బంగారుపయ్యెద నొలుక
తలయూఁచి తనలోనె తలవంచుఁ జెలియ ॥ ఎటు ॥

పడఁతి నీవునుఁ దాను పవళించుపరపుపై
పొడముపరితాపమునఁ బొరలి పొరలి
జడిగొన్న జవ్వాది జారుచెమటలఁ దోఁగి
యుడుకునూరుపుల నుసురుసురాయెఁ జెలియ ॥ ఎటు ॥

తావిచల్లెడిమోము దమ్మి గడు వికసించె
లోవెలితినవ్వులను లోఁగి లోఁగి
శ్రీవేంకటేశ లక్ష్మీకాంత నిన్నుఁ గలసి
యీవైభవము లందె నిదివో చెలియ ॥ ఎటు ॥

సంపుటం-6-కీ-101

***

క్యాసెట్ పేరు : **పలుకు తేనెలతల్లి-I**

స్వరకర్త : **సంగీతరావు**

గాయకులు : **జి. బాలకృష్ణప్రసాద్**

క్యాసెట్ నెం. 28

పలుకుతేనెలతల్లి–II



**హిందోళ** **రేకురాగం : హిందోళ**

వచ్చెను అలమేలు మంగ ఈ
పచ్చల కడియాల పణతి చెలంగ ॥ పల్లవి ॥

బంగారు చేదివిటీలు పూని
శృంగారవతులు వేవేలు రాగా
రంగైన వింజామరలు వీవ
మాంగల్యలీల సొంపగు జవరాలు ॥ వచ్చెను ॥

పలుకుల తేనియ లొలుక చెంత
చిలుకలు కలకల పలుక రవల
గిలుకు పావలు ముద్దుగులుక మేటి
కలికి చూపుల మొనలు తళుకని చిలుక ॥ వచ్చెను ॥

రంభాది సతులెల్ల చేరి ఎదుట
గంభీర గతులను మీర నటనా
రంభములను మేలుకోరి కొలువ
అంభోజాక్షుడౌ వేంకటేశు నొయ్యారి ॥ వచ్చెను ॥

అన్నమయ్య సంకీర్తనాత్రిశతి-కీ-255

***

క్యాసెట్ పేరు : **పలుకుతేనెలతల్లి -2**

స్వరకర్త & గాయకులు : **జి. బాలకృష్ణప్రసాద్**

**ధర్మవతి** **రేకురాగం : పాడి**

విభుని వినయములు వినవమ్మా నిను-
నభయంబడిగీ నయ్యో తాను ॥పల్లవి॥

రహస్యమున శ్రీరమణుఁడు పంపిన
విహరణలేకలు వినవమ్మా
అహిపతిశయనంబతితాపంబై
బహువేదనకగపడెనట తాను ॥విభుని॥

ఆదిమపతి నీ యడుగుల కెరగిన-
వేదాంతరచన వినవమ్మా
నీదయగానక నిమిషమె యుగమై
ఖేదంబున నలఁగీనట తాను ॥విభుని॥

కింకరుఁడట నీ కినుకసేఁతలకు
వేంకటపతిగతి వినవమ్మా
సంకెలేక నీచనవున జగములు
కొంకకిపుడె చేకొనెనట తాను ॥విభుని॥

సంపుటం-5 కీ-308

***

క్యాసెట్ పేరు : **పలుకుతేనెల తల్లి - 2**

స్వరకర్త : **జి. మైథిలి**

గాయకులు : **శాంతి వెంకటకృష్ణన్**

శుద్ధధన్యాసి                    రేకురాగం: పాళంగనాట

పరమాత్ముఁ డైనహరి పట్టపురాణివి నీవు
ధర మమ్ము విచారించఁదగు నీకు నమ్మా        ॥ పల్లవి ॥

కమలజుఁ గన్నతల్లి కామునిఁ గన్నతల్లి
అమరులఁ గన్నతల్లి ఆదిమలక్ష్మి
విమలపు నీపతికి విన్నపము సేసిమమ్ము
నెమకి యేలితి దయ నీకే తగునమ్మా        ॥ పర ॥

కామధేను తోఁబుట్టుగ కల్పకము తోఁబుట్టుగ
దోమటి చల్లనిచంద్రునితోఁబుట్టుగ
నీమగనిపంపునను నిజసిరు లిచ్చితివి
నేమపువితరణము నీకే తగునమ్మా        ॥ పర ॥

పాలజధికన్యవు పద్మాసనవి నీవు
పాలఁబండే శ్రీవేంకటపతిదేవివి
యేలిన యితవిబంట్ల కిహపరా లిచ్చి మా-
పాలఁ గలిగితివి సంబంధము మేలమ్మా        ॥ పర ॥

సంపుటం-20-కీ-36

***

క్యాసెట్ పేరు : **పలుకుతేనెలతల్లి-2**

స్వరకర్త : **నేదునూరి కృష్ణమూర్తి**

గాయకులు : **జి. బాలకృష్ణప్రసాద్ & ఎన్.సి.శ్రీదేవి**

**ఖరహరప్రియ** **రేకురాగం: దేవగాంధారి**

హరి నిన్నుఁ బిలిచీని అదిగో వమ్మా
తెరమఱఁ గేఁకనేల తియ్యవమ్మా ॥ పల్లవి ॥

చిత్తరు పతిమవంటి చెలియా
యిత్తల పతికి విడె మియ్యవమ్మా
కొత్తమెఱుఁగుఁ బోలిన కోమలి
మొత్తమి కూరిమిపతిమోము చూడవమ్మా ॥ హరి ॥

బంగారుబొమ్మవంటి పడఁతి
అంగవించి పతితో మాఁటాడవమ్మా
అంగజు శరమువంటి అతివె! నీకు
నంగతన మిది యాల నవ్వవమ్మా ॥ హరి ॥

చంచుల చిగురువంటి జవ్వని
కొంచక శ్రీవేంకటేశుఁ గూడితివమ్మా
మించుఁదమ్మిలోని యలమేలుమంగా
యెంచి యిద్దరును మమ్ము నేలరమ్మా ॥ హరి॥

సంపుటం-26-కీ- 112

***

క్యాసెట్ పేరు : **పలుకుతేనెలతల్లి-2**

స్వరకర్త : **జి. బాలకృష్ణప్రసాద్**

గాయకులు : **జి. బాలకృష్ణప్రసాద్ & ఎన్.సి. శ్రీదేవి**

**లలిత** **రేకురాగం: లలిత**

జయలక్ష్మి వరలక్ష్మి సంగ్రామవీరలక్ష్మి
ప్రియురాలవై హరికిఁ బెరసితివమ్మా ॥ పల్లవి ॥

పాలజలనిధిలోని పసనైనమీఁగడ
మేలిమితామరలోని మించువాసన
నీలవర్ణునురముపై నిండిననిధానమవై
యేలేవు లోకములు మమ్మేలవమ్మా ॥ జయ ॥

చందురుతోడఁబుట్టినసంపదలమెఱుఁగవో
కందువ బ్రహ్మలఁ గాచేకల్పవల్లి
అందినగోవిందునికి అండనే తోడునీడవై
వుందానవు మాఇంటనే వుండవమ్మా ॥ జయ ॥

పదియారువన్నెలతో బంగారుపతిమ
చెదరనివేదములచిగురుఁబోడి
యెదుట శ్రీవేంకటేశునిల్లాలవై నీవు
నిదుల నిలిచేతల్లి నీవారమమ్మా ॥ జయ ॥

సంపుటం-19-కీ-520

***

క్యాసెట్ పేరు : పలుకుతేనెలతల్లి-2
స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్
గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్ & ఎన్.సి.శ్రీదేవి

అభేరి రేకురాగం: సాళంగనాట

పలుకుఁదేనెల తల్లి పవళించెను
కలికితనముల విభునిఁ గలసినది గాన ॥ పల్లవి ॥

నిగనిగని మోముపై నెఱులు గెలఁకులఁ జెదర
పగలైన దాఁకఁ జెలి పవళించెను
తెగని పరిణతులతోఁ దెల్లవాఱినదాఁక
జగదేకపతి మనసు జట్టిగొనెఁగాన ॥ పలు ॥

కొంగుజాఱిన మెఱుఁగు గుబ్బలొలయఁగఁ దరుణి
బంగారు మేడపైఁ బవళించెను
చెంగలువ కనుఁగొనల సింగారములు దొలఁక
నంగజగురునితోడ నలసినదికాన ॥ పలు ॥

మురిపెంపు నటనతో ముత్యాలమలఁగుపై
పరవశంబునఁ దరుణి పవళించెను
తిరువేంకటచలాధిపుని కౌఁగిటఁ గలసి
యరవిరైనునఁ జెమట నంటినదికాన ॥ పలు ॥

సంపుటం-6-కీ-74

***

క్యాసెట్ పేరు : పలుకుతేనెలతల్లి-2

స్వరకర్త : నేదునూరి కృష్ణమూర్తి

గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్ & ఎన్.సి. శ్రీదేవి

కురంజి　　　　రేకురాగం: మంగళకౌశిక

క్షీరాబ్ధికన్యకకు శ్రీమహాలక్ష్మికిని
నీరజాలయమునకు(యకును?) నీరాజనం　　॥ పల్లవి ॥
జలజాక్షిమోమునకు జక్కవకుచంబులకు
నెలకొన్న కప్పురపునీరాజనం
అలివేణితురుమునకు హస్తకమలంబులకు
నిలువుమాణిక్యములనీరాజనం　　॥ క్షీరా ॥

చరణకిసలయములకు సకియరంభోరులకు
నిరతమగుముత్తేలనీరాజనం
అరిదిజఘనంబునకు నతివనిజ(నత?)నాభికిని
నిరతి నానావర్ణనీరాజనం　　॥ క్షీరా ॥

పగటు శ్రీవేంకటేశుపట్టపురాణియై
నెగడుసతికళలకును నీరాజనం
జగతి నలమేల్మంగచక్కఁదనముల కెల్ల
నిగుడు నిజశోభనపునీరాజనం　　॥ క్షీరా ॥

సంపుటం-20-కీ-295

***

క్యాసెట్ పేరు　: **పలుకుతేనెలతల్లి-2**
స్వరకర్త　: **కడయనల్లూర్ అర్. వెంకట్రామన్**
గాయకులు　: **శాంతి వెంకటకృష్ణన్ & బృందం**

క్యాసెట్ నెం. 2 9

అన్నమయ్య వెంకటాద్రి నృసింహుడు



భైరవి　　　　　　　　రేకురాగం : భైరవి

చూడుఁడిందరికి సులభుఁడు హరి-
తోడునీడయగుదొరముని యితఁడు　　　　॥పల్లవి॥

కైవల్యమునకుఁగనకపుతాపల-
త్రోవై శ్రుతులకుఁదుదిపదమై
పావన మొకరూపమై విరజకు
నావై యున్నాఁడిదె యితఁడు　　　　॥చూడు॥

కాపాడఁగ లోకములకు సుజ్ఞాన-
దీపమై జగతికిఁదేజమై
పాపా లడఁపఁగ భవపయోధులకు
తేపై యున్నాఁడిదే యితఁడు　　　　॥చూడు॥

కరుణానిధిరంగపతికిఁగాంచీ-
వరునకు వేంకటగిరిపతికి
నిరతి నహోబలనృకేసరికిఁద-
త్పరుఁడగు శఠగోప(ం) ముని యితఁడు　　　　॥చూడు॥

సంపుటం 1-కీ-117

★★★

క్యాసెట్ పేరు　: అన్నమయ్య వెంకటాద్రి నృసింహుడు

స్వరకర్త　: రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

గాయకులు　: జి. బాలకృష్ణప్రసాద్

బౌళిరామక్రియ　　　　రేకురాగం: బౌళిరామక్రియ

అభయదాయకుఁడ వదె నీవే గతి
యిభరక్షక నను నిపుడు గావవే　　　　॥ పల్లవి ॥

భయహర దైతేయభంజన కేశవ
జయ జయ నృసింహ సర్వేశ్వరా
నియతము మాకిదె నీపాదములే గతి
క్రియగా మమ్మేలి కింక లుడపవే　　　　॥ అభ ॥

బంధవిమోచన పాపవినాశన
సింధురవరదా శ్రితరక్ష
కంధరవర్ణుఁడ గతి నీనామమె
అంధకారముల నణఁచి మనుపవే　　　　॥ అభ ॥

దైవశిఖామణి తతచక్రాయుధ
శ్రీవేంకటగిరి శ్రీరమణా
సావధాన నీశరణ్యమే గతి
వేవేలకు నావిన్నప మిదియే　　　　॥ అభ ॥

సంపుటం-3-కీ- 420

***

క్యాసెట్ పేరు　　　: అన్నమయ్య వెంకటాద్రినృసింహుడు

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

అరాణా    రేకురాగం : పాడి

నరసింహ రామకృష్ణ నమో శ్రీవేంకటేశ
నరుగ నాశత్రుల సంహరించవే ॥పల్లవి॥

బావతిట్లకు శిశుపాలునిఁ జంపిన-
యేవకోపకాఁడవు నేఁ డెందు వోతివి
నీవాఁడనని నన్ను నిందించి (చే?) శత్రువును
చావఁగొట్టి వానినిట్టే సంహరించవే ॥నర॥

దాసుని భంగించేటి తరిఁ గస్యఁ (పుఁ) జంపిన
యీసుకోపకాఁడ విపు డెందువోతివి
మేసుల నీలాంఛనాలు మించి నన్ను దూషించే
సాసించి శత్రువును సంహరింపవే ॥నర॥

కల్లలాడి గూబయిల్లు గైకొన్న గద్దఁజంపిన
యెల్లగాఁగఁ గోపకాఁడ వెందువోతివి
యిల్లిదె శ్రీవేంకటేశ యీ నీమీఁదిపాటలు
జల్లన దూషించుశత్రువు సంహరింపవే ॥నర॥

సంపుటం - 4 - కీర్తన - 454

★ ★ ★

క్యాసెట్ పేరు : అన్నమయ్య వెంకటాద్రినృసింహుడు

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

**రీతిగౌళ** **రేకురాగం : రామక్రియ**

గరుడాద్రి వేదాద్రి కలిమి యీపె
సిరులొసఁగీఁ జూడరో చింతామణీ యీపె ॥పల్లవి॥

పాలజలధిఁ బుట్టిన పద్మాలయ యీపె
లాలిత శ్రీనరసింహులక్ష్మి యీపె
మేలిమి లోకమాతయై మించిన మగువ యీపె
యీలీల లోకములేలే యిందిర యీపె ॥గరు॥

ఘనసంపదలొసఁగు కమలాకాంత యీపె
మనసిజుఁ గనిన రమాసతి యీపె
అనిశముఁ బాయనిమహోహరిప్రియ యీపె
ధనధాన్యరూపపుశ్రీతరుణి యీపె ॥గరు॥

రచ్చలవెలసినట్టిరమావనిత యీపె
మచ్చికగలయలమేల్‌మంగ యీపె
యిచ్చట వేంకటాద్రి నీ యహోబలమునందు
నిచ్చలూఁ దావుకొనిననిధాన మీపె ॥గరు॥

సంపుటం - 4 - కీర్తన - 522

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య వెంకటాద్రినృసింహుడు

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

283

హంసధ్వని　　　　రేకురాగం : శంకరాభరణం

నమితదేవం భజే నారసింహం
సుముఖకరుణేక్షణం సులభనరసింహం　　॥ పల్లవి ॥

విజయనరసింహం వీరనరసింహం
భుజబలపరాక్రమస్ఫుటనృసింహం
రజనీచరవిదళనవిరాజితనృసింహం
సుజనరక్షకమహాశూరనరసింహం　　॥ నమి ॥

దారుణనృసింహం ప్రతాపనరసింహం
చారుకల్యాణనిశ్చలనృసింహం
ధీరచిత్తావాసదివ్యనరసింహం
సారయోగానందచతురనరసింహం　　॥ నమి ॥

విమలనరసింహం విక్రమనృసింహం
కమనియ్యగుణగణాకరనృసింహం
అమితసుశ్రీవేంకటాద్రినరసింహం
రమణియ్యభూషాభి రామనరసింహం　　॥ నమి ॥

సంపుటం-3-కీ-514

***

క్యాసెట్ పేరు　　: అన్నమయ్య వేంకటాద్రి నృసింహుడు

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

రాగమాలిక                                    రేకురాగం: వాఁటి

ఘోరవిదారణ నారసింహ నీ-
వీరూపముతో నెట్లుండితివో                          ॥ పల్లవి ॥

ఉడికెడికోపపుటూర్పులఁ గొండలు
పొడివొడిదై నభమునకెగయ
బెడిదపురవమున పిడుగులు దొరుగఁగ
యెడనెడ నీ వపు డెట్లుండితివో                          ॥ ఘోర ॥

కాలానలములు గక్కుచు నయన-
జ్వాలల నిప్పులు చల్లుచును
భాలాక్షముతో బ్రహ్మాండకోట్ల-
కేలికవై నీ వెట్లుం డితివో                          ॥ ఘోర ॥

గుటగుటరవములు కుత్తికఁ గులుకుచు
గిటగిటఁ బండ్లు గీఁటుచును
తటతటఁ బెదవులు దవడలు వణఁకఁగ
ఇటువలె నీ వపుడెట్లుండితివో                          ॥ ఘోర ॥

గోళ్ళమెఱుఁగుల కొంకులపెదపెద-
వేళ్ళ దిక్కులు వెదకుచును
నీళ్ళతీగెలు నిగుడఁగ నోర ను-
చ్చిళ్ళు గమ్మఁగ నెట్లుండితివో.                          ॥ ఘోర ॥

హిరణ్యకశిపుని నేపడఁచి భయం-
కరరూపముతోఁ గడుమెరసి
తిరువేంకటగిరిదేవుఁడ నీవిఁక
యిరవుకొన్ననాఁ డెట్లుండితివో                          ॥ ఘోర ॥

సంపుటం-1-కీ- 68

★★★

క్యాసెట్ పేరు : అన్నమయ్య వెంకటాద్రి నృసింహుడు

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణ ప్రసాద్

మధ్యమావతి　　　　　రేకురాగం: దేసాక్షి

వేదములే నీనివాస మట విమలనారసింహా
నాదప్రియ సకలలోకపతి నమో నమో నారసింహా　　॥పల్లవి॥

ఘోరపాతక నిర్హరణా కుటిలదైత్యదమనా
నారాయణ రమాధినాయక నగధర నరసింహా
నీరూపం బింత యంత యని నిజము దెలియరాదు
యీరీతిఁ ద్రివిక్రమాకృతి నేచితి నరసింహా　　॥వేదము॥

గోవిందా గుణగుణరహితా కోటిసూర్యతేజా
శ్రీవల్లభ పురాణపురుషా శితనఖ నరసింహా
దేవ మిము బ్రహ్మాదులకును తెలియ నలవి గాదు
భావించఁగ ప్రహ్లాదు నెదుటఁ బరగితి నరసింహా　　॥వేదము॥

దాసపరికరసులభ తపనచంద్రనేత్రా
వాసవసురముఖమునిసేవిత వందితనరసింహా
భాసురముగ శ్రీ వేంకటగిరిఁ బాయనిదైవమ వటుగానా
వోసర కిపు డేగితి విట్ల నహోబల నరసింహా　　॥వేదము॥

సంపుటం- 15 -కీ- 131

★★★

| | |
|---|---|
| క్యాసెట్ పేరు | : అన్నమయ్య వెంకటాద్రి నృసింహుడు |
| స్వరకర్త | : జి. బాలకృష్ణప్రసాద్ |
| గాయకులు | : జి. మధుసూదనరావు & ఎన్.సి. శ్రీదేవి |

ఆనందభైరవి    రేకురాగం: బౌళి

పాడరే సోబనాలు పడఁతులాల
వేడుక లిద్దరికిని వెలసెఁ జూడరే    ॥ పల్లవి ॥

కొండలే పీఁటలుగాఁ గూచున్నా రెదురుబడి-
నండనే నారసింహుఁడు నాదిలక్ష్మియు
వెండిఁబైఁడినిండుకొన్న వేదాద్రిగరుడాద్రుల
పెండిలాడే రిద్దరును ప్రియములఁ జూడరే    ॥ పాడ ॥

భవనాశిజలములఁ బాయక తోడ నీళ్లాడి-
రివలా నవలాఁ దాము యేటిదరుల
జవళి మంచిపూవుల సరిసేసలు వెట్టుచు
తవిలి సుముహూర్తానఁ దప్పక చూచేరు    ॥ పాడ ॥

పొందుగఁ గనకావతిభోగావతినదుల
సందడివసంతముగాఁ జల్లులాడుచు
అందమై శ్రీ వేంకటాద్రి నహోబలాన నొక-
చందమునఁ గూడి కూడి సరసములాడేరు    ॥ పాడ ॥

సంపుటం-18-కీ-436

***

క్యాసెట్ పేరు : అన్నమయ్య వెంకటాద్రి నృసింహుడు
స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్
గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్ & బృందం, ఎన్.సి.శ్రీదేవి

క్యాసెట్ నెం. 30

శ్రీనివాస శ్రుతిభూషణం



శుద్ధధవ్యాప్తి　　　　రేకురాగం : సామంతం

తానే తానే యిందరి గురుఁడు
సానఁబట్టినభోగి జ్ఞానయోగి ॥పల్లవి॥

అపరిమితములైనయజ్ఞాలు వడిఁ జేయఁ
బ్రపన్నులకు బుద్ధి పచరించి
తపముగా ఫలపరిత్యాగము సేయించు
కపురుల గరిమల కర్మయోగి ॥తానె॥

అన్ని చేఁతలును బ్రహ్మార్పణవిధిఁ జేయ
మన్నించు బుద్ధులను మరుగఁజెప్పి
వున్నతపదమున కొనరఁగఁ గరుణించ (చు?)
పన్నగశయనుఁడే బ్రహ్మయోగి ॥తానె॥

తనరఁగఁ గపిలుఁడై దత్తాత్రేయుఁడై
ఘనమైనమహిమ శ్రీవేంకటరాయఁడై
వొనరఁగ సంసారయోగము గృపసేయు
అనిమిషగతుల నభ్యాసయోగి ॥తానె॥

సంపుటం - 4 - కీర్తన - 355

***

క్యాసెట్ పేరు　　: శ్రీనివాస శ్రుతిభూషణం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

## బిలహరి                రేకురాగం : బిలహరి

ఈతఁడే హరుఁడు యీతఁడే యజుఁడు
ఈతనికి నీచేఁతలెంత ఘనమటుగాన ॥పల్లవి॥

కడుఁ బెక్కు బ్రహ్మాండకటకములు సుడివడిన
కడుపులో నిడుకొన్న ఘనుఁడు
వెడలి పూతకిచంటివిషము దాఁగినయంత
వడిఁ దనకు నేమాయ వట్టిబూమెలు గాక ॥ఈత॥

ఎల్లజలధులు మిగిలి యేకమై పబ్బినపు
డుల్లసిల్లుచు నీతఁడుండు
మల్లాడి యొక రెండు మద్దులు విరచినట్టి
బల్లిదుఁడవని నిన్నుఁ బరిణమింతురుగాన (క?) ॥ఈత॥

తిరువేంకటేశ్వరుఁడు దేవదేవోత్తముఁడు
పరిపూర్ణుఁ డచ్యుతుఁ డభవుఁడు
శరణాగతుల రక్షసేయు (వా?)ఁడను మాఁటి(?)
గురుతుగాఁ దలపోసి కొనియాడఁగా వలసె ॥ఈత॥

సంపుటం - 4 - కీర్తన - 47
(అనుబంధం)

★ ★ ★

క్యాసెట్ పేరు : శ్రీనివాస శ్రుతిభూషణం

స్వరకర్త & గాయకులు : జి.బాలకృష్ణప్రసాద్

హిందోళ రేకురాగం : లలిత

నారాయణ నీనామమె గతి యిఁక
కోరికలు నాకుఁ గొనసాగుటకు ॥పల్లవి॥

పైపై ముందట భవజలధి
దాపు వెనకఁ జింతాజలధి
చాపలము నడుమ సంసారజలధి
తేప యేది యివి తెగనీఁదుటకు ॥నారా॥

పండె నెడమఁ బాపపురాశి
అండఁ గుడిని పుణ్యపురాశి
కొండను నడుమఁ ద్రిగుణరాశి - యివి
నిండఁ గుడుచుటకు నిలుకడ యేది ॥నారా॥

కిందిలోకములు కీడునరకములు
అందేటిస్వర్గా లవె మీఁద
చెంది యంతరాత్మ శ్రీవేంకటేశ నీ-
యందె పరమపద మవల మరేది ॥నారా॥

సంపుటం - 4 - కీర్తన - 388

★ ★ ★

క్యాసెట్ పేరు : శ్రీనివాస శ్రుతిభూషణం

స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్

గాయకులు : ఎన్.సి.శ్రీదేవి

దేశి                    రేకురాగం: లలిత

అరసి నన్ను (గాచినాతనికి శరణు
పరము నిహమునేలేపతికిని శరణు    ॥ పల్లవి ॥

వేదములుదెచ్చినట్టివిభునికి శరణు
ఆదిమూలమంటేవచ్చినతనికి శరణు
యేదెసా( దానై యున్న యీతనికి శరణు
శ్రీదేవిమగ(డైన శ్రీపతికి శరణు    ॥ అర ॥

అందరికి( బ్రాణమైన ఆతనికి శరణు
ముందు మూ(డుమూర్తులమూర్తికి శరణు
దిందువడి దేవతలదేవునికి శరణు
అంది మిన్ను నేలనేకమైనతనికి శరణు    ॥ అర ॥

తానే చేతన్యమైనదైవానకు శరణు
నానాబ్రహ్మాండాలనాథునికి శరణు
ఆనుక శ్రీవేంకటాద్రియందునుండి వరములు
దీనుల కిందరి కిచ్చే దేవునికి శరణు    ॥ అర ॥

సంపుటం-3-కీ- 374

***

క్యాసెట్ పేరు : శ్రీనివాసశ్రుతిభూషణం

స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్

గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్ & ఎస్.సి. శ్రీదేవి

మోహన రేకురాగం : సామంతం

తత్తా తిగుడి దింధి తక డింధిం
తిత్తి తిత్తితి తితి తితి తితి ॥ పల్లవి ॥

దానవవదనవనితానదాన సం
ధాన రుధిరనిజపానమిదం
నానాభూతగణానాం గానం
దీనజనానాం తిత్తితి తితి ॥ తత్తా ॥

విమతదనుజమత విభవపరిభవిత
సమధికం తవ శౌర్యమిదం
ప్రమదాభవ్యం ప్రమదాభరణం
తిమిరనిరసనం తిత్తితి తితి ॥ తత్తా ॥

తిరువేంకటగిరి దేవనిధానం
పరమామృతరసభాగ్య మిదం
కరుణావరణం కమలాఘటనం
తిరో తిరో తిత్తితి తితి తితి ॥ తత్తా ॥

సంపుటం-6-కీ-46

***

క్యాసెట్ పేరు : శ్రీనివాస శ్రుతిభూషణం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

మోహన                                   రేకురాగం : శ్రీరాగం

నమో నారాయణాయ నమః
సమధికానందాయ సర్వేశ్వరాయ ॥పల్లవి॥

ధరణీసతీఘన స్తనశైలపరిరంభ-
పరిమళశ్రమజలప్రమదాయ
సరసిజనివాసినీసరసప్రణామయుత-
చరణాయ తే నమో సకలాత్మకాయ ॥నమో॥

సత్యభామాముఖాంచనపత్రవల్లికా-
నిత్యరచనక్రియానిపుణాయ
కాత్యాయనీస్తోత్రకామాయ తే నమో
ప్రత్యక్షనిజపరబ్రహ్మరూపాయ ॥నమో॥

దేవతాధిపమకుటదివ్యరత్నాంశుసం-
భావితామలపాదపంకజాయ
కైవల్యకామినీకాంతాయ తే నమో
శ్రీవేంకటాచల శ్రీనివాసాయ ॥నమో॥

సంపుటం 1-కీ-245

★★★

క్యాసెట్ పేరు : శ్రీనివాసశ్రుతిభూషణం

స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్

గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్ & ఎస్.సి. శ్రీదేవి

పటహిందోళం		రేకురాగం: దేసాళం

రమణుఁడు పిలిచీని రావే చెలియ నీవు
తమకమే వలెఁగాక తరుణులకు	॥ పల్లవి ॥

తలఁపుకొలఁది మంచితనమే వలెఁగాక
చలపాదితనమేల సరసులకు
వెలలేనిమాటల వినయమే వలెఁగాక
పొలపువెంగెములేల సుగుణులకు	॥ రమ ॥

కోటిసేయ వలపులు కుమ్మరించవలెఁగాక
నీటుతో గర్వములేల నేర్పరులకు
మేటిసరసములాడి మెఱయఁగవలెఁగాక
జూటుఁదనములేఁటికి సొంపుదొరలకును	॥ రమ ॥

నయగారితనమున నవ్వు నవ్వవలెఁగాక
రయమున దాఁగనేల రసికులకు
నియతి నన్నేలినాఁడు నేఁడు శ్రీవేంకటేశుఁడు
క్రియతో వేసరనేల కిమ్ముల దేవుళ్లకు	॥ రమ ॥

సంపుటం-24-కీ-550

***

క్యాసెట్ పేరు		: శ్రీనివాసశ్రుతిభూషణం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

**మోహన** **రేకురాగం: పాళంగం**

ఇదివో సుద్దులు యీరేపల్లెను
కదిసి యిందరివీఁ గైకొనవయ్యా ॥ పల్లవి ॥

పలచనిరెప్పలఁ బగటులు నెరపుచు
సొలసి నిన్నొకతె చూచెనటా
తళుకులగోళ్ల దండె మీఁటి యదె
పలికి నిన్నొకతె పాడెనటా ॥ ఇది ॥

చనవులు నెరపుచు సన్న సేయుచును
ననుపున నొక్కతె నవ్వెనటా
చెనకి యొకతె యదె చిగురుగేదఁగుల
వెనకనుండి నిను వేసెనటా ॥ ఇది ॥

అదన నీవు నన్నులమిపట్టఁగా
కొదలి యొకతె గని గొణఁగెనటా
యెదురనె శ్రీవేంకటేశ యొకతె నీ-
చెదరినయలకలు చెరిగెనటా ॥ ఇది ॥

సంపుటం-22-కీ-77

***

క్యాసెట్ పేరు : శ్రీనివాస శ్రుతిభూషణం

స్వరకర్త : జి. బాలకృష్ణప్రసాద్

గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్ & ఎన్.సి.శ్రీదేవి

చక్రవాకం　　　　　రేకురాగం : గుజ్జరి

త్రికరణశుద్ధిగఁ జేసినపనులకు దేవుఁడు మెచ్చును లోకము మెచ్చును
వొకటి కోటిగుణింతంబగు మార్గములుండఁగఁ బ్రయాసపడనేలా
॥పల్లవి॥

తనమనసే పరిపూర్ణమైన గోదావరి గంగా కావేరి
కనకబిందుయమునాగయాది ముఖ్య క్షేత్రంబుల సంతతమున్
దినకరసోమగ్రహణకాలముల తీర్థాచరణలు సేసినఫలములు
తనుఁదానే సిద్ధించును వూరకే దవ్వులు దిరుగఁగ మఱియేలా ॥త్రిక॥

హరి యను రెండక్షరములు నుడివిన నఖిలవేదములు మంత్రములు
గరిమ ధర్మశాస్త్ర పురాణాదులు క్రమమునఁ జదివినపుణ్యములు
పరమతపోయోగంబులు మొదలగు బహుసాధనములసారంబు
పరిపక్వంబై ఫలియించంగా బట్టబయలు వెదకఁగనేలా ॥త్రిక॥

మొదల శ్రీ వేంకటపతికినిఁ జేయెత్తి మొక్కిన మాత్రములోపలనే
పదిలపుషోడశదానయాగములు పంచమహాయజ్ఞంబులును
వదలక సాంగంబులుగాఁ జేసినవాఁడే కాఁడా పలుమారు
మదిమదినుండే కాయక్లేశము మాఁటికి మాఁటికిఁ దనకేలా

॥ త్రిక ॥

సంపుటం-22-కీ-77

***

క్యాసెట్ పేరు　　　: శ్రీనివాసశ్రుతిభూషణం

స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

శంకరాభరణం రేకురాగం: శంకరాభరణం

వలపులు వలపులు వయ్యాళి
చలమరి మరుఁడును సమేళి ॥పల్లవి॥

నెలఁతమోమునకు నీకనుచూపులు
నిలువున ముత్తెపు నివాళి
కొలఁదికి మీరిన గురుకుచములకును
తొలఁకు నీమనసు దువాళి ॥వలపు॥

వనితనిండు జవ్వన గర్వమునకు
ఘనమగు నీరతి కరాళి
వెనకముందరల వెలఁదిమేనికి నీ
పెనఁగు గోరికొన పిసాళి ॥వలపు॥

పడఁతికోరికల భావంబునకును
కడుఁగడు నీతమి గయాళి
చిడిముడి మగువకు శ్రీవేంకటపతి
విడువనికూటపు విరాళి ॥వలపు॥

సంపుటం-7-కీ-292

★★★

క్యాసెట్ పేరు : శ్రీనివాసశ్రుతిభూషణం
స్వరకర్త & గాయకులు : జి. బాలకృష్ణప్రసాద్

ధర్మాన్ని కాపాడండి అది మిమ్మల్ని కాపాడుతుంది

తిరుమల తిరుపతి దేవస్థానములు

T.T.D. Religious Publications Series No. 794
Price Rs.

Published by Sri K.V. Ramanachary, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams and Printed at T.T.D. Press, Tirupati.